ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 28.08.2024 | సంపుటి : 11 సంచిక : 49 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



రాజ్యసభకు సింఘ్వీ ఎన్నిక

## ఏకగ్రీవం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణకు ఆగస్టు 27తో గడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వి, ఇండపెండెంట్‌గా పద్మరాజన్ నామినేషన్ వేశారు. అయితే ఎమ్మెల్యేలు

మిగతా 2లో..



ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల్లో స్థానికత

జీవోపై హైకోర్టులో

## విచారణ

హైదరాబాద్(జనంసాక్షి): ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సు ప్రవేశాల్లో స్థానికత జీవోకు సంబంధించి హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ పలువురు విద్యార్థులు హైకోర్టులో

మిగతా 2లో..

# సెప్టెంబరు 17 నుంచి ప్రజాపాలన



## రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులే ప్రధాన ఎజెండా

- అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయం
- పదిరోజుల పాటు కొనసాగునున్న కార్యక్రమం
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- స్వచ్ఛంద సంస్థలు,మీడియా సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించాలి
- అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి
- ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమం తటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమా నికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవా లని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య

మిగతా 2లో..

గోశామహల్‌కు ఉస్మానియా

## తరలింపు

గోశామహల్ సిటీ పోలీస్ అకాడమికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలి

'స్పీడ్'పై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఉస్మానియా హాస్పిటల్ ను గోశామహల్ కు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆయన మంగళవారం 'స్పీడ్'పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణానికి

మిగతా 2లో..

# మేము నోటీసులు ఇవ్వాల్సిన పనిలేదు

చెరువులు ఆక్రమించి భవనాలు కట్టినప్పుడే ఉండాలి

ఓవైసీ,మల్లారెడ్డి అన్నది కాదు ఇక్కడ.. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాం

వారికి తగినంత సమయం ఇస్తాం • పార్టీలకు అతీతంగా మా చర్యలు ఉంటాయి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి • హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు



హైదరాబాద్(జనంసాక్షి): రాజకీయ చదరంగంలో హైడ్రా పావుగా మారదలుచుకోలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. "ఒవైసీ, మల్లారెడ్డి అనేది చూడం.విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తాం. చెరువులను ఆక్రమించి కళాశాల భవనాలు కట్టడం వాళ్ల పొరపాటు అయి ఉండొచ్చు. ఎఫ్‌టీఎల్ అనేది ముఖ్యమైన అంశమే, దానికంటే విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం. ఒవైసీ, మల్లారెడ్డి లాంటి వ్యక్తుల కళాశాలలకు సమయం ఇస్తాం. పార్టీలకు అతీతంగా మా చర్యలు ఉంటాయి. ధర్మసత్రమైనా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే కూల్చేస్తాం. హైడ్రా నోటీసులు ఇవ్వదు.. కూల్చడమే" అని రంగ నాథ్ స్పష్టం చేశారు. నగరంలోని పలు చెరువులు, పార్కుల ఆక్రమణలపై మంగళ వారం పలువురు భాజపా కార్పొరేటర్లు హైడ్రా కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

**హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు**

హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో ఫిర్యాదు దారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యూ కడుతున్నారు. దీంతో హైడ్రా కార్యాలయానికి రోజు రోజుకీ తాకిడి పెరుగుతోంది. మొదట్లో పదుల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు.. హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి చేరాయి. వాటన్నింటినీ స్వీకరిస్తున్న కార్యాలయ సిబ్బంది అందులోని వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫిర్యాదుదారుల తాకిడి పెరగడంతో హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్యలుంటాయని వివరించారు.

# రైతులందరికీ రుణమాఫీ

అందించి తీరుతాం • మరోసారి మంత్రి తుమ్మల భరోసా



ఖమ్మం(జనంసాక్షి): రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దని, అందరికీ మాఫీ చేసే బాధ్యత ప్రభుత్వానిదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మరోమారు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీపై కలెక్టరేట్ వద్ద రైతు సంఘాలు మంగళవారం ధర్నాకు దిగాయి. విషయం తెలిసిన వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడకు చేరుకున్నారు. ధర్నా వద్దకు వెళ్లి రైతు సంఘం నేతలకు రైతులకు రుణమాఫీపై స్పష్టతనిచ్చారు. ఆపై రైతులు తమ ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతు రుణమాఫీ అవ్వని రైతులు అపోహ పడొద్దన్నారు. కుటుంబ నిర్ధారణ కానీ రైతుల ఇళ్లకు వ్యవసాయ శాఖ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. రైతుల ఇంటి వద్దే కుటుంబ నిర్ధారణ చేసి వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. బ్యాంకుల్లో మొత్తం 42 లక్షల రైతులు 31 వేల కోట్లు అప్పు ఉన్నారని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ 18 వేల కోట్ల రైతులు ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతుల రుణమాఫీపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామ న్నారు. గత ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీపై కాగ్ నివేదికలో వాస్తవాలు వెల్లడయ్యాయన్నారు. రైతులను గందరగోళం చేసే పనులు చేయొద్దని హితవుపలికారు. సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానం చేసినట్లు 31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి స్పష్టం చేశారు.



## భారాస, కాంగ్రెస్ కుమ్మక్కు వల్లే కవితకు బెయిల్

కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్(జనంసాక్షి): కవితకు బెయిల్ మంజూరవడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారాస ఎమ్మెల్సీకి బెయిల్ లభించినందుకు కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ న్యాయవాదులకు అభినందనలు. మీ అలుపెరగని ప్రయత్నాలు చివరకు ఫలించాయి. ఈ బెయిల్ భారాస, కాంగ్రెస్ రెండింటికీ విజయం.

మిగతా 2లో..


ఎట్టకేలకు

# కవితకు బెయిల్



బెయిల్‌పై విడుదలైన అనంతరం సోదరుడు కేటీఆర్‌ను కలిసి భావోద్వేగానికి గురైన ఎమ్మెల్సీ కవిత

విచారణ పూర్తైనందున జైళ్లో ఉండాల్సిన పనిలేదన్న సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ(జనంసాక్షి): మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు

మిగతా 2లో..



## బండి వ్యాఖ్యలు కోర్టు ధిక్కారం

మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయటంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సుప్రీంకోర్టుకు ఉద్దేశాలు ఆపాదించేలా కామెంట్స్ చేసిన బండి సంజయ్ తీరును తప్పుబట్టారు. ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం

మిగతా 2లో..

కోల్‌కతా వైద్యురాలి ఘటన

## బెంగాల్‌లో మళ్లీ నిరసనలు

- పోలీసులపైకి రాళ్లు రువ్విన విద్యార్థులు
- ఉద్రిక్తంగా మారిన ఆందోళన
- పలువురు విద్యార్థుల అరెస్టు

కోల్‌కతా(జనంసాక్షి): పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం 'పశ్చిమబంగా ఛాత్ర సమాజ్' మంగళవారం నిరసన

మిగతా 2లో..





# కాళేశ్వరం అవినీతిపై విచారణలో పొంతనలేని సమాధానాలు

ఇంజినీర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషన్

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జస్టిస్ పీసీ చంద్రఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగు బాటుకు కారణం రాఫ్ట్ కింద పలు సమస్యల వల్ల జరిగింది అన్నట్లు మిషన్ ముందు ఇంజనీర్లు చెప్పారు. సీకెంట్‌పైల్స్, అలాట్మెంట్ డివియేషన్ వల్ల సమస్య వచ్చింది అన్నట్లు ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డిజైన్ల అప్రూవల్ తర్వాత అన్నారం గ్యారేజీ మోడిఫికేషన్ జరిగిందని కమిషన్ ముందు ఇంజనీర్ ఒప్పుకున్నారు. అయితే రామగుండం ఈసీ లేఖపై మాత్రం కమిషన్ ముందు ఇంజనీర్ దయాకర్ రెడ్డి స్పష్టత లేని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. హై పవర్ కమిటీలో సీడీఓ అధికారులు సభ్యులుగా ఉన్నారు అని ఇంజనీర్లు ఒప్పుకున్నారు. డిజైన్లు తయారు చేసే ముందు సైట్ విజిట్ ఖచ్చితంగా చేయన క్కర్లేదు అని కమిషన్ ముందు వారు చెప్పారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్‌కు అధికారులు చెప్పారు. అయితే మేడిగడ్డ లొకేషన్ మారలేదని తాజా మాజీ ఇంజనీర్లు.. కమిషన్ ముందు స్పష్టం చేశారు. సీడీఓ - ఎల్అండ్‌టీ వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ÷నైల్ అప్రూవల్‌కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని

మిగతా 2లో..

## చెరువును ఆక్రమించలేదు

నా గెస్ట్ హౌజ్ అక్రమమైతే కూల్చేయండి

ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గెస్ట్ హౌస్ నిర్మించుకున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. హిమాయత్ సాగర్‌లో నిర్మించిన గెస్ట్ హౌస్‌పై ఆయన వివరణ ఇచ్చారు.చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మాణాల కూల్చివేతను సమర్థిస్తున్నట్లు చెప్పారు. "ఎలాంటి చెరువు భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించలేదు. నిబంధనల ప్రకారం లేదని తేలితే నేనే

మిగతా 2లో..





# హుస్సేన్‌సాగర్ విషయంలో సుప్రీం ఆదేశాలు అమలు చేస్తాం

అందుకు ప్రజలు సహకరించాలి • మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం

మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని పిలుపు

హైదరాబాద్(జనంసాక్షి):గణేష్‌ఉత్సవాల నిర్వహణ విషయంలో అందరి సహకారంతో ముందుకెళ్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అన్నిశాఖల అధికారులతో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. "నిమజ్జనం చాలా ముఖ్యమైంది. కుల మతా లకు అతీతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకొం టున్నాం. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది జరగకుండా అన్ని శాఖల అధికారులను ఆదేశించాం. భక్తులకు, మండపం నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం.

మిగతా 2లో..

## బీజేపీలో చేరుతున్నా..

- జార్ఖండ్ మాజీ సీఎం చంపయ్ సోరెన్ వెల్లడి
- కేంద్రమంత్రి అమిత్‌షాతో భేటి

రాంచీ(జనంసాక్షి):జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ సొంత పార్టీ పెడుతారా.. లేదంటే

మిగతా 7లో..



జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28.08.2024

# బెయిల్ వచ్చినంత మాత్రాన కవిత కడిగిన ముత్యం కాదు

### అభిషేక్ మను సంగ్విని తప్పు పట్టడం సరైంది కాదు

### కేంద్ర మంత్రి బండికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్



**భువనగిరి, ఆగస్టు 27 (జనంసాక్షి):**ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై వచ్చినంత మాత్రాన కడిగిన ముత్యము కాదు అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.కడిగిన ముత్యం అని,కేసు అయిపోయినట్టు గా లిక్కర్ స్కామ్ నుంచి బయటపడినట్టు గా బి ఆర్ ఎస్ నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరమే అన్నారు. తెలంగాణ ప్రజలు సిగ్గుపడే విధంగా కవిత ఢిల్లీలో లిక్కర్ స్కాం చేసింది అని ఎద్దేవచేశారు.ముందు రోజే బి ఆర్ ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు ఢిల్లీ చేరుకుని బిజెపి నాయకులతో మంతనాలు జరిపి బెయిల్ వచ్చే విధంగా ప్రయత్నాలు జరిగినట్లు తెలిపారు. మా ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లింది రాష్ట్ర వ్యవహారాలు చక్క దిద్దడానికి మాత్రమే, విభజన హామీలు పెండింగ్ విషయాలు రావలసిన నిధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు అని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభిషేక్ మను సింగ్వి ని తప్పు పట్టడం సరైనది కాదు, మీా బిజెపి ఎంపీ రఘునందన్ రావు గతంలో ఎంఐఎం సోదరుల కేసు వాదించారు మరి మీరు ఎంఐఎం తో అంట కాగినట్టు అనుకోవాలా... అని మాట్లాడారు.

# హుస్సేన్‌సాగర్ విషయంలో సుప్రీం ఆదేశాలు అమలు చేస్తాం

మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మట్టి విగ్రహాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అందరికీ వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. హుస్సేన్ సాగర్ విషయంలో సుప్రీంకోర్టు చేసిన ఆదేశాల అమలుకు ప్రజలందరి సహకారం అవసరం" అని శ్రీధర్‌బాబు అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల గౌరవాన్ని పెంచే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన ఉత్సవాలను ప్రజల సహకారంతో ఏ విధంగా పూర్తి చేసుకున్నామో, అదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ, మెట్రో సౌకర్యాలు మరింత పెంచుతామని, నిమజ్జనం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తున్నామని వివరించారు.




# సెప్టెంబరు 17 నుంచి ప్రజాపాలన

కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్ ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు.


**ఆరోగ్యంతో చెలగాటమాడితే సస్పెండ్**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

## గోశామహల్‌కు ఉస్మానియా తరలింపు

సంబంధించి ఆర్కిటెక్ట్స్ తో డిజైన్ లను రూపొందించాలని, వచ్చే యాభై ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్ లు ఉండేలా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. గోశామహల్ సిటీ పోలీస్ అకాడమికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు.





### కోల్‌కతా వైద్యురాలి ఘటన ..

# బెంగాల్‌లో మళ్లీ నిరసనలు

చేపట్టింది. 'నబన్నా అభియాన్' పేరుతో హావ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే, వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హావ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలుకొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు.అలాగే ఈ మార్చ్ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమయ్యారని భాజపా నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు. దీనికి సువేందు బదులిస్తూ.. "ఆ విద్యార్థుల కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. మమతా పోలీస్.. కోర్టులో కలుద్దాం" అని పోస్టు పెట్టారు.ఈ ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కోల్‌కతా పోలీసు విభాగం 6 వేలమందిని మోహరించింది. అలాగే ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 26 జిల్లాల కలెక్టర్లు బాధ్యతలు అప్పగించింది. హేస్టింగ్స్‌లోని ఫోర్ట్ విలియం గేట్లకు సివిక్ వాలంటీర్లు గ్రీజ్ పూసిన దృశ్యాలు మీడియాలో వెలుగులోకివచ్చాయి. నిరసనకారుల్ని అడ్డుకునేందుకు అధికారులు ఈ విధంగా చేశారు. ఈ మార్చ్ నేపథ్యంలో ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. నబన్నా(సచివాలయం) ర్యాలీ భాజపా-ఆర్ఎస్ఎస్ ప్రేరేపితమని వామపక్ష నాయకురాలు బృందాకారాట్ తీవ్ర విమర్శలు చేశారు.

## భారాస, కాంగ్రెస్ కుమ్మక్కు వల్లే కవితకు బెయిల్

భారాస లీడర్ బెయిల్‌పై బయటకు రాబోతున్నారు. కాంగ్రెస్ వ్యక్తి రాజ్యసభకు ఎంపికయ్యారు. బెయిల్ కోసం మొదట వాదించిన వ్యక్తి పోటీ చేస్తే.. ఆ అభ్యర్థికి (అభిషేక్ మను సింఘ్విని ఉద్దేశిస్తూ) మద్దతు ఇచ్చి కేసీఆర్ రాజకీయ చతురత ప్రదర్శించారు" అని బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.

## బండి వ్యాఖ్యలు కోర్టు ధిక్కారం

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలా విజయమంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ లాయర్ చేసిన కృషితో ఒకరికి బెయిల్ వస్తే బీఆర్ఎస్ సపోర్ట్ కారణంగా ఒకరు రాజ్యసభలో స్థానం పొందారంటూ వివాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ కోసం తొలుత వాదనలు వినిపించిన లాయర్‌కు కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సీటు వచ్చేలా కేసీఆర్ రాజకీయ చతురత ప్రదర్శించారంటూ ఆయన చేసిన ట్వీట్ చేశారు. వైన్ అండ్ డైన్ క్రైమ్ లో పార్టనర్స్ అయిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కంగ్రాట్యులేషన్స్ అంటూ స్థాయిని మరిచి సుప్రీంకోర్టు తీర్పును అపహాస్యం చేసేలా బండి సంజయ్ కామెంట్స్ చేశారు. దీనిపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్న బండి సుప్రీంకోర్టు తీర్పుపై అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదని తెలిపారు. గౌరవప్రదమైన స్థానంలో ఉండి ఇలా స్పందించడమేంటని నిలదీశారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కారంగా తీసుకుని బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### రాజ్యసభకు సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం

బలపర్చకపోవడంతో పద్మరాజన్ నామినేషన్ తిరస్కరించారు. దీంతో అభిషేక్ సింఘ్వి రాజ్యసభకు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. అభిషేక్ సింఘ్వి 2001 నుంచి కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కే.కేశవరావు రిజైన్ తో రాజ్యసభ స్థానానికి బై ఎలక్షన్ జరుగుతోంది. సెప్టెంబర్ 3న ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ప్రతిపక్ష పార్టీలకు మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకపోవడంతో అభ్యర్థిని ప్రకటించలేదు.

### చెరువును ఆక్రమించలేదు..


కూల్చివేస్తాను. 111 జీవో పరిధిలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్లు నిర్మించుకున్నారు .ప్రభుత్వం అనుమతిస్తేనే నిర్మించుకున్నాం. నా గెస్ట్ హౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని చెప్తున్నా. పట్టాభూమిలోనే నా గెస్ట్ హౌస్ ఉంది. అక్కడికి దగ్గర్లోనే చాలా ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడారని భావిస్తున్నా" అని చెప్పారు.

# కాళేశ్వరం అవినీతిపై విచారణలో పొంతనలేని సమాధానాలు

నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు వెల్లడించారు. ఇలా పొంతనలేని సమాధానాలపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంజనీర్లపై జస్టిస్ పీసీ చంద్ర ఘోష్ కమిషన్ సీరియస్ అయ్యింది. పొంతనలేని సమాధానాలు చెప్పడంపై ఇంజనీర్ల తీరును తప్పుబట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఓపెన్ కోర్టులో భాగంగా మంగళవారం విచారణకు ఐదుగురు తాజా, మాజీ అఆక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు హాజరయ్యారు. విచారణలో భాగంగా అప్రూవల్ పొందిన తర్వాత బ్యారేజీల డిజైన్లలో మార్పులు చేర్పులు ఏమైనా జరిగాయా అని కమిషన్ ప్రశ్నించింది. డిజైన్లు అప్రూవల్ చేసే ముందు ఆ తర్వాత అన్ని నిబంధనలు పాటించారా అని ప్రశ్నించారు పీసీ ఘోష్. హై పవర్ కమిటీ నిబంధనలు క్రైటీరియా ఫాలో అయ్యారా లేదా అని ఇంజనీర్లను ప్రశ్నించారు. డిజైన్స్ అప్రూవల్ అయిన తర్వాత లొకేషన్ లలో ఏమైనా మార్పులు చేర్పులు చేశారని ప్రశ్నించారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్ కు చెప్పారు అధికారులు. మేడిగడ్డ లొకేషన్ మారలేదని కమిషన్ ముందు స్పష్టం చేశారు తాజా మాజీ ఇంజనీర్లు. సిడిఓ - ఎల్ అండ్ టి వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ఫైనల్ అప్రూవల్ కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు తెలిపారు. అయితే కమిషన్ అడిగే ప్రశ్నలకే ఎదురు ప్రశ్నలు వేయడంతో పాటు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు అఆక్ష మాజీ ఇంజనీర్లు. దీంతో కమిషన్ ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మధ్యాహ్నం వరకు ఇద్దరి ఇంజనీర్ల విచారణ ముగిసింది. కాసేపట్లో మరో ముగ్గురు ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది. మరోవైపు మాజీ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ వి ప్రకాష్ బీఆర్‌కే భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రఘు, వేధిర్ శ్రీరామ్ సీడబ్ల్యూసీ అంశాలను వక్రీకరించారని తెలిపారు. తాను కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం సాధ్యం కాదు అని వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. తుమ్మిడిహెట్టిపై కాగ్ ఆక్షేపాలను కమిషన్‌కు తెలియజేసినట్లు చెప్పారు. అఫిడవిట్ పరిశీలన తరువాత మళ్ళీ పిలుస్తామని కమిషన్ అన్నదన్నారు. నిజమైన దోషులకు శిక్ష పడాలి అనేదే తమ ఉద్దేశమని వి.ప్రకాష్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ పర్యటనపై పుతిన్‌కు మోదీ ఫోన్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. చర్చలు, సంప్రదింపులతో వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ.. ఉక్రెయిన్ పర్యటన వివరాలను పంచుకోవడంతోపాటు సంక్షోభానికి ముగింపు పలికే మార్గాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు."ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాం. రష్యా-ఉక్రెయిన్ మధ్య నెలకొన్న వివాదంపై అభిప్రాయాలను పంచుకున్నాం. శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి-స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని పునరుద్ఘటించా" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.మరోవైపు, ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోదీపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసలు కురిపించారు. తన పర్యటన ద్వారా మోదీ శాంతి సందేశం పంపారని కొనియాడారు. అక్కడ కొనసాగుతున్న మానవతా సాయానికి మద్దతుగా నిలిచారని బైడెన్ వ్యాఖ్యానించారు.



## అమ్మ అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా

**తిరువనంతపురం(జనంసాక్షి):** మలయాళ చిత్ర పరిశ్రమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ పేర్కొంది. దీనిపై తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులున్న మొత్తం పాలక మండలి పదవుల నుంచి వైదొలిగింది. ఈ మేరకు 'అమ్మ' సంఘం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కమిటీలోని కొంతమంది సభ్యుల పైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో నైతిక బాధ్యతగా వీరంతా రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూకుమ్మడి రాజీనామాలతో మలయాళ చిత్రమండలిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల్లోగా సమావేశం నిర్వహించి కొత్త పాలక మండలిని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 'అమ్మ' సంఘానికి మోహన్‌లాల్ అధ్యక్షుడిగా ఉండగా.. నటులు జగదీశ్, జయన్ చేర్తలా, బాబురాజ్, కళాభవన్ షాజన్, సూరజ్ వెంజారమూడు, టొవినో థామస్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల జస్టిస్ హేమ కమిటీ షాకింగ్ నివేదిక అనంతరం పలువురు నటీమణులు సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దర్శకుడు రంజిత్, నటులు సిద్ధిఖీ, బాబురాజ్, జయసూర్య, ముకేశ్, సూరజ్ వెంజారమూడు సహా పలువురిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఇటీవల అమ్మ జనరల్ సెక్రటరీగా ఉన్న సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేశారు. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది.ఈ నేపథ్యంలోనే మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల తమ నివేదికను సమర్పించింది.




# ఎట్టకేలకు కవితకు బెయిల్

దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు.

**అప్పీల్ చేసుకున్న వ్యక్తి కస్టడీలో ఉండాల్సినవసరం లేదు**

మద్యం కుంభకోణం కేసులో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసిన క్రమంలో ఇరువర్గాలు గట్టిగానే వాదించాయి. . మనీల్యాండరింగ్ చట్టం (పీఎంఎల్ఏ)లోని సెక్షన్ 45 ప్రకారం .. బెయిల్‌కు కవిత అర్హురాలు అని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మంగళవారం తీర్పును ఇచ్చింది. లిక్కర్ కేసులో దర్యాప్తు ముగిసిందని, కానీ విచారణ ముగిసేందుకు చాలా సమయం పడుతుందని ధర్మాసనం పేర్కొన్నది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారని, అప్పీల్ చేసుకున్న వ్యక్తిని కస్టడీలో ఉంచాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్సీ కవిత అయిదు నెలలుగా జైలులో ఉన్నారని, కానీ ఈ కేసు విచారణ సమీప భవిష్యత్తులో పూర్తి అయ్యేటట్లు కనిపించడంలేదని, అనేక కేసుల్లో తీర్పు ఇచ్చిన తరహాలో.. విచారణ సమయంలో కస్టడీలో ఉంచడం శిక్షగా మారకూడదని సుప్రీంకోర్టు వెల్లడించింది. పీఎంఎల్ఏ లోని సెక్షన్ 45 ప్రకారం ఓ మహిళగా ప్రత్యేక లబ్ది పొందేందుకు ఎమ్మెల్సీ కవిత అర్హురాలు అని కోర్టు తెలిపింది. 45(1) ప్రొవిజన్ మహిళలకు ప్రత్యేక అవకాశాన్ని ఇస్తుందని కోర్టు స్పష్టం చేసింది. కవిత బెయిల్ పిటీషన్ కేసులో.. ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పీఎంఎల్ఏ కింద చదువుకున్న, ఆధునిక మహిళకు బెయిల్ ఇవ్వడం కుదరని ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీం తీవ్రంగా ఖండించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను చట్టంగా అనుమతించలేమని, చదువుకున్న మహిళలకు బెయిల్ ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదు అని, ఎంపీ అయినా, సాధారణ వ్యక్తి అయినా.. న్యాయం ఒకే విధంగా ఉండాలని సుప్రీంకోర్టు చెప్పింది. పీఎంఎల్ఏ చట్టం విషయంలో హైకోర్టు జడ్జి తప్పుగా వ్యాఖ్యలు చేసినట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. ఎమ్మెల్సీ కవితను బెయిల్‌పై రిలీజ్ చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

**కవితకు చట్టప్రకారమే బెయిల్ మంజూరు**

భారాస ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చి సుప్రీంకోర్టు న్యాయం పక్షాన నిలిచిందని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. కవితకు బెయిల్ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఆమెకు బెయిల్ రావడం భారాసతోపాటు తెలంగాణ వాదులకు ఊరటనిచ్చే వార్త అన్నారు. మద్యం విధానంలో అక్రమంగా పెట్టిన కేసు అని, ఇందులో ఎలాంటి నిజాలు లేవని మొదట్నుంచి తాము చెబుతున్నామన్నారు. కవితకు బెయిల్ భారాస సాధించిన నైతిక విజయమని చెప్పారు. 'కవిత పోరాటయోధురాలు. ఇవాళ బెయిల్ వచ్చింది. త్వరలో కేసు నుంచి కడిగిన ముత్యంలా బయట పడతారు. ఆమె బెయిల్ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ, సీబీఐకి చెంప పెట్టులాంటివి. దర్యాప్తు సంస్థల కక్ష సాధింపు చర్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. పాలకపక్షం రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న ఈడీ, సీబీఐ తీరుపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. ఇదిలావుంటే ఆలస్యం అయినప్పటికీ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడం సంతోషకర విషయమని మాజీ ఎంపీ, భారాస నేత వినోద్ కుమార్ అన్నారు. భాజపా వ్యతిరేక రాజకీయ నేతలపై ఆరోపణలు లేకపోయి ఉంటే ఢిల్లీ మద్యం కేసులో 15 రోజుల్లోనే బెయిల్ వచ్చేదని చెప్పారు. బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతిని కవిత ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పారని తెలిపారు. మోదీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం కొందరిపై మొదట కేసులు పెట్టి ఆ తర్వాత వారిని లొంగదీసుకున్నారు. మేము లొంగి ఉంటే కవిత ఎప్పుడో బయటకు వచ్చేవారు. మేం గట్టిగా నిలబడి కొట్లాడి చట్ట ప్రకారమే బెయిల్ తెచ్చుకున్నాం. ఇది కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టడానికి చేసిన కుట్రగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు. మండు వేసవిలో కవిత జైలు జీవితాన్ని అనుభవించారు. ఈ కేసులో ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఛార్జ్ షీట్ వేశాక ఇంకా జైల్లో ఎందుకు పెట్టారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రశ్నిస్తే సమాధానం లేదు. ఆదేశాలు తీసుకుంటానని ఈడీ న్యాయవాది అన్నారు.. అమిత్ షా అనుమతి తీసుకుంటారా? కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ అనాలోచితంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వినోద్‌కుమార్ చెప్పారు.

**నేడు హైదరాబాద్‌కు కవిత**

ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడంతో ఆమె బుధవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఆమెకు బెయిల్ లభించింది. బెయిల్ కోసం రూ.10 లక్షల పూచీకత్తు సమర్పించాలని సూచించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. దీంతో దాదాపు 165 రోజుల తర్వాత కవిత జైలు నుంచి బయటకు రానున్నారు. మంగళవారం రాత్రి కవిత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. రాత్రికి ఆమె ఢిల్లీలోనే బస చేశారు. నేడు మధ్యాహ్నం 2:45 గంటలకు ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. కవిత వెంట ఆమె భర్త అనిల్ కుమార్, కేటీఆర్, హరీష్ రావు రానున్నారు.

మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీ బీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని,దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. దిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు దిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు.

### ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల్లో స్థానికత

## జీవోపై హైకోర్టులో విచారణ

వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాదె, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. నీట్ ప్రవేశ పరీక్ష రాసే సమయానికి విద్యార్థి వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానికుడిగా పరిగణించాలంటూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదరించారు. అహ్మదాబాద్ మహానగర పరిధిలోనూ ఇలాంటి జీవోనే విడుదల చేయడంతో అక్కడి హైకోర్టు కొట్టివేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది మయూర్‌రెడ్డి ధర్మాసనానికి తెలిపారు. నీట్‌లో ర్యాంకు సాధించాలనే ఉద్దేశంతో మంచి కళాశాలలో చదువుకోవడానికి విద్యార్థులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లొచ్చని, తల్లిదండ్రులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళితే పిల్లలు కూడా వాళ్లతోపాటు వెళ్లాల్సి వస్తోందని కోర్టుకు తెలిపారు. ఓ విద్యార్థి ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఇక్కడే చదివాడని, తండ్రికి మహారాష్ట్ర బదిలీ కావడంతో అక్కడ పదో తరగతి మాత్రమే చదివాడని, తిరిగి ఇంటర్మీడియట్ ఇక్కడే చదివినా ప్రభుత్వ నిబంధనల దృష్ట్యా ఎంబీబీఎస్ సీటుకు నాన్ లోకల్ కింద పరిగణిస్తున్నారని కోర్టుకు తెలిపారు. తెలంగాణలో పుట్టి పెరిగి ఇక్కడే పదో తరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ ఇతర రాష్ట్రాల్లో చదివినంత మాత్రాన నాన్ లోకల్ కింద పరిగణనించడం నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. విచారణ బుధవారానికి వాయిదా వేసింది.

# రుణమాఫీ జాప్యంతో రైతుల్లో ఆందోళన

- ఖమ్మంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ధర్నా
- నిబంధనలు సవరించి షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలి
- రైతు భరోసా, పంటల బీమా, సత్వరం అమలుకు డిమాండ్ రుణమాఫీకి కటాఫ్ డేట్ ప్రకటించాలి : రైతు సంఘం నేతలు
- చివరి రైతు ఖాతాకు రుణమాఫీ.. రైతులు ఆందోళన చెందవద్దు : మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, 27 ఆగస్టు, (జనం సాక్షి) :** షరతులు , నిబంధనలు లేకుండా సత్వరం 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా రాష్ట్ర రైతుసంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీప్రదరవున నిర్వహించారు. వందలాదిగా తరలి వచ్చిన రైతులు వి.వెంకటాయపాలెం నుంచి నూతన కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనతో వైరా ఖమ్మం రోడ్లో ట్రాఫిక్ నిలిచి పోయింది. కలెక్టరేట్ ఎదుట ఆందోన నిర్వహించారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం రెండు గంటల పాటు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన రైతులను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ అమలులో జాప్యం రైతుల పాలిటి శాపంగా మారిందన్నారు. రకరకాల కొర్రెలు పెడుతూ రుణమాఫీ అమలు చేయడం పై రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపద్యం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం 50శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఖమ్మం జిల్లాలో మాత్రం కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ప్రభుత్వ రుణమాఫీ ప్రక్రియను స్వాగతిస్తూనే సత్వర అమలుకు సిపిఐ, రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాయన్నారు. 42 లక్షల ఖాతాలలో జమ కావలసి ఉండగా అది జరగలేదన్నారు. ఎప్పటి వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేస్తారో ప్రభుత్వం ప్రకటించక పోవడం శోచనీయం అన్నారు. లక్ష లోపు ఖాతాలే ఇప్పటి వరకు పూర్తి కాలేదని హేమంతరావు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. రేషన్కార్డులు లేని వారికి ఫహణీలపై రుణాలు తెచ్చుకున్నవారికి మాఫీ కావడం లేదని ఈ నిబంధనను తక్షణం ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 30 తేదీలోపు 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని, రెండు లక్షలకు పైబడిన రైతులకు ఎటువంటి చెల్లింపులు లేకుండానే రుణమాఫీని అమలు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీ ప్రక్రియను సాగదీయకుండా పూర్తిచేసే చర్యలు సత్వరమే చేపట్టాలన్నారు. రూ.31వేల కోట్ల రుణ మొత్తానికి గానుకేవలం రూ.18 కోట్లు మాత్రమే జమ చేశారని, అందోలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.12 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలోకి చేరాయని హేమంతరావు తెలిపారు. 6 వేల కోట్ల రూపాయలను తక్షణమే రైతు ఖాతాలో జమచేసే విధంగా చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. రుణమాఫీ విషయం మై రాష్ట్ర మంత్రి వర్గం తక్షణం సమావేశమై రూ.2లక్షల పైబడి రుణాలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. పంటల బీమా లేని కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని పంటల బీమాను వర్తింప చేయాలని కోరారు. రైతు భరోసా ఇప్పటికే ఖరీఫ్ లో అమలు కాలేదని రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకొని సత్వర అమలుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## చివరి ఖాతాకూ రుణమాఫీ : మంత్రి తుమ్మల



రాష్ట్రంలో 41,78,892 మంది రైతులు 40 బ్యాంకుల ద్వారా 5782 బ్రాంచి ల నుండి రుణాలు తీసుకున్నారని అందుకాను ప్రభుత్వం రూ.31 వేల కోట్లను కేటాయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 12 డిశంబర్ 2018 నుండి 9 డిశంబర్ 2023 వరకు తెలంగాణ రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆప్రక్రియ అమలు అవుతుందన్నారు. కలెక్టరేట్ వద్ద పూర్తిస్థాయి రుణమాఫీ కోరుతూ సి.పి.ఐ. రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా నుద్దేశించి తుమ్మల మాట్లాడుతూ ఇప్పటి వరకు 12 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల నుంచి తిరిగి రుణాలుగా పొందారని, మిగిలి ప్రక్రియను కూడా పూర్తిచేస్తామన్నారు. కుటుంబ నిర్ధారణ జరగకనే రుణ మాఫీ ఆలస్యం అవుతుంది తప్ప ప్రభుత్వ పరంగా ఎటువంటి ఇబ్బంది లేదని తుమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నుంచి వ్యవసాయాధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించి అక్కడే కుటుంబ సభ్యుల పోటోలను యాప్ లో అప్లోడ్ చేస్తారని తద్వారా రుణమాఫీ మొత్తం రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. రేషన్ కార్డులు, పాస్పుస్తాకాలు లేక పోయినా రుణమాఫీ అమలు అవుతుందని ఆయన తెలిపారు. 2 లక్షలకు పైబడిన రైతులు, రెండు లక్షలకు పైగా ఉన్నా మొత్తాన్ని బ్యాంకులో చెల్లిస్తే నే ప్రభుత్వం తరపున 2 లక్షలు జమచేస్తామని తుమ్మల తెలిపారు. ప్రభుత్వం దీనికి సంబంధించి వివరాలను త్వరలో విడుదల చేస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆయన హామీ ఇచ్చారు. రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ విషయంలో రైతులు ఎటువంటి అనుమాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, మహ్మద్ మౌలనా, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## టూరిజం అభివృద్ధికి కృషి చేస్తాం

- ఎంపీ బలరాం నాయక్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** టూరిజం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండల కేంద్రంలోని కోటగుళ్లను మంగళవారం గవర్నర్ తో కలిసి సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8 మంది కాంగ్రెస్ పార్టీ ఎంపీ లము ఉన్నామని, కేంద్రంతో కొట్లాడి తెలంగాణకు వచ్చే నిధులను తెప్పిస్తామని అన్నారు. నవంబర్లో జరిగే పార్లమెంటు సమావేశాల్లో నిధుల విడుదలపై ప్రశ్నిస్తామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక పురాతన దేవాలయాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ భవన నిర్మాణం జరుగుతున్నందున సింగిల్ ఓనర్ ప్లేట్లెట్ మిషన్ తో పాటు, ఒక పి అర్ పి మిషన్ మంజూరుకు కృషి చేయాలని గవర్నర్ కు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క, ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్ తదితరులను కోరుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కన్నబోయిన కుమార్, నాయకులు ఓరం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాపై ఆర్డీవో సమావేశం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో రాజేశ్వర్ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం-2025 లో భాగంగా ఈనెల 20 నుండి బూత్ స్థాయి అధికారులచే ఇంటింటి సర్వే ప్రారంభం అయిందన్నారు. దీనిలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు,మరణించిన వారి ఓట్ల తొలగింపు, ఓటరు కార్డు లో సవరణలు చేయటం జరుగుతుందన్నారు.క్షేత్ర స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లు మరియు తొలగించిన ఓటర్ల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చలు జరిపామన్నారు. ఈ ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం-2025 కి సంబంధించి తుది ఓటరు జాబితా జనవరి ఆరవ తేదీన ప్రకటించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నుండి పొలాస నరేందర్, కాంగ్రెస్ పార్టీ నుండి నిత్యానందరావు, టి టిడిపి నుండి రామస్వామి గౌడ్, సిపిఐ పార్టీ నుండి కడారి రాములు, వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్, ఎలక్షన్ నాయబ్ తహశీల్దార్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉద్యోగ కల్పన జరిగితేనే దేశాభివృద్ధి

- బీఎన్‌రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్. బి.నరేందర్ రావు



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (జనం సాక్షి) :** మంగళవారం రోజు బి.యన్.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు అవసరం అయిన స్టడీ మెటీరియల్ ను హుస్నాబాద్ పట్టణ లైబ్రరీకి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ మురళి, అడ్వకేట్ దినేష్ లతో కలిసి బి.యం.రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.బి.నరేందర్ రావు పాల్గొన్నారు. హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ మురళి మాట్లాడుతూ విద్యార్థులు లైబ్రరీలను సద్వినియోగం చేసుకోవాలని, పోటీ పరీక్షలకు సరైన అవగాహన ఏర్పరచుకోవాలని, సరైన లక్ష్యం ఏర్పరచుకొని క్రమశిక్షణ అలవర్చుకుని సిద్ధమైతే ఎలాంటి లక్ష్యమైన సాధ్యమవుతోందని తెలిపారు. బి.యన్. రావు ఫౌండేషన్ వారు స్టడీ మెటీరియల్ (పుస్తకాలు) అందజేయడం అభినందనీ యమన్నారు. బీఎన్‌రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.నరేందర్ రావు మాట్లాడుతూ మన దేశంలో చదువుకున్న యువత ప్రపంచ దేశాల్లో అన్నిటి కంటే ఎక్కువగా ఉందని దానికి సమాంతరంగా ఉద్యోగ కల్పన ఉండాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కానీ మన దేశంలో నిరుద్యోగ శాతం ఎక్కువగా ఉందని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఇప్పటికిప్పుడు 11 కోట్ల ఉద్యోగాలు ఖాళీగ ఉన్నాయని కారణమేంటంటే నైపుణ్య కొరత, నైపుణ్య కొరత లోపం సవరించాలంటే విద్యా విధానం మార్చాలని ముఖ్యంగా కరికులం మార్చాలని కాలేజీలో నుంచే అప్రెంటిషిప్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఐటిఐ లో టెక్నాలజీ పెంపొందించాలన్నారు. కాలేజీ, యూనివర్సిటీలలో అధిక మొత్తంగా నిధులు కేటాయించాలని చదువుకున్న యువతే ఈ దేశానికి మానవరులు, మానవ వనరులే ఈ దేశ సంపద అని మానవ వరులను సద్వినీయోగం చేసుకుంటే దేశం లో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధి జరిగితే ఉద్యోగ కల్పన జరుగుతుందని అప్పుడు దేశంలో నిరుద్యోగ సమస్య ఉండదన్నారు. ప్రభుత్వం ప్రతి చదువుకున్న యువతకి ఉద్యోగం కల్పించాలని, అలాగే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఇది ప్రభుత్వ ప్రాథమిక భాధ్యత అని బీఎన్‌రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.బి.నరేందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ మురళి, అడ్వకేట్ దినేష్ , బి.యన్.రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.నరేందర్ రావు, హుస్నాబాద్ లైబ్రరీ ఎస్ఐసి, స్టూడెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఖాయం

- అందుకే కవితకు బెయిల్ మంజూరు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్, ఆ గస్టు 27 (జనంసాక్షి) :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉండొచ్చని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ రెండు పార్టీ చీకటి ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ మంజూరు అయిందని ఆరోపించారు. కవితకు బెయిల్ వస్తుందని మూడు నాలుగు రోజుల నుంచే ప్రచారం చేస్తున్నారని అన్నారు. న్యాయమూర్తులు తీర్పు ఇవ్వకముందే వీళ్లు బెయిల్ వస్తుందని ఫిక్స్ అయిపోయారని అన్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పటినుంచో ఒప్పందంలో ఉన్నాయని తెలిపారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డమ్మీ పాత్ర పోషించిందని విమర్శించారు. కేవలం బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే బీఆర్ఎస్ అలా చేసిందని అన్నారు. కవిత బెయిల్ విషయంలో ఇది మరోసారి రుజువైందని చెప్పారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కూడా కవిత కోసమే వదులుకున్నారని అన్నారు.

## వైపని కార్మికుడి ఆత్మహత్య



**సిరిసిల్ల టౌన్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** సిరిసిల్లలోని బి.వై. నగర్ కు చెందిన వైపని కార్మికుడు జక్కని సతీష్ అనే 27 సంవత్సరాల యువకుడు ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్నాడు. గత తొమ్మిది నెలలుగా సిరిసిల్లలో పవర్ లూమ్ లు బందుపడి నేత కార్మికులకు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా జక్కని సతీష్ సిరిసిల్లలో పవర్లూమ్ పరిశ్రమ రంగానికి అనుబంధమైన వైపని చేస్తూ తల్లిదండ్రులను పోషించేవాడు. గత ఎనిమిది నెలలుగా పని లేక అప్పుల పాలైనట్టు తల్లిదండ్రులు తెలిపారు. దీంతో మనస్థాపానికి గురైన సతీష్ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## చట్టబద్ధంగానే గెస్ట్‌హౌజ్ నిర్మాణం

- పట్నం మహేందర్ రెడ్డి వివరణ

**హైదరాబాద్, ఆగస్ట్ 27 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గెస్ట్ హౌస్ నిర్మించుకున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. హిమాయత్ సాగర్‌లో నిర్మించిన గెస్ట్ హౌస్‌పై ఆయన వివరణ ఇచ్చారు. చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మాణాల కూల్చివేతను సమర్థిస్తున్నట్లు చెప్పారు.ఎలాంటి చెరువు భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించలేదు. నిబంధనల ప్రకారం లేదని తేలితే నేనే కూల్చివేస్తాను. 111 జీవో పరిధిలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం అనుమతిస్తేనే నిర్మించుకున్నాం. నా గెస్ట్ హౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని చెప్తున్నా. పట్టాభూమిలోనే నా గెస్ట్ హౌస్ ఉంది. అక్కడికి దగ్గర్లోనే చాలా ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడారని భావిస్తున్నానని చెప్పారు.

## ఓవైసీ బ్రదర్స్‌కు బెదరొద్దు

- అక్రమాల కూల్చవేత కొనసాగించాలి
- రేవంత్‌కు పూర్తి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే రాజాసింగ్



**హైదరాబాద్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు తెలిపారు. చెరువులను కాపాడాలని సీఎం సంకల్పం తీసుకోవటం అభినందనీయమని కొని యాడారు. సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం పూర్తి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఓవైసీ బ్రదర్స్ బెదిరింపులకు భయపడొద్దని ఎమ్మెల్యే తెలిపారు. వేలమంది యువత మద్దతు ఉందని అక్బరుద్దీన్ బెదిరిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాదిరి భయపడకుండా రేవంత్ రెడ్డి ముందుకెళ్ళాలని సూచించారు. ఓవైసీ బ్రదర్స్‌ను బొక్కలో వేసిన సీఎంగా కిరణ్ కుమార్ రెడ్డికి పేరుందని గుర్తుచేశారు. ఉచిత విద్య పేరుతో ఓవైసీ సోదరులు కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. చెరువులో 12ఎకరాలు ఆక్రమించి ఫాతిమా కాలేజ్‌ను నిర్మించారన్నారు. అసదుద్దీన్ ఓవైసీ బంగ్లా కూడా ప్రభుత్వ స్థలంలోనే ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు గులాంగిరి చేసిందని విమర్శించారు. కలెక్టర్ సాయంతో గోషామహల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయని రాజాసింగ్ పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తూ హైడ్రా ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడ లో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని' అక్బరుద్దీన్ సూచించారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వ్యాఖ్యలతో సల్కం చెరువు కబ్జా విషయం హాట్ టాపిక్ గా మారింది. ఎవరి నోట విన్నా ఇదే చర్చ నడుస్తోంది. రేవంత్ రెడ్డి సర్కార్.. ఓవైసీ బ్రదర్స్‌కు చెందిన విద్యాసంస్థలను కూల్చుతుందా? లేదా? అనేది సస్పెన్స్‌ను తలపిస్తోంది. ఓవైసీ బ్రదర్స్ నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చాలంటూ హైడ్రాకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు అందుతున్నాయి. చెరువును మట్టితో పూడ్చేసి భారీ భవనాల నిర్మాణం గావించారు . 2016 - 2021 లో కబ్జాకు గురైనట్టు నిర్ధారణ అయ్యింది.

## రాజముద్రనే మార్చేస్తారా?

- ఇది అధికారికమా..అనధికారికమా
- వరంగల్ ఫ్లెక్సీపై కెటిఆర్ ఆగ్రహం






**హైదరాబాద్, ఆగస్ట్27 (జనంసాక్షి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాజముద్రను మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది అధికారిక నిర్ణయమా లేక అనధికార నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. అసలు ఏం జరుగుతుందో కనీసం మీకైనా తెలుసా అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలైన కాకతీయ తోరణం, చార్మినార్‌లతో ఈ వెకిలి పనులు ఏంటంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లేని రాజముద్రతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇది.. ఈ కొత్త చిహ్నం ఎవరు, ఎప్పుడు ఆమోదించారంటూ నిలదీశారు. ఒకవేళ ఆమోదించకపోతే అధికారులు ఎందుకు దీన్ని వాడారన్నారు. దీనికి కారకులెవరో కనుక్కుని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజముద్రను అధికారులు ఇష్టారీతిగా వినియోగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తక్కువ చేసేలా రాజముద్రలో మార్పులు చేసే ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అత్యుత్సాహం చూపి రాజముద్రను మార్చారు. ఎల్ఆర్ఎస్‌పై సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం హెల్ప్ డెస్క్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ రాజముద్ర మార్చేశారు. అధికారిక రాజముద్ర కాకుండా కొత్తగా చేసి పెట్టారు. అధికారులు రాజముద్రను మార్చడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ చారిత్రక గొప్పదనాన్ని తెలిపేలా రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని పెడితే, మున్సిపల్ కార్పొరేషన్ విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శిస్తున్నారు. వరంగల్ నగర ఔన్నత్యాన్ని తగ్గించేలా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణికి గర్వకారణం

మన తెలంగాణలో పేద వర్గాల సివిల్స్ అభ్యర్థులకు సింగరేణి ప్రోత్సాహం అందించడం తప్పు కాదు. ఎక్కువ మంది మన తెలంగాణ పేద పిల్లలు ఐఏఎస్ ఆఫీసర్లు అయితే మనకు గర్వకారణం. సింగరేణి సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాలను మనం అందరం సమర్ధించాలి. అసలు సీఎస్ఆర్ నిధులు అంటే ఏమిటి? ఎవరికి ఖర్చు పెట్టాలి అనేది కూడా తెలుసుకుందాం. 2014 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని కంపెనీలను సిఎస్ఆర్ అమలు చేయాలని ఆదేశించింది. ప్రతి పరిశ్రమ తమ కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంతో పాటు, తమ లాభాల్లో 2 శాతం సొమ్మును కంపెనీకి సంబంధం పరిసర ప్రాంతాలకు 80%, ఇతర ప్రాంత ప్రజలకు 20% జనహితం కోసం వెచ్చించాల్సి ఉంటుంది. ఇందు కోసం కంపెనీల చట్టంలో ప్రత్యేక విధివిధానాలు పొందుపరిచింది. దీని ప్రకారం, కోల్ ఇండియా వారు, ఎన్ఎండిసి వారు, ఎన్టీపీసీ వారు, ఇంకా అనేక ప్రైవేట్ సంస్థలు తమ లాభాల్లో రెండు శాతం సొమ్మును సొంత కంపెనీలకు కాకుండా ఇతర సమాజ అభివృద్ధి కార్యక్రమాలకు తప్పనిసరిగా ఖర్చుపెట్టాలి. అలా ఖర్చు పెట్టకపోతే ఆ మొత్తాన్ని కేంద్రానికి జమ చేయాల్సి ఉంటుంది. దీనిలో భాగంగా సింగరేణి సంస్థ కూడా ఏడాదికి సి ఎస్ ఆర్ అనగా సామాజిక బాధ్యత కార్యక్రమాలు చేపడుతుంది. కోల్ ఇండియా కంపెనీ వారు సివిల్స్ పరీక్షలు ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించింది.ఇదే క్రమంలో మన సింగరేణి సంస్థ కూడా మన తెలంగాణలో ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు సిద్ధం అవుతున్న పేద వర్గాల అభ్యర్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇది చట్ట ప్రకారం ఖర్చు చేయాల్సి ఉన్న రెండు శాతం సిఎస్ఆర్ నిధుల నుండి మాత్రమే చెల్లించడం జరుగుతుంది. కార్మికులకు ఇచ్చే లాభాల నుంచి గాని ఇతర సంక్షేమ కార్యక్రమాలకు కోతపెట్టి గాని ఇది ఖర్చు చేయడం లేదు. సింగరేణి ప్రోత్సాహకాన్ని అందుకున్న 135 మంది పేద వర్గాల యువతలో ఈ డబ్ల్యూ ఎస్ (ఎకనామికల్లి వీకర్ సెక్షన్స్) నుండి 21 మంది, ఓబీసీకి చెందిన 62 మంది, షెడ్యూల్డ్ కులాలకు చెందిన 19 మంది,షెడ్యూల్ ట్రైబ్స్‌కి చెందిన 33 మంది ఉన్నారు. సింగరేణి సంస్థ అందించే సహకారంతో వీరిలో కొంతమందైనా సివిల్స్ కు ఎంపికైతే సింగరేణి ప్రతిష్ట తో పాటు మన సింగరేణి కుటుంబానికి కూడా గొప్ప పేరు రావడం మనం అందరం సంతోషించతగ్గ విషయం. జై సింగరేణి



**ఆకునూరి కనకరాజు**

## ఎవరు.. సూత్రధారి..?
## ఎవరు.. పాత్రధారి..?

ఆ పరమాత్మ నీకు...
నచ్చిన గోమాతనిచ్చాడు
పచ్చగడ్డినిచ్చాడుజి
పాలకుండనిచ్చాడు
ఇక పాలు
పితకవలసింది
ఆ పరమశివునికి
పాలాభిషేకం
చేయవలసింది నీవే

నీవు కేవలం ఒక...పాత్రధారి...
ఆ పరమాత్మ...అసలై సూత్రధారి...

మార్కెట్ కెళ్ళి
సరుకులు తెచ్చేది
నాన్నే...కాదనలేం...
వంట చేసి వడ్డించేది
కమ్మని రుచులతో కడుపు
నింపేది అమ్మే...కాదనలేం...

అమ్మ...కనిపించే ఒక
పాత్రధారి...
నాన్న...కనిపించని ఒక
సూత్రధారి...

**కవి రత్న**
**సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# బొగ్గు బావులతో భూమికి పుండే..



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

భారతదేశంలో బొగ్గు బావుల తవ్వకం ప్రారంభం అయిన కాడ భూమికి పుండు అయినట్లే! ఆ ప్రాంతం లో భూమి రైతు చేతికి వచ్చినా పనికి రాదు! దేశంలో 80 శాతం మనం థర్మల్ విద్యుత్ మీదే ఆధార పడాల్సి వస్తున్నది. ఇప్పుడప్పుడే ఈ కారణంగా బొగ్గు ఉత్పత్తి ని ఆపే పరిస్థితి లేదు! మాటలు ఎన్ని చెప్పినా ఆచరణ అసాధ్యం! భూమి ఉపరితలం మందం ను బలహీన పరచిన గనుల తవ్వకం ఈ మధ్య కాలంలో జరిపిన ఒక అధ్యయనంలో తీసిన చిత్రాల తో తెలిసిన విషయమే ఇది!మధ్య ప్రదేశ్ లోని 03. బొగ్గు గనులు గత మూడు దశాబ్దాలతో భూమి ఉపయోగంలో ఎంత ప్రభావం అనే విషయాలు తెలిశాయి.

**అడవులు నీటి విలువలు ఏవి?**

అడవులు, నీటి నిల్వలు, మరియు వ్యవసాయ యోగ్య మైన భూములపై-త్రవ్వి వేసిన బొగ్గు బావులను సంబంధించిన భూమిని వాడి, తిరిగి ముందున్న శక్తిగా మార్చే / రూపాంతరము చెందించే నూతన హద్దుగా మారుతున్నది. భూమిని తిరిగి పొందుటకు / సంస్కరించుటకు ఇప్పుడు ఉన్న మార్గ దర్శకాలు / నియమనిబంధనలు పరిపూర్ణమైనవిగా లేవు. ఎందుకంటే,వీటిలో న్యాయపరమైన మరియు పరిమాణాత్మక చట్రంలో లోపాలు ఉన్నాయని నిపుణుల అభిప్రాయం.కొత్తగా జరుగుతున్న జరిగిన అధ్యయనం ద్వారా బొగ్గు తవ్విన తరువాత తిరిగి అట్టి భూమిని ఉపయోగం లోకి తేవాలంటే ఉన్న సవాళ్ళు అనేకం! ప్రత్యేకంగా ఇప్పుడు భారతదేశం బొగ్గు ఉత్పత్తి నుంచి పక్కకు జరుగాలనే భావనలో ఉన్న సమయంలో. మధ్యప్రదేశ్, చత్తిస్ గడ్ రాష్ట్రాల్లో ఉన్న బొగ్గు బావులు ఇప్పటికే భూమి పైని ప్రకృతి సిద్ధమైన భూపొరలను 35% వరకు భ్రష్టు పట్టించిన వని అనేక పరిశోధనా సంస్థలు జరిపిన పరిశోధనలలో బయటపడింది. ఈ పరిశోధనల వివరాలు ఇలా ఉన్నాయి.

**2070 దాకా జీరో అవుతుందా..**

2040 వరకు బొగ్గు ఉత్పత్తి, గనుల త్రవ్వకం జరుగవచ్చు ఎందుకంటే - అటు తరువాత ఈ బొగ్గు త్రవ్వకం / ఉత్పత్తిని క్రమబద్ధికరించవచ్చు.




> ఎక్కడైతే అటవీ, చెట్ల పెంపకం చేపట్టారో, ఆ ప్రాంతం లో నియమితకాలం ప్రకారం నేల మీది నిజా, నిజాలను తెలుసుకోడానికి, నిర్ధారణ సర్వే జరిపించాలి.తద్వారా అక్కడ పెట్టిన చెట్లు బతికి ఉన్న స్థితి, వాటి కాలపరిమితి, అట్టి రకాల చెట్ల స్వయం సమృద్ధి శక్తి, తెలుసుకుని తగిన, కావలిసిన రోగ నివారణ చర్యలు అవసరాన్ని బట్టి తీసుకోవచ్చు!



తద్వారా 2070వ సం? ము లోపల సున్నా స్థాయి దగ్గర ప్రసరణాన్ని సాధించాలనే ఉద్దేశముతో ఉన్నారు. బొగ్గు బావుల వలన పర్యావరణానికి కలిగే హాని మనకు బాగా తెలుసు, కాని ఇట్టి భూమిని పునరిద్ధరించటం, తిరిగి ఉపయోగకరం చేయటం అసాధ్యం అయ్యింది. ఇంటర్నేషనల్ ఫోరమ్ ఫర్ ఎన్విరాన్మెంట్ సస్టయినబిలిటీ మరియు టెక్నాలజీ సంస్థ పరిశోధనా సలహదారుల, ఆలోచనాపరుల అభిప్రాయం ఇది.

**4.4 లక్షల హెక్టర్లలో బొగ్గు బావులు**

దేశంలో ఇప్పటి వరకు 4.4 లక్షల హెక్టర్ల భూమిని భారత దేశంలో గనుల త్రవ్వకానికి మరియు థర్మల్ వి విద్యుత్ ఉత్పత్తికి వాడుతున్నారు. ఇందులో ఎక్కువ భాగం ఈస్టర్న్ కోల్ లిమిటెడ్ బెల్ట్‌లో వాడుతున్నారు. గత 10 సం?లలో ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థలు తమ యొక్క భూ పచ్చదనపు భాగమును 18,849 హెక్టార్లలో ఆ మేరకు మాత్ర మే తిరిగి మొక్కలు పెంచగలిగారు. ఇది వారు బొగ్గు గనులకు వాడే భూమిలో చాల స్వల్ప భాగము మాత్రమే.అతి కొన్ని రకములైన నియమ నిబంధనలను అమలు పరిస్తేనే తమ బొగ్గు ఉత్పత్తి వ్యవహారాలను పెంచుకొనే అవకాశం ను మన బొగ్గు ఉత్పత్తి నిబంధనావళిలు అవకాశం కలిగిస్తున్నాయి.

**2021లో పర్యావరణ**

అడవులు, పర్యావరణ మార్పుల మంత్రిత్వశాఖ వారు అటవీశాఖ అనుమతులు పెండింగులో ఉన్నప్పటికీ, తమ ఉత్పత్తి శక్తిని 40% నుంచి 50 శాతం కు పెంచుకో వచ్చునని కొందరికి అనుమతి ఇచ్చారు.ఈ అంశం చాల విపులంగా వ్రాసిన సుబోధ్ కె. మైతిబీ (ఇండియన్... స్కూల్ ఆఫ్ మైన్స్) పర్యావరణ ఇంజనీర్ ఏమన్నారంటే!మైనింగ్ పూర్తి చేయ బడిన మైన్స్ యొక్క భూమిని తిరిగి పొందటం తప్పని సరి కాని ఆచరణకై ఇంకా చాల దూరం ప్రయాణించాలి.వీరి ఆలోచనలో పురోగతి జరుగుచున్నది, కాని ఇప్పుడు ఉన్న మార్గదర్శకాలు పూర్తి స్థాయిలో ఘనమైనవిగాబీ విస్తారమైనవిగా లేదు ఎందుకంటే ఇట్టి భూములను పర్యావరణ పునరుద్భవనమును కలిగించాలంటే కావాల్సిన పరిస్థితులను కల్పించే పద్ధతిలోను మరియు న్యాయపరమైన చట్రంలోకి ఇమిడే విధంగా లేవు. దీనికై వారు 14, 660 చ.కి.మీ భూమి ని పరీక్షించారు. ఈ సంస్థవారు సోహసూర మరియు జమువా కోటిమా మైన్స్ మధ్యప్రదేశ్ ని వాటిని మరియు ఛత్తీస్ గడ్‌లోని బిషాంపూర్ బావులను పరిశీలంచారు.

**30 ఏండ్ల పై పరిశోధన**

దాదాపు 30 సం.లకు పైగా ఈ పరిశోధనలో పరిశీలనలో మైనింగ్ వలన అక్కడి భూమి యొక్క ప్రాంతము లనుబీ అక్కడి కొండల, గుట్టలను ఎంత మేరకు మార్చినది లెక్క కట్టారు.ఈ పరిశోధనతోతెలిసందేమంటే.. 1994 వ సంము నుంచి 2022 వరకు మైనింగ్ వలన ఈ క్రింది వనరులు తగ్గిపోయినవి. అడవులను 7.32% నుంచి 17.61%వాటర్ బాడీస్ -5 నుంచి 10% పంటపొలాలు 3% నుంచి 5% నష్టపోయినవి. ఇది ఇట్లా తెలియ చేస్తుంటే ప్రభుత్వము వారి పత్రికా ప్రకటన ఈ క్రింది విధంగా తెలియ చేస్తున్నది. భరించకల్గిన మైనింగ్ చేయటంలోను మరియు భూమిని తిరిగి పొందటంలోను బిషరాంపూర్ ప్రాంతం ఒక నిర్దిష్ట ప్రమాణంఏర్పాటు చేసిందట.మూసివేయబడిన 1472 హెక్టార్ల ఈ 319 హెక్టార్ల అటవీ భూమి మరియు 906.82 హెక్టార్ల ఇతర భూమిని గత10 సం.లలో తిరిగిపొందగలిగామని పేర్కొన్నది. కాని, బిషరాంపూర్ అటవీ ప్రాంతం మొత్తం 03 ప్రాంతాల్లో భారీగా ఎక్కువ తగ్గిపోయింది. ఈ పరిశోధనలు జరిపిన 03 పాంత్రాల వివరాలను పరిశీలిస్తే, 1994 నుంచి 2022 వరకు బిషరాంపూర్ 38 % అటవీ భూమి కోల్పోయింది. సోలాపూర్ 34% కోల్పోయింది. జాముని అండ్ కొత్మ 22% కోల్పోయింది.కొత్తగా ప్లాంటేషన్ చేయబడిన భూమి యొక్క విస్తరణ బిషరాంపూర్ 2.03% పెరిగింది. సోలాపూర్ 4.30% పెరిగింది. జాముని అండ్ కొత్మ 9.67% పెరిగింది. తరుణ్ కె. ఠాకూర్ పరిశోధనలో విషయాలు ఇలా ఉన్నాయి.ఎక్కడైతే అటవీ, చెట్ల పెంపకం చేపట్టారో, ఆ ప్రాంతం లో నియమితకాలం ప్రకారం నేల మీది నిజా, నిజాలను తెలుసుకోడానికి, నిర్ధారణ సర్వే జరిపించాలి.తద్వారా అక్కడ పెట్టిన చెట్లు బతికి ఉన్న స్థితి, వాటి కాలపరిమితి, అట్టి రకాల చెట్ల స్వయం సమృద్ధి శక్తి, తెలుసుకుని తగిన, కావలిసిన రోగ నివారణ చర్యలు అవసరాన్ని బట్టి తీసుకోవచ్చు!కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలు ఓపెన్ కాస్ట్ బావుల భూముల ను తిరిగి ఉపయుక్తంగా మార్చటం కోసం పర్యవేక్షణ చేస్తున్నారు. రిమోట్ సెన్సింగ్ ద్వారా, ఉపగ్రహ చిత్రాల ద్వారా, గనుల్లోని శూన్య ప్రదేశాలను నింపడం, చెట్ల పెంపకం, నీటి వసతి, అటవీ భూమి, పంట పొలాల, మొదలైన వాటిని, వారు మైనింగ్ కు తీసుకున్న భూముల లో ఎట్లా ఉన్నది, అని అంచనా వేయడం తో పాటు నిర్ధారణకు రావడం జరుగుతుంది. ఇందుకు కసరత్తు కొనసాగుతున్నది!గనులకు భూమి తీసుకుని, ప్రాపర్టీ తీసుడు ముగిసాక భూమిని తిరిగి సారవంతం చేయడానికి వాడే, నాటే మొక్కలు, వాటి పర్యవేక్షణ మీద విధి విధానాలు అవసరం.

# వెలివాడలే బంగారం "తంగలాన్"

దక్షిణ భారతదేశంలోని కోలార్ ప్రాంతంలో 130 సంవత్సరాల క్రితం దళితుల జీవితాలను, జీవన విధానాలను తంగలాన్ సినిమా మనకు పరిచయం చేసింది. వెలివాడలోని ప్రజలు నివసించే ఇల్లు, అపరిశుభ్రత, పేదరికం కనబడుతుంది. దళితులు ఎలా ఉంటారు, కట్టుబొట్టు జీవన విధానపు లొకేషన్, సన్నివేశాలు ఎలాంటి జంకు, సంశయం లేకుండా నిర్భీతిగా చూపించారు. క్రైస్తవాన్ని నమ్మిన బ్రిటిషర్లు, దేశంలోని పెత్తందారులు నమ్మే హిందూ మత విశ్వాసము సామాన్య ప్రజలను శాసించడానికి, అధికార పీఠాలను కాపాడుకోవడానికి, అంతులేని సంపదను పోగు చేసుకోవడానికి అనేది గమనించవచ్చు.

సినిమాలో ఆకలి కేకలు వినబడతాయి. గుండె ధైర్యం, శ్రమించే గుణం, సత్తా, పనిలో మెలకువలు, కార్యసాధనలో విజ్ఞానం, దళితులకు మెండుగా ఉంటాయనేది సినిమాలో స్పష్టంగా చూపించబడింది. ఇది దర్శక నిర్మాతల ధైర్య సాహసాలకు నిదర్శనం. బ్రిటిషర్ల ఆర్థిక దోపిడీ, అధికార సుస్థిరతకు ప్రజల మధ్య తెచ్చిన వైషమ్యం, చేసిన హింసకు గ్రామ పెత్తందారులు సహకరించిన తీరు, తాబేదారులుగా, సేవకులుగా పనిచేసి వారి అధికార పీఠాలను కాపాడుకున్న తీరు, ప్రజలపై చేసిన అరాచకాలు మనం చూడవచ్చు. దళితులకు సొంత ఆస్తి, భూమిపై ఎలాంటి హక్కు ఉండకుండా ఆధిపత్య కులాలు ఎలా చేసింది, ఉన్న భూమిని ఎలా లాక్కునేది భూ యజమానులనే వెట్టి మనుషులుగా ఎలా తీర్చిదిద్దేది మనం గమనించవచ్చు. గ్రామ వెలివాడలోని దళిత కుటుంబాలలో కేవలం తంగలాన్‌కు మాత్రమే 5గుంటల భూమి ఉంటుంది. దానినే సాగు చేసి, పంట పండించి, దళితులు ఆడిపాడి పండగ వాతావరణంలో ధాన్యాన్ని కుప్పగా పోసి నిద్రిస్తారు. దళితులు సంతోషంతో ఉండడాన్ని సహించని గ్రామ ఆధిపత్య వర్గం కన్నెర్ల చేస్తుంది. అగంతకులు ఆ పంటకు నిప్పు పెట్టి బూడిదగా మారుస్తారు. తెల్లవారకముందే గ్రామ పెత్తందారు తన మంది, మార్బలంతో తంగలాన్ భూమి వద్దకు చేరుకుంటాడు. పంట నష్టం గురించి, జరిగిన దారుణం గురించి ఒక్క మాట కూడా మాట్లాడడు. పైపెచ్చు కట్టలేనంత భూమి శిస్తు వేసి, చెల్లించని తంగలాన్ కుటుంబాన్ని వెట్టి మనుషులుగా పనిచేయాలని శాసిస్తారు. అగ్రహోదగ్రుడైన తంగలాన్ పెత్తందారిపై తిరగబడ తాడు, గుండాలను ఎదుర్కొంటాడు. కానీ మంద బలంతో చితక భాదుతారు. దళితులంతా ప్రాధేయపడగా చివరకు వదిలివేస్తారు.

**చావును జయిస్తేనే బతుకు :** భూమిలోని బంగారాన్ని గుర్తించి తవ్వుకు పోవాలని ప్రణాళికలతో బ్రిటిష్ వ్యాపారి బయలు దేరుతాడు. గనుల తవ్వకానికి అవసరమైన మనుషుల కోసం ఏ ఊరికి వెళ్ళినా జనం వీరికి సహకరించరు, వీరి నుంచి తప్పించుకుని పారిపోతారు. వెలివాడలోని కొందరు వీరులు తంగలాన్ నేతృత్వంలో ముందుకు వస్తారు. కానీ బ్రిటిషర్ల వెంట వెళ్లకుండా అడ్డుకోవాలని వీరి కుటుంబాలు తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఆ సందర్భంగా ఆకలితో, అవమానాలతో చనిపోయే కంటే, పనిలో చావుటమే మేలని హీరోతో చెప్పించి, వెలివాడ వీరులు తరలిపోయే సన్నివేశం బాగుంది.

**బ్రిటిషర్లు కాళ్ళు మోపిన ప్రాంతమంతా విధ్వంసమే**

సహజ వనరుల దోపిడి వారి లక్ష్యం. వారికి మనుషులపైన, ప్రాంతం పైన ఎలాంటి ప్రేమ ఉండదనేది మనం అర్థం చేసుకునే రీతిలో సన్నివేశాలను చిత్రీకరించారు.బంగారం లభించే ప్రాంతం గుర్తించడానికి వెళ్తున్న మార్గంలో పచ్చని అడవులు పశువులు, పక్షులు జంతువులు జీవనదులు కనబడతాయి. తంగలాన్ నేతృత్వంలోని బృందం బంగారం లభించే ప్రాంతాన్ని గుర్తిస్తారు. పెద్ద ఎత్తున బంగారాన్ని తవ్వి తీయడానికి ఎక్కువమంది కార్మికులు అవసరమని బ్రిటిష్ వ్యాపారి భావిస్తాడు. మనుషుల కోసం తంగలాన్‌తో చర్చిస్తాడు. మేం తవ్వి తీసే బంగారాన్ని మాకు ఇస్తారా? మా భూమిపై హక్కు కల్పిస్తారా?అని హీరో వాదిస్తాడు.అందుకు సరేనని బ్రిటిష్ వ్యాపారి ఒప్పుకుంటాడు. ఆరోజు వరకు చేసిన పనికి వేతనాలు సక్రమంగా చెల్లిస్తారు దీంతో తమ జీవితాలు బాగుపడతాయని దళితులు భావిస్తారు.




పెద్దసంఖ్యలో మనుషులను తీసుకురావడానికి వెళ్తున్న తంగలాన్‌కు బ్రిటిష్ వాళ్ళు ధరించే బట్టలు, వాడే తుపాకీ, గుర్రం, ధనం తెల్లదొర ఇస్తాడు. ప్యాంటు, షర్టు ధరించి, మెడలో లెదర్ బ్యాగు, చేతిలో తుపాకీతో గ్రామానికి పయనమయితాడు మార్గమధ్యంలో అందరికీ స్వీట్లు, మహిళలకు రవికలు కొనుక్కుని వెళ్తాడు. గ్రామానికి వచ్చే తంగలాన్ ను చూసి వెలివాడ సంబరం,ఆశ్చర్యానికిలోనవుతుంది.. నేరుగా పెత్తందారి వద్దకు వెళ్లి, తన భూమి కాగితాలను ఇవ్వాలని తుపాకీ ఎక్కుపెట్టిన తీరు, రొక్కం చెల్లించిన తీరు చూడముచ్చటగా ఉంటుంది. భూమి పత్రాలతో వెలివాడకు వచ్చి, అందరికీ స్వీట్లు పంచి, మహిళలకు రవికలు పంపిణీ జరుగుతుంది.

మొట్టమొదటిసారి జీవితంలో వారి ఆనందానికి అవధి, అంతు లేని సంతోషంతో ఆడి పాడుతారు. తంగలాన్ మాటలు నమ్మి కుటుంబసమేతంగా బంగారుగనుల తవ్వకానికి తరలి వెళ్లేందుకు పెద్దఎత్తున ముందుకు వస్తారు. వారిని వెంట వేసుకొని తంగలాన్ తిరుగు ప్రయాణమవుతాడు. ఈ ప్రయాణ మార్గంలో అడవి పచ్చదనం మాయమవుతుంది. నదులు ఎండిపో తాయి. భూములు బీళ్ళుగాను, పశుసంపద తగ్గిపోతుంది. కరువు కాలం నాటి రోజులు తలపిస్తాయి. వేగవంతమైన పారిశ్రామి కీకరణ ప్రకృతి విధ్వంసానికి కారణమవుతుంది. ఇది పల్లెలను, వారి జీవితాలను ఎలా ఛిద్రం చేస్తుందో ప్రత్యక్షంగా కోల్‌బెల్ట్ ఏరియాలో గమనించవచ్చు. ఇదంతా పాలకుల పుణ్యమే అని డైరెక్టర్ చెప్పకనే చెబుతాడు.

**తారుమారైన పరిస్థితులు :** తంగలాన్ మనసుల కోసం వెళ్లే నాడు ఉన్న పరిస్థితి మనుషులతో తిరిగి వచ్చేసరికి పూర్తిగా మారిపోతుంది. గనుల్లో పనిచేయాలని తీవ్రంగా హింసించడం, ఎదురు తిరిగిన వారిని దండించడం, కూలి సరిగా చెల్లించక పోవడం, బ్రిటిష్ సైన్యాన్ని భారీగా మోహరిస్తారు. తన కొడుకును విపరీతంగా కొట్టారని విషయం తెలుసుకున్న తంగలాన్ ఆగ్రహాన్ని వ్యక్తం పరుస్తాడు. తంగలాన్ వారిపై దాడికి తెగబడతాడు. భారీగా ఉన్న సైన్యం ఆయనపై ప్రతి దాడికి దిగుతుంది. ఆ సందర్భంగా బ్రాహ్మణ అధికారి తంగలాన్ ఒంటిపై ఉన్న బట్టలను ముందు చించి వేయాలని ఆదేశిస్తాడు. పంచముల యెడల బ్రాహ్మణ భావజాలం ఎలా ఉంటుందనేది ఇందులో చూపిస్తాడు. తంగలాన్ తో మాట్లాడిన బ్రిటిష్ వ్యాపారి అందుబాటులో లేకపోవడం వలన ఇదంతా జరిగిందని గుడి నమ్మకాన్ని ప్రదర్శిస్తాడు. రామానుజం సిద్ధాంతాన్ని నమ్మి బొట్టు పెట్టుకోవాలని, మనుషులంతా ఒక్కటేనని, అగ్రవర్ణాలే కాదు దళితులు జంధ్యం వేసుకోవచ్చని చూపించి ఆ పాత్ర ద్వారా చారిత్రక సత్యాన్ని పలికించే మాటలు వినాల్సిందే.

**ఆదివాసులతో యుద్ధం :** బంగారం నిక్షేపాలను గుర్తించే క్రమంలో అడవిలోని ఆదివాసులతో యుద్ధాలు జరిగినట్లు, నిక్షేపాల సంరక్షణకు నాగజాతి పాములు రక్షణగా ఉంటాయని, వనదేవత వీరికి అండగా ఉంటుందని కథలను రెండు సందర్భాలలో బాగా చూపించారు. రక్తంతో నేలను తడిపితే సంపద దొరుకుతుందనే ప్రచారాన్ని చూపుతాడు. బ్రిటిష్ వ్యాపారి కంటే ముందు, రాజులు తన సైన్యంతో ఈ ప్రాంతంలో బంగారం కోసం వెతికినట్లు, తంగలాన్ తాత తన బృందంతో రాజుకు సహకరించి వనదేవత "హారతి"తో యుద్ధం చేసినట్లు సన్నివేశాలు వుంటాయి. అప్పుడు కూడా వన దేవతను చంపినప్పుడు రక్తం పారిన ఆ ప్రాంతంలోనే బంగారు నిలువలు కనబడతాయని చూపుతారు. రాజువద్ద మంత్రిగా పనిచేసే బ్రాహ్మణాధికారి ఆదివాసులతో యుద్ధం జరుగుతున్నప్పుడు జరిగే నష్టానికి, ఓటమికి అక్కడున్న బుద్ధుని విగ్రహమే కారణమని, ఆ విగ్రహం తల నరకాలని ఆదేశించడం బ్రాహ్మణులలోని బౌద్ధ వ్యతిరేకతను మనం గమనించవచ్చు. వనదేవత హారతితో తంగలాన్ తరచుగా సంభాషించినట్లు స్క్రీన్ ప్లే నడుస్తుంది. ఇది మన ఆలోచనలకు ప్రతిరూపంగా కనబడుతుంది.భూమిలోని బంగారాన్ని ప్రాణాలకు తెగించి పైకి తీసుకువచ్చిన ప్రజలకు వాటిపై ఎలాంటి హక్కు ఉండదని, బంగారం అంతా తనదేనని బ్రిటిష్ వ్యాపారి చేసిన మోసాన్ని చక్కగా చూపిస్తారు. చావుకు భయపడితే బతకలేమని, భయాన్ని జయించాలని,జీవించాలంటేసంఘర్షణ పడాల్సిందేనని, సంపదను చేజిక్కించుకోవడానికి పోరాటం తప్పదని ముగిస్తారు.

**ఇది సజీవ దృశ్య కావ్యం :** ఒక గ్రామంలో దళితుల జీవితాలు ఎలా ఉంటాయనేది సజీవంగా చూస్తున్నట్లు కనిపిస్తుంది. బతుకు పోరాటం, జీవన విధానం, ఆధిపత్య వర్గాల మోసం చూపారు. కోరికలే దుఃఖానికి మూలం, అని చెప్పిన బుద్ధుడిని బ్రాహ్మణ భావజాలం వ్యతిరేకించిన తీరు స్పష్టంగా కనిపిస్తుంది. తంగలాన్ ను సినిమా హాల్ లో చూసినందుకు మాత్రమే ఇందులో నటీనటులు, సాంకేతికవర్గం ఉంది. దర్శక నిర్మాతలు ఉన్నారనే విషయం గుర్తుకు వస్తుంది. అంతే తప్ప ఇది నడుస్తున్న, నడిచిన చరిత్ర. డబ్బులు సంపాదించాలనే ధ్యాస తప్ప, తమ సమాజం కోసం, తమ వాడ కోసం ఏదో చేయాలని తపిస్తున్న వారు అరుదుగా కనిపిస్తున్నారు. కానీ దర్శకుడు "రంజిత్" దళితుల జీవితాలను తెరకెక్కించడం గొప్ప సాహసం. ఆయనకు వందనం. హ్యాట్సాఫ్.. తంగలాన్ సినిమాను వ్యతిరేకించే వారి సంఖ్య పెరిగిపోతున్నదని, వారు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనవుతున్నారని, సినిమాను ఆడకుండా చూడాలని పైనుంచి కింది దాకా ఆలోచిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే ఈ సినిమా విజయవంతమైంది అని చెప్పడానికి నిదర్శనం. ఒక చర్చను, ప్రశ్నను లేవనెత్తిన బంగారు పుత్రులు, మట్టి మనుషులకు సలాం.

# ఈ మరణాలకు కారకులెవరు..?

ఈ మధ్య ఆంధ్రప్రదేశ్లో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్లో ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి విధుల్లో ఉన్న పద్నాలుగు మంది చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు. ఇవి తక్షణ ప్రభావాలు మాత్రమే. భవిష్యత్తులో ఈ పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర కార్మికుల మీద దీని ప్రభావాలు కనిపించొచ్చు. ప్రమాదాలు జరిగిన వారం పది రోజులు ప్రజలలో హంగామా ఉంటుంది. తరువాత షరా మామూలే ! అలా కాకుండా ప్రమాదాలు ఎదుర్కోడానికి పటిష్టమైన చర్యలు పరిశ్రమ యాజమాన్యం తీసుకోవాలి. సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి. మమ అన్న రీతిలో తనిఖీలు చేస్తే ఇటువంటి ప్రమాదాలే సంభవిస్తాయి. ఇదేమి దేశంలో మొదటి ప్రమాదం కాదు. ఇంతకు ముందు ఎన్నో జరిగాయి. భోపాల్ గ్యాస్ ( మిథైల్ ఐసో సైనైడ్ ) ఉదంతం జరిగి చాలా రోజులైనా కూడా ఇప్పటికీ అప్పటి కార్మికులమీద ఆ వాయు ప్రభావం చూపుతుంది. ఇక్కడ కేవలం ప్రభుత్వాలను తప్పు పట్టలేం. ఎందుకంటే ప్రభుత్వాలకు అనేక బాధ్యతలు ఉంటాయి. సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలదే తప్పు. ప్రమాదల నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. ప్రమాదాలు కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపి ఉత్పత్తిలో తగ్గుదల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థలపై వినాశకరమైన ప్రభావాలను కలిగిస్తాయి.

**ఈ ప్రదేశాలలో ముప్పు ఎక్కువ:**

అధిక శబ్దం, వైబ్రేషన్లు, రేడియేషన్లు, విద్యుత్ పరికరాలు, బాయిలర్ల వద్ద ప్రమాదాలు జరగడానికి అవకాశాలెక్కువ. అధిక శబ్దం కార్మికుల వినికిడిని దెబ్బతీస్తుంది. పనిచేసే వారి కమ్యూనికేషన్‌కు ఆటంకం కలిగించడంతో పాటు హెచ్చరికలను వినడం కష్టతరం చేస్తాయి. చేసే పనిపై ఏకాగ్రతను భంగం కలిగిస్తాయి. కార్మికుల అలసటను పెంచుతాయి. ఒత్తిడి, చిరాకు,నిద్ర రుగ్మతలకు కారణమవుతాయి. పనితీరును తగ్గిస్తాయి. వైబ్రేటింగ్ ఉన్న ఉపరితలంపై పనిచేసేటప్పుడు ఈ కంపనాలు చేతుల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీర్ఘకాలం గురైతే చేతులుకు సంబంధించిన వ్యాధులు వస్తాయి. శక్తి ఉత్పత్తి, ఔషధాల తయారీ, పరిశోధన వంటి పరిశ్రమలలో అయోనైజింగ్ రేడియేషన్ శరీర కణంలోని డిఎన్ఎలో రసాయన మార్పులను ఉత్పత్తి చేయడం ద్వారా శరీర కణాలపై దాడిచేసి క్యాన్సర్ రావొచ్చు. తీవ్రమైన శీతల వాతావరణం కూడా కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.

**ప్రపంచవ్యాప్త మరణాలు:** అంతర్జాతీయ కార్మికసంస్థ తాజా అంచనాల ప్రకారం ప్రపంచంలోని పరిశ్రమల్లో అపరిశుభ్ర వాతావరణం కార్మికుల భద్రత ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపింది. మొత్తం 340 కోట్ల ప్రపంచ శ్రామికశక్తిలో 241కోట్ల కార్మికులు అధిక వేడికి గురవుతున్నారు. 18.97 వేల మంది పని సంబంధిత మరణాలుకు, 20.9 లక్షల మంది ఆయుర్దాయం తగ్గడానికి, 2.62 కోట్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిబారిన పడడానికి అధిక వేడి కారణం. 160 కోట్ల కార్మికులు అతి నీలలోహిత కిరణాల రేడియేషన్‌కు గురై చర్మ క్యాన్సర్‌తో ఏటా పంతొమ్మిది వేలకు పైగా పారిశ్రామిక శ్రామికులు మరణిస్తున్నారు. వాయు కాలుష్యానికి గురగుచున్న కార్మికులలో యేటా 8.60 లక్షల మంది చనిపోతున్నారు. పెస్టిసైడ్స్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులలో ఏటా మూడులక్షల కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. మానసిక ఆరోగ్యం దెబ్బతిని నిరాశ ఆందోళన కారణంగా ప్రతి సంవత్సరం పన్నెండు వందల కోట్ల పని దినాలు వృధా అవుతున్నాయని తెలిపింది.

**తగు జాగ్రత్తలు తీసుకోవాలి:**

పరిశ్రమలలో కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉంటాయి. పనిచేసే వారి ఆరోగ్యానికి, భద్రతకు, ప్రమాదాలు జరగకుండా నిర్దిష్ట నివారణ చర్యలు తీసుకోనే బాధ్యత వందశాతం యాజమాన్యాలదే. తనిఖీలు చేయించడం ప్రభుత్వాల బాధ్యత. పరిశ్రమలు కేంద్ర, రాష్ట్ర చట్టాలకు ప్రమాణాలకు అనుగుణంగా కార్మికులను, ప్రజలను పర్యావరణాన్ని రక్షించడానికి అవసరమైన భద్రతాచర్యలు తీసుకోవాలి. రసాయన ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించడానికి యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్పాదక ప్రక్రియ వ్యర్థాలును శుద్ధిచేసి హానిలేని కారకాలుగా మార్చడం, పారవేయడం లాంటి సమర్థవంతమైన యేర్పాట్లు చేయడం ప్రతీ పరిశ్రమ విధి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేటట్లు దుమ్ము, పొగ బయటకు పోయేటట్లు, గాలిలో అనుకూలమైన తేమ ఉండేటట్లు చూడాలి. ప్రమాదకరమైన పొగలు, వాయువులు లీకైతే ప్రమాదం జరగకుండా రక్షణ వ్యవస్థ ఉండాలి. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు పనిచేసేవారు సురక్షితంగా తప్పించుకునే మార్గాలు, మంటలను ఆర్పడానికి అవసరమైన పరికరాలు ఉండాలి. అధిక ఉష్ణోగ్రతకు తట్టుకునే వస్త్రాలను, కళ్లకు రక్షణ కలిగించే పరికరాలను కార్మికులకు అందించాలి. ప్రతీ పరిశ్రమ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు వైద్యున్ని నియమించుకోవాలి. కార్మికులకు తగు శిక్షణ ఇవ్వాలి. ప్రమాదాలు జరిగిన తరువాత మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే ఎక్స్ గ్రేషియా సంబంధిత పరిశ్రమల లాభాల నుండి ఇప్పించాలి. నైపుణ్యం లేని వారిని, పిల్లలను పనిలో పెట్టుకోగూడదు. ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ఉక్కుపాదం మోపాలి.



**జనక మోహన రావు**
**దుంగ**
**8247045230**



# బాధితులకు సత్వర న్యాయం

## ఎస్పీ శ్రీ రావుల గిరిధర్,

**వనపర్తి,ఆగస్టు27 (జనంసాక్షి):**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ పోలీసులకు సూచించారు. మంగళవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొత్త చుట్టాలపై ప్రతి ఒక్కరూ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను గురించి ఎస్సై నరేందర్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిసెప్షన్ వర్టికల్ రికార్డును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ కేసులను త్వరితగతిన చేదించాలని, పోక్సో కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆత్మకూరు సీఐ, ఎస్సైలు, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**అచ్చంపేట ఆగస్టు 27 (జనం సాక్షి)**

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టంగా కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఔట్ పేషెంట్ రిజిష్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ బెడ్స్, తదితర వాటిని పరిశీలించారు. ప్రతీరోజూ ఎంత మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తారు..? ఎలా వైద్యం అందిస్తారు..? ఎన్ని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపిస్తారు అనే వివరాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్‌ను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగుల అవసరాలకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా విభాగాల వారీగా అందిస్తున్న వైద్య సేవల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫీవర్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్యాసదుపాయల గురించి వాకబు చేశారు. బ్లడ్ సాంపిల్స్ సేకరించి, వాటిని పరీక్షించిన అనంతరం రోగులకు అందిస్తున్న రిపోర్టులు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఓ.పీ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. డెంగ్యూ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని కేసులు రిజిష్టర్ అయ్యాయి.. ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో పేరుకుని 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, , పీహెచ్సీలలో ప్రత్యేకంగా ఫీవర్ వార్డులను నెలకొల్పి సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అమ్రాబాద్ తాహసిల్దార్, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్

**మెదక్ బ్యూరో, ఆగస్టు 27 (జనం సాక్షి):**

మెదక్ జిల్లా భవన నిర్మాణం కార్మిక సంఘం నాలుగో మహాసభలు మెదక్ పట్టణంలో పాత లైబ్రరీ వద్ద మంగళవారం జరిగాయి. ఈ మహాసభలకు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్గోని ప్రవీణ్ గౌడ్, ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె యేసు రత్నం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మెదక్ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై వారు మాట్లాడారు. తంబు సిస్టం వెంటనే తొలగించాలని భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు దాటిన వారికి 6000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని భవన నిర్మాణం కార్మికుల అడ్డాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. మెదక్ జిల్లాలో ఉన్న వివిధ క్లైమ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య



పరిష్కరించి కుంటే ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. మెదక్ జిల్లా నుండి వివిధ గ్రామాలు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొనడం జరిగింది వారి వారి నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది అనంతరం నూతన మండల అధ్యక్షులను కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఏఐటీయూసీ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంతి కేశవులు, ప్రధాన కార్యదర్శి పి నందం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆకిరెడ్డి రాజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ ప్సాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే వెంకటరాజన్ శంకర్ నారంబాలగవెం ఎర్ర దాసు కామ్రేడ్ అయ్యవారి లక్ష్మణ్, కామ్రేడ్ వినయ్ రాజ్, రేకుమారి లక్ష్మణ్, ఏఐ టియుసి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. 17 మందితో ఆఫీస్ బేరర్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 21మందితో పలు మండలాల నాయకులు చర్చల్లో భారీ ఎత్తున పాల్గొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఏఎల్ఒ ఏసిఎల్ పెర్మనెంట్గా మెదక్ జిల్లాలో విధులు నిర్వహించాలని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# హైడ్రాకు హ్యాట్సాఫ్..!

- అవినీతికి పాల్పడిన వారే అవాకులు చెవాకులు పేలుతున్నారు
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు

**మహేశ్వరం, ఆగస్టు 27 (జనం సాక్షి)**



నగరంలో చెరువులను నాలాలను ఆక్రమించి ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతున్న హైడ్రాకు హ్యాట్సాఫ్ అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నాడు ఆయన మీడియా వారితో మాట్లాడుతూ నిజాయితీ గల అధికారి అధీనంలో హైడ్రా పని చేయడం అభినందనీయమని చెరువుల్లోనే ఆక్రమణలు జరిగిన చోట హైడ్రా తన పని పూర్తి చేస్తుందని మంత్రులు ప్రకటించిన గతంలో అవినీతికి పాల్పడ్డ మాజీ మంత్రులు అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టానికి లోబడి ప్రతి పనికి నోటీసులు ఇచ్చిన తర్వాతనే చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబద్ధతకు ఇది ఒక నిదర్శనం అని అన్నారు. హైదరాబాదు అంటేనే లేక్స్ రాక్స్ (సరస్సులు రాళ్లు )నెలకొని ఉన్న ప్రాంతాలని వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణ వేత్తలు గతంలో ఆందోళనలు కూడా చేశారని గుర్తు చేశారు. చెరువుల పరిరక్షణ కోసమే హైడ్రాను ఏర్పాటు చేశారని హైడ్రా చేపట్టిన కూల్చివేతలు ప్రజలందరూ ఆహ్వానిస్తుంటే కొంతమంది బడా నేతలు అవినీతికి పాల్పడి కోట్లు వెనకేసుకున్న వాళ్ళు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారి మాటలను ప్రభుత్వం పట్టించుకోకుండా చట్టం తన పని తాను చేసుకోబోతుంది అన్నట్లుగా హైడ్రా తన పని తాను చేసుకుని పోతుందని అన్నారు.



# సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దు

**మల్కాజిగిరి,ఆగస్ట్ 27 (జనంసాక్షి)**

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి వాళ్ల పంపిన లింకును ఓపెన్ చేసి మోసపోవద్దని నేరేడ్ మెట్ సిఐ సందీప్ కుమార్ సూచించారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన ఒక బాధితుడు పోగొట్టుకున్న 1,26,752 డబ్బును క్షేమంగా అందజేశారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.నేరేడ్ మెట్ గీత నగర్ లో నివాసముంటున్న అభిషేక్ మూడు నెలల క్రితం సైబర్ నేరగాళ్లు పంపిన లింకులో తన వివరాలు నమోదు చేసుకున్నాడు. వాళ్లు పంపిన టాస్క్ కంప్లీట్ చేస్తే డబ్బులు వస్తాయని వారు నమ్మించడంతో ఆశపడ్డాడు. ముందుగా తన ఖాతా నుండి కొద్దికొద్దిగా వారికి డబ్బులు పంపించాడు. మొత్తం 1,26,752 రూపాయలు పంపించి మోసపోయానని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు వెంటనే 1930లో అతని వివరాలు నమోదు చేయించి నిందితుల బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేయించారు. అనంతరం పోలీసులు అన్ని ప్రయత్నాలు చేసి బాధితుడు పోగొట్టుకున్న డబ్బును మంగళవారం అందజేశారు. దీంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.డబ్బులు పోగొట్టుకున్న వారు సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల వాటిని తిరిగి రప్పించగలిగామని సిఐ సందీప్ కుమార్ తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిబాధితులు తమ ఖాతాలో డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే ఆలస్యం చేయకుండా 1930లో ఫిర్యాదు చేయాలని, లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే వారు పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వారికి అందేలా ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వారు పంపిన లింకులు నొక్కి మోసపోవద్దని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక ప్రాంతాల్లో సైబర్ నేరాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల నుంచి ముప్పు వాటిల్లదని పేర్కొన్నారు.

## బైరామల్ గూడ చెరువు కబ్జాపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

**ఎల్బీనగర్ ఆగస్టు 27 (జనంసాక్షి)**

చెరువుల కబ్జాలతోనే కాలనీలు ముంపుకు గురవుతున్నావని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల వెంకట్ రెడ్డి ఆరోపించారు. కర్మన్ గట్టులోని చాపల చెరువు, బైరమను కూడా చెరువులపై మంగళవారం నాడు ఆల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలసి ఎల్బీనగర్ ముంపు ప్రాంతాల సమస్యల గురించి వివరించడం జరిగింది. కర్మన్ ఘాట్ సర్వే నెంబర్ 58/పి లో గల నూరా?న్ కుంట (చేపల చెరువు)కు సంబంధించిన సుమారు 11 ఎకరాల చెరువు స్థలాన్ని కబ్జా గురించి, అదేవి ధంగా బైరమల్ గూడా సర్వేనెంబర్ 16లో గల సుమారు 6.25 లోగల చెరువు కబ్జా గురించి వివరించి చెరువు లను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని చెరువులను కాపాడి కాలనీలో ముంపుకు గురికాకుండా అరికట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

# నోరు అదుపులో పెట్టుకో ఎడ్మాసత్యం

- ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకు లేదు
- రాష్ట్ర ప్రభుత్వం 2లక్షల రుణమాఫికి కట్టుబడి ఉంది
- తలకొండపల్లి మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు

**తలకొండపల్లి ఆగష్టు27(జనంసాక్షి):**

తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ రఘురాములు,వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉందని,అతి త్వరలోనే రైతులందరికీ 2లక్షల రుణమాఫీ జరిగే విధంగా అధికారులు కుటుంబ వివరాలను సేకరిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కావాలని పనిగట్టుకుని రాజకీయంగా ఎదుర్కోలేక కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మాసత్యం మతిభ్రమించి అనాలోచితంగా మాట్లాడడం మానుకోవాలన్నారు. ఎదుటి వ్యక్తిని విమర్శించే ముందు తన స్థాయి ఏమిటో తెలుసుకోవాలని, మరోసారి ఇలా విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు మండిపడ్డారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేదల పక్షాన ఎన్నో సేవలు అందించి ప్రజల మనసులను చురగొని కల్వకుర్తి శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారన్నారు. అంతటి వ్యక్తిపై ఎడ్మా సత్యం విమర్శ చేయడం తగదని హెచ్చరించారు. ఎమ్మెల్యే



నారాయణరెడ్డి మియాపూర్లో 200 ఎకరాల భూమి బేరం చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారాలతో కసిరెడ్డి నారాయణరెడ్డిపై దుష్ప్రచారం చేస్తూ రాజకీయంగా ముందుకు పోవాలని చూస్తున్నారాని, ఇలాంటి దుష్టశక్తులను ప్రజలందరూ గమనిస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వారి బుద్ధిని మార్చుకొని సరైన రీతిలో ప్రజలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీలు జోగు రమేష్, దాసరి యాదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటరెడ్డి, నాయకులు రేణు రెడ్డి, ఏమిరెడ్డి రంగారెడ్డి, పోతుగంటిగణేష్, రఘుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారించాలి

## తెలంగాణా రాష్ట్ర పెన్షనర్ల సంఘం డిమాండ్

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 27 (జనం సాక్షి)**

పెన్షనర్‌ల దీర్ఘ కాలిక సమస్యలు, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ తెలంగాణా రాష్ట్రప్రభుత్వ పెన్షనర్ల సంఘం గద్వాల జిల్లాశాఖ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారంచేస్తానని హామీ ఇచ్చి తొమ్మిది నెలలు దాతుతున్నా మూడేళ్లుగా రావాల్సిన అయిదు డీఏ లు పెండింగ్ లో పెట్టి ఉద్యోగుల, పెన్షనర్ల ఉసురు పోసుకుంటున్నదనీ దుయ్యబట్టారు. క్యాష్ లెస్ హెల్త్ ట్రీంట్మెంట్, ఈ హెచ్ ఎస్ అమలూ, ఐ ఆర్ పెంపు చేయడమూ,నూతన పీ ఆర్ సీ మంజూరూ, స్పెషల్ టీచర్ సర్వీస్ పెన్షన్ కు అనుమతించడమూ, పొరుగునున్న ఏ పీ రాష్ట్ర కర్నూల్ టౌన్లో ని వైద్య శాలల్లో చికిత్స పొందే అవకాశమూ, ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్లు మంజూరు చేయడము తదితర డిమాండ్లను సత్వరం పరిష్కరిస్తూ 5 పెండింగ్ డీ ఏ లను వెంటనే మంజూరు చేయాలని, ఈకుబేరు కబంద హస్తాలనుంచి ట్రెజరీ బిల్లులకు విముక్తి కల్పించాలని, న్యాయబద్ధంగా రావాల్సిన నగదు బకాయిలన్నింటినీ వాయిదాలు లేకుండా ఏక మొత్తంలో ఓకేసారి చెల్లించాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ పాషా, గద్వాలా జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్ తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 27 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు.గద్వాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 20మంది దివ్యంగులకు చెందిన ఎలక్ట్రికల్ బాటరీ ట్రై సైకిళ్లను జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు టెంకాయల చంటి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన అలింకో సంస్థ ద్వారా ప్రభుత్వ గుర్తుంపు పొందిన సదరం సర్టిఫికెట్ 80 శాతం వైఖల్యం కలిగి ఉన్న దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు.

# ఫసల్ బీమాకు గ్రహణం..!

- ప్రభుత్వం మారినా పట్టించుకోని పాలకులు
- అమలుపై కొనసాగుతున్న సందిగ్ధత
- జారీ కానీ మార్గదర్శకాలు

**వనపర్తి,ఆగష్టు27(జనంసాక్షి):**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమాను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేయలేదు. అప్పట్లో కేంద్రంతో ఘర్షణకు దిగిన నేపథ్యంలో దాంతో కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలుకు నోచుకోకపోవడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతూ వచ్చారు. పాలకుల పంతాలు, పట్టింపులకు దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని బలి పశువులను చేశారని వ్యవసాయ రంగ నిపుణులు పలు సందర్భాల్లో గుర్తు చేసినా పట్టించుకోలేదు. వేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోకుండా ఉండేందుకు పంటల బీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగపడనుంది. సాగు చేసే పంటలకు బీమా కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకం ప్రవేశ పెట్టింది. గతంలో కేంద్ర ప్రభుత్వం 40 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ప్రీమియం వాటా చెల్లిస్తే... రైతులు తమ వాటాగా 20 శాతం ప్రీమియం చెల్లించేవారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం మధ్య నెలకొన్న విబేధాల మూలంగా ఫసల్ బీమా పథకం అటకెక్కింది.

## ప్రీమియం చెల్లిస్తామని ఆశలు రేకెత్తించిన కొత్త ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామని నిర్ణయించినా, ఇంత వరకూ మార్గదర్శకాలు విడుదల కాలేవు.



వానాకాలం సాగు ప్రారంభించి రెండు నెలలు గడిచిపోయినా ఇంత వరకు ఫసల్ బీమా పథకం అమలుకు సంబంధించిన విధి విధానాలు వెలువడలేదు. దీంతో పంటల బీమాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫసల్ బీమా పథకం ఈ వానాకాలం సీజన్ కు వర్తిస్తుందా? లేదా ?అనేది అన్నదాతల్లో సందిగ్ధం నెలకొంది. అన్నదాతలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే వారు సాగు చేసే పంటలకు బీమా సదుపాయం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్నదాతల నుంచి ఎలాంటి ప్రీమియం వసూలు చేయకుండా ప్రభుత్వమే ఫసల్ బీమాకు సంబంధించిన ప్రీమియం మొత్తం చెల్లించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే ఫసల్ బీమా పథకం అమలుకు సంబంధించి ఇంత వరకు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి మార్గదర్శకాలు విడుదల కాలేదు. ఫలితంగా రాష్ట్రంలో వానాకాలం సీజన్‌లో ఫసల్ బీమా పథకం అమలు ఏ మేరకు సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి ఏటా రాష్ట్రంలో ఏర్పడుతున్న అతివృష్టి అనావృష్టి మూలంగా వనపర్తితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోతున్న విషయం పాలకులకు తెలిసిందే. రైతులు సాగు చేసే పంటలకు ప్రభుత్వ పరంగా ఎలాంటి బీమా పథకాలు అమలు చేయకపోవడంతో అధిక వర్షాలతో రైతులు పంటలు నష్టపోతూనే ఉన్నారు.

## వనపర్తి జిల్లాలో 3.16 లక్షల ఎకరాల్లోసాగు

వనపర్తి జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 3.16 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఈ వానాకాలం సీజన్‌లో పత్తి, కంది, మొక్కజొన్న, పెసర, మినుము తదితర పంటల సాగు చివరి దశకు చేరుకుంది. వరి సాగు ఇంకా పూర్తి కాలేదు.కురుస్తున్న వర్షాలతో పంటల సాగు మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే సెప్టెంబరు నెలాఖరు వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పంటలు ఎదిగే దశలో భారీ వర్షాలు కురిస్తే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది. రైతులు సాగు చేసే పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోకుండా ఫసల్ బీమా పథకం అమలు చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన మార్గ దర్శకాలను ఇది వరకే విడుదల చేసి ఉంటే, ఈ సీజన్‌లో సాగు చేస్తున్న పంటలకు ప్రయోజనం చేకూరేది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫసల్ బీమా పథకం అమలు చేసే విషయమై సత్వర నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ వానాకాలం సీజన్ నుంచే అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు

- ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందించాలి
- పారిశుద్ధ సమస్యల వల్లే వ్యాధులు
- జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 27 (జనంసాక్షి)

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సంబంధిత డాక్టర్లకు సూచించారు. మంగళవారం ఆందోల్ మున్సిపాలిటీ పరిధిలోని అందోల్ -జోగిపేట పట్టణాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటించారు. పట్టణంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు డ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ముగ్గురి సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ నుండి వార్డు స్పెషల్ ఆఫీసర్లు, మెప్మా నుండి రిసోర్స్ పర్సన్ లు, వైద్య ఆరోగ్యశాఖ తరపు నుండి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఈ కమిటీలు సభ్యులుగా ఉంటారని తెలిపారు.ఈ కమిటీ సభ్యులు ఆయా వార్డులలో నిశితంగా పరిశీలించి, పారిశుద్ధ సమస్యలపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, వాటి పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో నీరు నిలవకుండా చూడడంతో పాటు ప్రతి రోజూ డ్రైడే కార్యక్రమంలో



భాగంగా పట్టణంలోని ప్రతి ఇంటిని బృందం సభ్యులు పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జోగిపేట ప్రాంతీయ ఆసుపత్రిని పరిశీలించారు. ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు, డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి వాటితో ఎంతమంది ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సిబ్బందితో మాట్లాడారు. రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా

### జ్వరాల సర్వే

జ్వరాల సర్వే నిర్వహించి అవసరమైన మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అంటువ్యాధులు ప్రబలిన వారికి వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స జరిగే ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సీహెచ్సీలు, పీహెచ్సీలలో సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో పేరుకుని ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డిటి మధుకర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులకు సంక్షేమ పథకాలు

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నాగల్గిద్ద ఆగస్ట్ 27 (జనం సాక్షి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండలనికి సంబదించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయిలోనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. ప్రతి పేదవానికి, రైతులకు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ ఆర్డిఓ, ఎమ్మార్వో, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు



## చెంచు విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

అచ్చంపేట (జనం సాక్షి)

అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి, అప్పాపూర్, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులు,సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో చెంచు విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. విద్యార్థులతో సంభాషించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని స్టోర్ రూమ్ ని పరిశీలించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, స్టోర్ రూమ్ లో పరిశుభ్రతను పాటించి క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్ ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడిపలు సబ్జెక్టులపై ప్రశ్నలను అడిగారు. సబ్జెక్టులో కాస్త వెనుకబడినట్లు గుర్తించిన కలెక్టర్ స్పెషల్ క్లాసులు తీసుకోవాలంటూ ప్రిన్సిపాల్ కి సూచించారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. పుల్లాయపల్లిలో చెంచులు నూతనంగా నిర్మించిన ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ.. పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ ప్రకారం పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని సకాలంలో అందజేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై రెగ్యులర్‌గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అమ్రాబాద్ తాహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు,

# ఆన్లైన్ మోసాలపై అవగాహన

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని తప్పుడు మార్గాలను ఎంచుకొని వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒకటే మార్గమని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. మంగళవారం స్థానిక చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, ఎన్ సిసి యూనిట్స్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్పీ యోగేష్ గౌతం మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందుతున్నము అని అంతే వేగంగా సైబర్ నేరగాళ్లు సైబర్ మోసాలు చేస్తున్నారు అని తెలిపారు.మోసపోయే వాళ్ళు ఉన్నంతవరకు మోసం చేస్తూనే ఉంటారని ఆయన అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్బుక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానిత లింకులను ఈపికే ఫైల్స్ ను ఓపెన్ చేయరాదని,




ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, కొత్త వ్యక్తుల నుండి వీడియో కాల్స్ వస్తే సాధ్యమైనంతవరకు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం మంచిదని ఒకవేళ లిఫ్ట్ చేస్తే ఫ్రంట్ కెమెరాకు చేతులు అడం పెట్టలని, ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా అప్పులు తీసుకోరాదన్నారు. మాట్రి మోనీ అప్స్‌లో ఫోటోలను అప్లోడ్ చేయరాదని మీ ఫోటోలను న్యూడ్‌గా తయారుచేసి మీ బంధువులకు పంపిస్తామని, యూట్యూబ్లో అప్లోడ్ చేస్తామంటూ ఇబ్బంది పెడతారు. కేవైసీ అప్డేట్ చేయాలంటే ప్రత్యక్షంగా బ్యాంకుకు వెళ్లి చేసుకోవాలని సూచించారు. మీ కుమారుడు/ కూతురు అరెస్టైమా కస్టడీలో ఉన్నారని కేసు లేకుండా వదిలేయాలంటే డబ్బు పంపండి అని సిబిఐ, ముంబై పోలీస్, కస్టమ్స్,ఈ డి అధికారులం అంటూ వచ్చే ఫోన్ కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు.ఏ పోలీస్ కానీ, మరి ఇతర దర్యాప్తు సంస్థలు గాని ఇతర అధికారులు గానీ డబ్బు అడగరాని ప్రతి ఒక్కరు గ్రహించాలని తెలిపారు.మోస పోవడానికి ప్రధాన కారణం (డోపమైన్) ఆత్మసంతృప్తి, అత్యాశ, ఏదైనా మన ఫోన్లో చూసిన వెంటనే లైక్ చేయడం షేర్ చేయడం వల్ల, సులువుగా డబ్బులు సంపాదించాలని, తొందరగా కోటీశ్వరులు కావాలని అత్యాశ ఉండడం వల్ల సైబర్ నేరగాళు వేసే ఏరాకు గుర్రై మోసపోవడం జరుగుతుందన్నారు. డబ్బులు సులువుగా సంపాదించాలని అత్యాశ ఉండరాదని, సైబర్ నేరాలను అరికట్టాలంటే అవగాహన, అప్రమత్తత ఒకటే మార్గమని అన్నారు.ఒకవేళ సైబర్ నేరాలకు గుర్రైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు, ఎన్ సిఆర్‌బి పోర్టల్ సైట్‌లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందించి న్యాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెర్సి వసంత, డిఎస్పీ ఎన్ లింగయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, లెక్చరర్స్ రియాజ్, కృష్ణ రెడ్డి, షాపిక్ అహ్మద్, సంగీత, నిర్మల, సైబర్ సెక్యూరిటీ కానిస్టేబుల్ రమేష్, షీ టీం పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాలో పనిచేసే అవకాశం రావడం అదృష్టం

### అదనపు కలెక్టర్ మయాంక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

కొత్త జిల్లాలో పనిచేయడం అదృష్టమని అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ అన్నారు. బదిలీ అయిన మిట్టల్ కు ఘన వీడ్కోలు పలికారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తుండడంతో మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తాలో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో మయాంక్ మిత్తల్ వీడ్కోలు కార్యక్రమ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మయాంక్ మిత్తల్ కరీంనగర్ జిల్లాలో ట్రైనీ కలెక్టర్‌గా పనిచేసి నారాయణపేట కొత్త జిల్లాకు అదనపు కలెక్టర్‌గా వచ్చి రెండేళ్ల పాటు జిల్లా అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారని ఆమె తెలిపారు. కొత్త జిల్లాలలో పనిచేయడం అదృష్టంగా భావించాలని ఆమె అభిప్రాయ పడ్డారు. కొత్త జిల్లాలో పనిచేస్తే ఎంతో అనుభవం వస్తుందని చెప్పారు.జీవితంలో ఇలాంటి అవకాశం రావడం చాలా అరుదు అని అన్నారామె. మయాంక్ మిత్తల్ ఇక్కడ పనిచేసిన రెండేళ్లలో ఒక ఏడాదిపాటు జిల్లాలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయడంలో ఎంతో కృషి చేశారని ఆమె కొనియాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా రిమోట్ ఏరియాలో పనిచేసి తన వృత్తి నైపుణ్యాన్ని చాటుకున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో పనిచేసిన ఆయన ఇప్పుడు నగర (హైదరాబాద్) ప్రాంతంలో పనిచేయడం ఎంతో భిన్నంగా ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెందిన మున్సిపల్ శాఖలో పనిచేయడం సవాలుగా స్వీకరించి



అక్కడ కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ బదిలీపై వెళ్తున్న మాయంక్ మిత్తల్‌కు జిల్లా కలెక్టర్ అల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..మన మధ్యలో రెండేళ్ల పాటు పనిచేసి బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ కు ఇలాంటి వీడ్కోలు పలకడం వల్ల ఈ ప్రాంత గౌరవం పెరుగుతుందని అన్నారు. వాస్తవానికి ఈ వీడ్కోలు కార్యక్రమానికి తనకు ఆహ్వానం అందలేదని, అయినా కూడా తాను ఆత్మీయతతో వచ్చానని చెప్పారు. వెనుకబడిన నారాయణపేట జిల్లాలో పనిచేయడానికి అధికారులు ఎవరు ఆసక్తి చూపరని,కానీ ఇలాంటి జిల్లాలో రెండేళ్లపాటు పనిచేసిన అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అభినందనీయుడన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను పట్టణ ప్రాంతాల్లో అమలు చేసి ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎక్కడికి వెళ్లినా, ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా నారాయణపేట జిల్లాకు ఏం అవసరమైనా తమ పరిధిలో సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల మాట్లాడుతూ శిక్షణలో ఉన్న తాను అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి పాఠశాలలు, ఆసుపత్రులను తనిఖీ చేయడం వల్ల కొంత అనుభవాన్ని నేర్పిందని తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.చివరగా బదిలీపై వెళ్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లాలో పనిచేయడం వల్ల ఎంతో అనుభవం వచ్చిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకొని ఇక్కడకి అదనపు కలెక్టర్‌గా వచ్చిన కొత్తలో తనకు ఏం చేయాలో? తెలిసేది కాదని,జిల్లాలోని సీనియర్ తహసిల్దార్లు, ఎంపీడీవోలు,ఎంపీ వోలు తన పర్యటనలో పూర్తిస్థాయి సహకారం అందించారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళు న్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల పూలమాల, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వారితో పాటు కలెక్టరేట్ ఏవో జయసుధ,డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ ఈ ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, జిల్లా పౌర సంబంధాల, సమాచార శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్రకళ, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డీపీఎంలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు అదనపు కలెక్టర్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

# మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మద్దెని వెంకటేష్‌కు డాక్టరేట్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా పేర్కివీడు గ్రామానికి చెందిన మద్దేని వెంకటేష్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది . ఆయన పాలమూరు యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో గత దశాబ్ద కాలానికి పైగా అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. మద్దేని వెంకటేష్ తల్లిదండ్రులు చంద్రకళ -కురుమూర్తి నిరుపేద వ్యవసాయ కుటుంబం. ఆ నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వెంకటేష్ టెన్త్, ఇంటర్, డిగ్రీ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో, పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశారు. ఈయన 2018లో సెట్‌లో అర్హత సాధించడం ద్వారా ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ అడ్మిషన్ పొందారు. సీనియర్ ప్రొఫెసర్ అప్పారావు పర్యవేక్షణలో 'మహబూబ్ నగర్ జిల్లాలో పంటల బీమా పథకాల పట్ల రైతుల అవగాహన-ఎంపిక చేసిన పబ్లిక్ మరియు ప్రైవేట్ కంపెనీలపై తులానాత్మక అధ్యయనం "అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేశారు.ఈయన చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. అఖిల భారత అకౌంటింగ్ నిర్వహణ సంస్థ కు పాలకమండలి సభ్యులుగా వ్యవహారిస్తున్నారు.



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి పరిశోధనలో యూనివర్సిటీకి మంచి పేరు తెచ్చిన వెంకటేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజకుమార్, అధ్యాపకులు డాక్టర్ అనురాధ, సురేష్, డా. రవి కుమార్, డా. అర్జున్ కుమార్, డా. భూమయ్య, డా. ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సిద్దారమ గౌడ్, డా. ఈశ్వర్, డా. రవికాంత్, డా. రవీందర్ రెడ్డి, డా. శిలాస్, డా. శ్రీనివాసులు లు వెంకటేష్ ను అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, గురువులకు, తోటి అధ్యాపకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతో అంగాన్వాడీలకు తాళాలు

అచ్చంపేట(జనం సాక్షి) :

మండలంలోని అంగాన్వాడీ కేంద్రాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పలు గ్రామాల్లో అంగాన్వాడీ కేంద్రాలకు టీచర్లు సకాలంలో హాజరుకాకుండా తాళాలు దర్శనమిస్తున్నాయి. మంగళవారం మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతిలో 11 గంటలకు జనం సాక్షి వెళ్లి పరిశీలించగా అంగన్వాడీ కేంద్రం తాళం తెరుచుకోలేదు. సింగారం గ్రామ పంచాయతిలో ఆయా అనిత అందుబాటులో ఉన్నా టీచర్ వెంకటమ్మ విధులకు గైహజరైనారు.. సీడీపీవో లక్ష్మి వివరణ కోరగా విధులకు సక్రమంగా హాజరుకాని టీచర్లకు షోకాజ్ నోటిసులను సిద్ధం చేయాలని సూపర్వైజర్లకు ఆదేశాలతను జారి చేసినట్లు ఆమె తెలిపారు. విధుల పట్ల ఎవ్వరు నిర్వక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని ఆమె తెలిపారు.

# ఏప్పటికైనా ధర్మమే గెలుస్తుంది

- కడిగిన ముత్యంలా బయటకు వచ్చిన కల్వకుంట్ల కవితక్క
- మెదక్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ శ్రీ అరెళ్ళ మల్లికార్జున్ గౌడ్

మెదక్ బ్యూరో, ఆగస్టు 27( జనం సాక్షి):

కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మాజీ ఎంపీ నిజామాబాద్ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో గత ఏడు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సుప్రీం కోర్ట్ వారిపై చేసిన అభియోగాలు పరిశీలించి మంగళవారం బెయిల్ మంజూరు చేసినందున హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ (బీఆర్ఎస్ పార్టీ) ఆధ్వర్యంలో బానసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది, వారిపై చేసిన అభియోగాలు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమే అన్నారు. ఇకపై వారి కార్యచరణ తెలంగాణ రాజకీయాలలో ఒక



మార్పును తెస్తుందని భావిస్తూ మహిళ నాయకురాలిపై చేస్తున్న ఆరోపణలు అభియోగాలు విరమించుకొని సురక్షిత్ భారత్ వైపు వారు అడుగులు వేస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ కౌన్సిలర్స్ వంజర్ జయరాజ్, సులోచన ప్రభు రెడ్డి, ఆర్కే శ్రీనివాస్ కాసపురం మధు, మాజీ సర్పంచ్ ఎంకపల్లి మల్లేశం మహిళా నాయకులు అంకం చంద్రకళ, రాధా నాయకులు జుబేర్ అహ్మద్ సోహెల్ నియాజ్ ఫాజిల్ మలిశెట్టి రవి, కసాపురం కిరణ్ జగదీశ్వర్ మల్లారి యంబిపూర్ మహేష్ యాదవ్, గోల్కొండ చాన్, కొలుపుల రాజు, అనూప్, అమెర్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత..శక్తితో ఏదైనా సాధ్యం..!

### విహెచ్‌పీ రాష్ట్ర ప్రముఖ్ మర్పల్లి రామిరెడ్డి

న్యాల్ కల్, ఆగస్టు 27, (జనం సాక్షి)

సమస్య లేవైనా సంఘటిత శక్తితోనే సాధ్యమవుతుందని, అందుకు యావత్తు హిందూ సమాజం మరింతగా సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సత్సంగ్ ప్రముఖ మర్పల్లి రాంరెడ్డి సూచించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి, విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో నగర అధ్యక్షుడు రాంచందర్ రావు పవర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మార్గదర్శనం చేశారు. ధర్మరక్షణ కోసం తపించే సేవకులు, కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. హిందూ ధర్మరక్షణ కోసం ప్రతి హిందువు సంఘటితంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మ రక్షణ కోసం పాటుపడే ప్రతి ఒక్కరు నిర్ణీత సమయం, స్థలంలో ఒకే చోటుకు చేరుకొని తప్పనిసరిగా హనుమాన్ చాలీసా, భగవద్గీత, ధర్మ ప్రచారం వంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు.



ప్రధానంగా యువతను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుతం దేశంలోని పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న అవాంఛనీయ సంఘటనల పై దేశరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యం అవ్వాలన్నారు. విశ్వహిందూ పరిషత్ కొనసాగిస్తున్న 25 సేవా విభాగాలైన భజరంగ్ దళ్, దుర్గావాహిని, మాతృశక్తి, గోరక్ష, ధర్మప్రచారం, సత్సంగం, తదితర కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు రామచందర్, అశోక్, నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, సిద్ధిలింగయ్య స్వామి, గాద నారాయణ, నాగిశెట్టి, శ్రీనివాస్, శ్రీశైలం, రాచన్న పటేల్, సతీష్ కుమార్ కులకర్ణి, ప్రవీణ్, విట్టల్ రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నిజానికి ఇది ఒక కథ కాదు. ఒక అమ్మాయి జీవితం. రాత్రికి రాత్రే ఇంటి పెద్దరికం మీద పడి బాల్యాన్ని కోల్పోయిన ఒక ఆడపిల్ల అనుభవాల పాఠం. తళుకు బెళుకుల సామ్రాజ్యంలో ఉండే చీకటి కోణాలు తెలిసీ తప్పని పరిస్థితుల్లో అందులోకి దిగిన ఆడపిల్ల పడిన తడబాటు. సాధారణ ఆడపిల్లలా ఒక నమ్మకమైన ప్రేమ పంచే భర్త , పిల్లా పాపలతో కలిసి ఒక మామూలు జీవితానికై ఆశ పడిన ఒక అమ్మాయి పడిన ఆరాటం.



# చీకటి వెలుగుల రేఖ

ఆ అమ్మాయి ఎవరో కాదు. భార్య హోదా తప్ప ఏదైనా ఇస్తా అని తల్లితో అన్న తండ్రి కూతురిగా పుట్టి అక్రమ సంతానం అనే పేరు తలపై మోస్తూ లోకసహజమైన పుకార్లు, గుసగుసలు నడుమ నలుగురి నోళ్ళలో నానుతూ ఎదిగిన అభినయ రేఖ. భారత సినీపరిశ్రమలో ఒక చరిత్ర సృష్టించిన సౌందర్య దేవత జీవితమిది. యాసర్ ఉస్మాన్ రాసిన 'రేఖ ద అన్ టోల్డ్ స్టోరీ' నవలకు తెలుగు అనువాదం శ్రీదేవి మురళీధర్ చేతిలో 'స్వయంసిద్ధ'గా రూపు దిద్దుకుంది. పుస్తకం చదువుతూ ఉంటే అనువాదం అన్న ఫీలింగ్ అస్సలు కలగకుండా చాలా అద్భుతంగా రాశారు శ్రీదేవి గారు. ఒకటే అంశాన్ని ఇద్దరు రచయితలు అందులోనూ ఒక పురుషుడు, ఒక స్త్రీ ఐతే పరిశీలించే విధానంలో తేడాలు ఉంటాయి. ప్రేమ, పెళ్ళి మీద ఉన్న పాతకాలపు అభిప్రాయాన్ని మార్చేసే పుస్తకం అనిపించింది.ఒరిజినల్ నవలలో తనకు నచ్చని విషయాలు, అవమానకరం అనిపించే విషయాలు తొలగించినట్టుగా రచయిత్రి ముందుగానే చెప్పుకుంది. అది ఒక మహిళగా సాటి మహిళ పట్ల ఆమె చూపిన గౌరవంగా భావించవచ్చు. ఎంతో అనుభవం కలిగిన సంప్రదాయ మహిళగా వయసు తెచ్చిపెట్టిన సంయమనంతో రాసిన ఈ పుస్తకంలో రేఖ ఎదుర్కున్న అల్లకల్లోల పరిస్థితులు వాటి నుండి ఎలా బయట పడిరది అనే విషయాలు చాలా హృద్యంగా రాయడం జరిగింది. సినిమా ప్రపంచం బయటికి కనిపించేంత ఆకర్షణీయం కాదు.సినిమా ప్రపంచంలో స్త్రీల పట్ల ఉన్న వివక్ష, ద్వంద్వ ప్రమాణాలు ఎప్పటి నుండో ఉన్నాయి. నాటి నుండి నేటి వరకు ఒక్క సినిమా రంగం అనే కాదు ఎక్కడైనా స్త్రీ ఈ పరిస్థితి ఎదుర్కొంటూనే ఉంది. కాస్టింగ్ కౌచ్ గురించి, తమ మీద వత్తిళ్ళ గురించి ఈ మధ్య కాలంలో కొంతమంది తారలు మాట్లాడు తున్నారు. విమర్శలు అవమానకరమైన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ తమ ప్రతి కదలికలపై తీర్పు చెప్పే పరిశ్రమలో తమదైన విలువ ఏర్పరుచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలా మాట్లాడినందుకు కూడా ట్రోలింగ్ బారిన పడుతూనే ఉన్నారు. అయితే ఇలాంటి సమస్యల గురించి దశాబ్దాల కిందటే మాట్లాడిన ధైర్యవంతురాలు రేఖ.ఈ ప్రపంచంలో అందరికీ సులభంగా వచ్చే పని ఇతరులను జడ్జ్ చేయడం. ఇలా కాకుండా ఇలా చేస్తే బాగుండు, అలా చేయకుండా ఉండాల్సింది? ఇలా? రేఖ కెరియర్ ప్రారంభంలో ఆలోచించకుండా చాలా సినిమాలు చేసింది. అవేవీ చెప్పుకోదగ్గవి కావు. కానీ ఆమె మీద ఒక పెద్ద కుటుంబం ఆధారపడి ఉంది. ఆ సమయంలో ఆమెకు సంపాదన చాలా అవసరం. తప్పలేదు కాబట్టి తప్పులేదు. జడ్జ్ చేసేవాళ్ళు అన్నం పెట్టరు కదా. చేసే పని పెడుతుంది అన్నం. అవడానికి తండ్రి పెద్ద నటుడు తలుచుకుంటే అవకాశాలు కాళ్ళ దగ్గరికే వస్తాయి. కానీ అక్రమ సంతానం అనే పేరు మోస్తున్న రేఖకు ఆ అవకాశం దక్కలేదు. అందుకే జెమిని గణేశన్‌ను చూడడానికి అభిమానులు ఎండలో వేచి ఉంటే, స్టూడియోల ముందు ఆడిషన్స్ కోసం ఎర్రటి ఎండలో పడిగాపులు కాసేది రేఖ. గణేశన్ అనే ఇంటి పేరు ఉండాలని కలలు గన్న తల్లికి ఆ హక్కు కల్పించలేదు తండ్రి. అందుకే ఆ ఇంటి పేరుతో తనకు ఏ ప్రయోజనం లేదని. ఆపేరు తనకు తన తల్లికి జరుగుతున్న ద్రోహంగా భావించిన రేఖ ఇక ఆ పేరును వాడదలుచుకోలేదు. తన తల్లి పొందని, ఆమెకు న్యాయంగా దక్కని గౌరవాన్ని ఆమెకు తెచ్చి ఆమె ఒడిలో పోయాలని భావించింది.జీవిత సాఫల్య అవార్డును రేఖ నుండి అందుకుంటున్న సందర్భంలో రేఖ తన కూతురు అని జెమిని గణేశన్ ప్రకటించారు. కానీ ఆనందించేందుకు పుష్పవల్లి లేదు. ఆమె ఉన్న కాలంలో ఇలా బహిరంగంగా ఆమోదం తెలుపకపోవడం రేఖ, పుష్పవల్లి జీవితాల్లో లోతైన గాయమై బాధించింది. రేఖ అనుకున్నది సాధించింది కానీ కొంచెం ఆలస్యంగా.రేఖ 14 ఏళ్ల వయసులో సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టి తల్లి సహకారంతో దక్షిణాదిన చిన్న చిన్న పాత్రలు వేసింది.

అంత చిన్న వయసులోనే దర్శక నిర్మాతల నీచమైన దృష్టిని, వెకిలి పోకడలను ఎదుర్కొంది.తల్లి ఆశ మేరకు ఒక కీకారణ్యం వంటి బొంబాయి నగరంలోకి నిరాయుధంగా ప్రవేశించి తన జీవితంలో అత్యంత భయానకమైన దశలోకి అడుగు పెట్టింది. ఆమె అమాయకత్వాన్ని నిస్సహాయతను అందరూ ఉపయోగించుకున్న వాళ్ళే.రేఖకు ఆ వయసులో సంయమనం పాటించడం రాదు. మంచి, చెడు అర్థం చేసుకుని తనను తాను బేరీజు వేసుకోవడం తెలియలేదు. ఒంటరిగా అక్కడికి నెట్టి వేసినందుకు తల్లి మీద కోపం వచ్చేది. జెమినీ గణేశన్ అక్రమ సంతానం అనే పేరు బొంబాయికి కూడా చేరింది. అక్కడికి అడుగు పెట్టాక మగవాళ్ళు ఎక్కడైనా ఒకటే అని తెలుసుకుంది. ఏ అండా లేకుండా ఒంటరి అమ్మాయిపై ఎవరైనా జాలిగా ఉన్నారు అంటే వెనకాల ఏదో ఒక ఉద్దేశ్యం ఉంటుంది. తారగా తన ప్రయాణంలో వివిధ వ్యక్తుల చేతుల్లో శోషణకు గురైంది. ఆ అనుభవాలు ఆమె సులభంగా మరిచిపోలేక తన మనస్తత్వంపై తీవ్ర ప్రభావం చూపాయి.ప్రారంభంలోనే నిర్మాత కుల్జీత్ పాల్, హీరో బిశ్వజిత్ కలిసి రేఖకు తెలియకుండా చేసిన ముద్దు సన్నివేశం పెద్ద దుమారాన్నే లేపింది రేఖ జీవితంలో. చిత్ర విజయం కోసం చేసిన సంచలనాత్మక ప్రచార విన్యాసానికి బాధితురాలు అయింది అమాయకపు రేఖ. 15 ఏళ్ల రేఖ మనసులో ఆ సీన్ షూట్ చేస్తున్నప్పుడు చుట్టూ వున్న వాళ్ళ ఈలలు వెకిలి కేకలు చాలాకాలం వెంటాడాయి. రేఖకు తాను శోషణకు గురైనట్టు తెలిసింది. కానీ ఎదిరించి మాట్లాడితే వచ్చే ఫలితాల గురించి ఆలోచించి మౌనంగా ఉండిపోయింది. తన కెరియర్ ప్రారంభం కాకుండానే ముగిసి పోతుందని భయపడిరది. ఇలాంటి బాధితులు చాలా మంది ఉన్నారు. అవి వారికి మచ్చ తెచ్చినవే. అప్పుడు ఆ అమ్మాయి వయసు 15 ఏళ్ళు మాత్రమే అని కూడా మరిచిపోయి ప్రచారం కోసం కుతంత్రాలు పన్నే నటిగా అంచనా వేయడం మొదలైంది పరిశ్రమలో. లైఫ్ అంతర్జాతీయ పత్రిక ముద్దు గురించి కవర్ స్టోరీ రాస్తూ రేఖ చిత్రాల్ని వేశారు.ప్రతి అపవాదు ఒక ప్రచారం. ప్రతి విషాదం ఒక అవకాశం. మొదటి సినిమా విడుదల కాకుండానే అంతర్జాతీయ పత్రిక ముఖ చిత్రంగా విపరీతమైన ప్రచారం లభించింది. ప్రెస్ మీట్స్‌లో మాట్లాడడానికి ఎలాంటి బెరుకు ఉండేది కాదు. జీవితం నేర్పిన తెగువతో నిర్భయంగా నిర్భీతితో సమాధానాలు చెప్పేది. విలేకరుల మనసు గెలుచుకునేది. ఎంత నటి అయినా ఆమెలో కూడా ఒక సున్నితమైన మనసు ఉండేది. అందరు ఆడపిల్లల్లాగే మనసుకు నచ్చిన వారిని ఇష్టపడిరది. కానీ మొదటిగా ఇష్టపడ్డ జితేంద్ర విషయంలో తనతో ప్రేమ అనేది కేవలం కాలక్షేపం కోసం అని తెలిసి గుండె పగిలింది. ఆ గాయానికి వినోద్ మెహ్రా పరిచయం మందులా పని చేసింది. కానీ సంప్రదాయ వాది అయిన అతని తల్లి వల్ల ఆ బంధం కొనసాగలేదు. ఆ తరువాత విలన్ జీవన్ కుమారుడు కిరణ్‌తో కూడా ఇదే అనుభవం. ఆమె అక్రమ సంతానం' అనే విషయం ప్రతి చోట అడ్డమైంది. వినోద్, కిరణ్ ఇద్దరి విషయాల్లో సమాజపు అర్థంలేని ఛాందస భావాలు ఆమెకు జీవితంలోని మౌలిక ఆనందాన్ని దూరం చేసాయి. ప్రేమలో ఉన్నప్పుడు రేఖ చాల ప్రమాదకరంగా ఉండేది. ఎంత అంటే ఆమె ఆలోచనలో ప్రేమ మాత్రమే గాఢంగా ఉండేది. మిగతా అన్ని అంత ప్రాధాన్యత లేనివి. దానికోసం షూటింగ్స్‌కి ఆలస్యంగా రావడం లాంటివి చేసి నిర్మాతలకు కష్టం కలిగించేది. అప్పుడు ఆమెకు ప్రేమ మాత్రమే ముఖ్యం అనిపించేది. ఎప్పటికప్పుడు మీడియాకు తన ప్రతి బంధం గురించి చెప్పేది.ఆమెలో అసలైన మార్పుకు కారణం అమితాబ్. అతని ఎఫెక్ట్ వల్ల రేఖ పని తీరు మారింది. టైంకి షూటింగ్‌కి రావడం పాత్రను గురించి ఎక్కువ ఆలోచించడం చేసేది. తన సహజమైన నిర్లక్ష్య వైఖరి అమితాబ్ సమక్షంలో నిగ్రహంగా, అణుకువగా మారేది. ఆమె తహ తహ లాడుతున్న గౌరవం దక్కింది. ఆమె నటనను నలుగురు మెచ్చుకున్నారు. దీని క్రెడిట్ అమితాబ్‌దే అంటుంది రేఖ. ఒక వ్యక్తిలో ఆమె కోరుకున్న ప్రతి సుగుణానికి అతడు చిహ్నం అయ్యాడు. నెమ్మది నెమ్మదిగా అతన్ని లవ్ చేయడం స్టార్ట్ చేసింది. అప్పటికే అతనికి జయబాదురితో పెళ్లి ఐన విషయం తెలిసి కూడా. చిన్నప్పటి నుండి అసహ్యించుకున్న ముళ్ళ దారిలోనే తను కూడా నడుస్తున్నట్టు రేఖ గుర్తించలేదు. తల్లి పుష్పలత తలరాత రేఖ తలుపు తట్టింది. చరిత్ర పునరావృతం అయింది.ఆ తరువాత ఆమె జీవన శైలి మారింది. తన వ్యక్తిత్వాన్ని మెరుగు పరుచుకోవాలని నిర్ణయించుకుంది. ఇది అమితాబ్‌తో ఏర్పడిన అనుబంధం తీసుకువచ్చిన పరిణామం. ఏ ఆశయాలు ఆదర్శాలు లక్ష్యాలు లేకుండా జీవితాన్ని ఏ రోజుకారోజు మాత్రమే జీవిస్తూ వృత్తి గురించి పెద్దగా పట్టించుకోని స్వేచ్ఛాజీవి మాయం అయింది. మూడు భాషల్లో ప్రావీణ్యం సంపాదించింది. శరీరంలో కొవ్వు కరిగేలా వ్యాయామం చేసింది. రేఖ రూపమే కాక వ్యక్తిత్వం కూడా సంపూర్ణంగా రూపాంతరం చెందడం సినిమా కథ అనిపించే నిజ జీవిత సంచలన గాథ. ఒక సాదా సీదా అమ్మాయి సమ్మోహనమూర్తిగా దేశమంతా మెచ్చే సౌందర్యరాశిగా ఫ్యాషన్ అంశాలకు ప్రతీకగా, కాలగతిలో వయసు ఏ మాత్రం ప్రభావం చూపని అప్సరసలా తన పరివర్తన అనే ప్రక్రియను ఒక స్ఫూర్తిమంతమైన నిజ జీవిత గాథగా మలిచింది. తన మేకప్, నటనా శైలి మెరుగు పరుచుకుంది. దీనికంతటికీ కారణం అమితాబ్ అని ప్రస్తావించింది. దీనిపై అమితాబ్ ఎన్నడూ స్పందించలేదు.

ఒక శాశ్వతమైన ప్రేమ చూపించే బంధం కోసం ముఖేష్‌ను పెళ్ళి చేసుకుంది. వారం రోజుల హనీమూన్‌లోనే ఇద్దరి ప్రపంచాలు వేరు అనే చేదు నిజం తెలిసింది. ఇద్దరి దృక్కోణాలు వేరైనప్పుడు ఘర్షణలు పెరగడం సహజం. ఈ పెళ్ళి అవివేకంతో తీసుకున్న తొందరపాటు నిర్ణయం అని మూడు నెలల్లోనే తెలుసుకుంది. భర్త అంటే ఒక ఉన్నతమైన వ్యక్తిత్వం, దాంపత్యం అంటే స్వర్గతుల్యం అని భావించే రేఖకు అది మాత్రం లభించలేదు. కోరుకున్నది ఒకటి దొరికింది ఒకటి. ఇక్కడే రేఖ ఆలోచన చాలా క్లియర్‌గా ఉంది. "జరగని దాన్ని నమ్మి జీవితం గడిపేదాన్ని కాదు. భవిష్యత్తు లేని సంబంధాన్ని పొడిగించడం అర్థం లేని పని" అనేది ఆమె ఆలోచన.సినీరంగానికి చెందని మనిషిని పెళ్ళి చేసుకుని సాధారణమైన జీవితాన్ని సాగిస్తూ పిల్లలతో కలిసి ప్రశాంతంగా జీవించాలనుకున్న రేఖ. మనిషిని ఎంచుకోవడంలో మాత్రం అతి సాధారణమైన మహిళలా మిగిలిపోయింది. ఈ బంధం ఒక చేదు అనుభవంగా మిగిలింది. క్రూరమైన మీడియా వేట నుండి బయటపడడం చాలా సాధారణమైన విషయం కాదు. తన తల్లి అనుభవించిన అవమానాలు చూసి రేఖకు' మరో ఆడదాని 'పాత్ర పట్ల అసహ్యం కలగాలి. కానీ తన సినీ జీవితంలో అవే పాత్రలు ఎక్కువ చేసింది. ఒంటరితనం పట్ల ఆమెకు ఉన్న సానుభూతి అనుకోవచ్చు. తనని తాను మరొక ఆడదానిగా పేర్కొంటూ భార్య స్థానం ఎక్కువ అంటారు. ఎందుకంటే ఆమె పక్కన భర్త ఉంటాడు. కానీ మరొక ఆడది అంతకంటే వంద రెట్లు ఎక్కువ అని నేను చెప్తాను. భార్య ఉన్నా కూడా ఆమెను కోరుకుంటాడు పురుషుడు. ఇలా మాట్లాడేందుకు జంకలేదు ఎన్నడూ. రేఖ స్వేచ్ఛాప్రేమ, పెళ్లికి ముందు సెక్స్, పెళ్ళి కాకుండానే పిల్లలు వంటి వివాదాస్పద విషయాలపై మాట్లాడడానికి వెనకాడలేదు. అందరు మాట్లాడడానికి వెనకాడే విషయాలను గురించి బహిరంగంగా మాట్లాడగలదు. రేఖ పోరాట పటిమ గల నిత్య యోధురాలు. ఫీనిక్స్ లాగా పైకి లేస్తుంది మళ్లీ.జీవితంలో ఓడిపోయే పరిస్థితి వచ్చినా తన తల్లి పుష్పవల్లి, పినతల్లి సావిత్రిలా వ్యసనాలకు బానిస కాలేదు. అందుకే జీవితం ఆమె చేజారిపోలేదు. అమితాబ్ లెజెండ్ అయినప్పుడు తను ఆరాధకురాలిగా స్వీయ నియంత్రణలో రాజరికంగా ధీమాగా మిగిలింది.ఆమె సినిమాలకు ఆదరణ తగ్గిపోయాక తానే ముఖ్యాంశంగా స్వీయానురక్తిని ప్రదర్శించే ఫోటోషూట్స్ ప్రారంభించి తద్వారా తన ఉనికిని ఎవరూ మరిచిపోకుండా చేసింది. కెమెరా ఆమెను, ఆమె కెమెరాను ప్రేమిస్తుంది. కెమెరాతో ఆమెకున్న అనుబంధం సంపూర్ణం.ఆమె ఒక చిన్న నటిగా ప్రయాణం ప్రారంభించి తారగా కొనసాగి అసలు సిసలైన స్త్రీగా పరిణితి చెందింది. అంతిమంగా ఆమె ఒక 'దివా' అంటే అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఒక ప్రసిద్ధ మహిళగా మారినట్టుగా రచయిత్రి చెప్తుంది. అవును మరి ఆమె నిజంగా స్వయంసిద్ధ. తన జీవితాన్ని తన శక్తితో నభూతో నభవిష్యతిగా మలుచుకున్నది. దక్షిణాది తారలను వాణిజ్యపరంగా వినియోగించుకుంటునే వారిని కించపరిచేలా చులకనగా చూసే హిందీ పరిశ్రమకు రేఖ ఒక హెచ్చరిక. డెబ్భై ఏళ్ళ వయసులో ఇప్పటికీ ఆమె పేరు ప్రసార మాధ్యమాల్లో వినిపించడం మామూలు విషయం కాదు. తనకు తానే అమితాబ్ ద్వారా ప్రేరణ పొంది సంస్కరించుకున్నా అని చెప్తున్నప్పటికీ, ఇందులో గొప్పతనం ఆమెలోని సంకల్ప దీక్షదే అంటుంది రచయిత్రి. ప్రేరణ ఎవరి వల్ల పొందినా తమను తాము వినూత్నంగా రూపొందించుకోవడానికి చేసిన కృషి గొప్పది అంటుంది. నిజానికి చిత్ర పరిశ్రమలో అమితాబ్‌ను అనుసరించే వారు చాలా మంది ఉన్నారు. కానీ ఎంత మంది నిలదొక్కుకు న్నారు. ఎంత మంది రేఖలా సంపూర్ణ పరిణామం పొందగలిగారు. అందుకే ఈ గొప్పతనం కేవలం రేఖది మాత్రమే అని నమ్మిన శ్రీదేవి మురళీధర్ ఈ పుస్తక అనువాదానికి పూనుకున్నారు.పుస్తకంలో రేఖ నటించిన చిత్ర విశేషాలు వివరంగా రాశారు. ఇంత మంచి పుస్తకం అందమైన ముఖచిత్రంతో, మంచి పేపర్ క్వాలిటీతో చూడగానే చదవాలి అనిపించే విధంగా వంగూరి ఫౌండేషన్ ద్వారా ప్రచురించారు.

**- అనురాధ కోవెల**

# చేయూత అందేనా..!

## మంత్రి పొన్నం పర్యటనపై సిరిసిల్ల నేతన్నల కొండంత ఆశలు

- కష్టాల సుడిగుండంలో కాటన్, అనుబంధ పరిశ్రమలు
- ప్రభుత్వ ఆర్డర్ల కోసం పాలిస్టర్ నిర్వాహకుల ఎదురుచూపులు
- వర్కర్ టు ఓనర్ స్కీం పై స్పష్టత వస్తుందా !
- గుదిబండగా మారిన విద్యుత్ బకాయిలపై స్పష్టత ఇస్తారా!





*గత పాలకుల పర్యవేక్షణ లోపమో.. పరిస్థితుల ప్రభావ మో కానీ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎడతెగని సంక్షోభాల కాలాన్ని మోసింది. మరమగ్గాల నిర్వాహకులకు గత ప్రభుత్వం భారంగా మిగిల్చిపోయిన బతుకమ్మ చీరల బకాయిలే కాదు ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మోసే పరిస్థితిలో లేదు. అనేక సమస్యలు సమాధానం లేని ప్రశ్నలు ఇప్పుడు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమల్ని వెంటాడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలోని ఎంపీగా నాయకుడిగా సిరిసిల్ల పరిశ్రమపై అవగాహన కలిగిన మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్లలో నేడు పర్యటించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల పై 'జనంసాక్షి' ప్రత్యేక కథనం..*

**రాజన్న సిరిసిల్ల బ్యూరో ఆగస్టు 27 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రత్యేక స్థానం ఉంది. అత్యధిక మర మగ్గాలతో అనుబంధ పరిశ్రమలతో అనేకమందికి ఉపాధి కల్పించే పరిశ్రమ ప్రస్తుతం సంక్షేమంలో కూరుకుపోయింది. అత్యధికం గా పాలిస్టర్ ఉత్పత్తులపైనే ఆధారపడ్డ నేతన్నలకు కొంత కాలం బతుకమ్మ చీరల ఆర్డర్ ఊరటను కలిగించింది. కాటన్ పరిశ్రమపై గత ప్రభుత్వం చొరవ తీసుకోక పోవడంతో అద్దకం, సైజింగ్ పరిశ్రమలు పూర్తిగా కనుమరుగయ్యే దిశకు చేరుకు న్నాయి. స్వల్ప సంఖ్యలో మరమగ్గాలు మాత్రమే మిగిలాయి. పాలిస్టర్, కాటన్ మరమగ్గాలు సుమారు 40 వేలకు పైగా ఉన్న పరిస్థితి నుంచి ఇప్పుడు 25 నుంచి 30 వేల మధ్య మిగిలాయి. నేత పైనే పూర్తిగా ఆధారపడ్డ అనేక కుటుంబాలు చితికిపోయి ఇతర వృత్తుల వైపు వెళ్లిపోయిన పరిస్థితులు పరిశ్రమలో చోటుచేసుకు న్నాయి. సంక్షోభాల మధ్యనే పోతూ పోతూ గత ప్రభుత్వం సమస్యలను ప్రస్తుత ప్రభుత్వా నికి వదిలేసి పోయింది. సిరిసిల్ల నేతన్నలు ప్రస్తుత చేనేత జౌళి శాఖ మంత్రితోపాటు, సాక్షాత్తు సీఎం దృష్టికి పలు సందర్భా లలో ఇక్కడి పరిస్థితులను తీసుకువెళ్లారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నట్లు కనిపించినా వచ్చిన ఎన్నికల"కోడ్"లు సిరిసిల్ల నేతన్నల సమస్యలపై ప్రభు త్వం స్పష్టంగా ప్రకటన చేయలేక పోయిందని ఆవేదన నేతన్నల్లో మిగిలింది. బతుకమ్మ బకాయిలు కొంతమే రకు చెల్లించి ఊరట కలిగించినా ఇంకా బకాయిలు పూర్తిగా రావాల్సి ఉంది. ప్రభుత్వం పరిశ్రమను ఆదుకుంటుం దంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పదేపదే చెబుతూ వచ్చారు. కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి వస్త్ర పరిశ్రమపై సంపూర్ణ అవగాహన కలిగిన ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళుతుంది అంటూ చెబుతూ వస్తున్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని అన్ని అనుబంధ సంఘాలు జేఏసీగా ఏర్పడి రిలే దీక్షలు చేసిన క్రమంలో ప్రభుత్వం చేసిన విజ్ఞప్తితో దీక్ష విరమణ చేశాయి. దీక్షల విరమణ క్రమంలో తొలిసారిగా సిరిసిల్లలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు పర్యటించనున్నారు. పొన్నం పర్యటనపై సిరిసిల్ల నేతన్నల్లో భారీగా ఆశలు నెలకొన్నాయి. ఇప్పటికీ పూర్తిస్థాయిలో మరమగ్గాలు నడుస్తున్న పరిస్థితి లేదు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు అవసరమైన ఉత్పత్తులకు నూతన విధానంతో అందిస్తుంది అన్న ఆశతో నేతన్నలు ఎదురుచూస్తు న్నారు. పోతూ పోతూ గత ప్రభుత్వం విద్యుత్ సమస్యలపై అనేక తిరకాసులు పెట్టిపోయిందనే విమర్శలు ఉన్నాయి. నాలుగవ కేటగిరి నుంచి మూ డవ కేటగిరికి మార్చడంతో లక్షల నుంచి ఒక్కొక్క రికి కోటి రూపాయల పైన బకాయిలు పేరుకొని పోయాయి. 10 హెచ్పి ల వరకు గతంలో మాదిరిగా సబ్సిడీతో కూడిన విధంగా అమలు చేస్తా మని ప్రభుత్వం చెబుతున్న. పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర లోని భీవండి లో 15 రూపాయలకు పైగా విద్యుత్ ఖర్చవు తుంటే పరిశ్రమకు మాత్రం మూడున్నర రూపాయలకు యూనిట్ చొప్పున అక్కడి ప్రభుత్వం అందిస్తోంది. అది కూడా ప్రభుత్వం ఎలాంటి పరిమితి లేకుండా వసూలు చేస్తున్నాయి. విద్యుత్ బకాయిల భారం నుంచి ప్రభు త్వం ఊరట కలి గిస్తుందన్న ఆశాభావంతో ఉన్నాయి. మరోవైపు గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన వర్కర్ టు ఓనర్ స్కీం పై 9 నెలలు గడిచిన ఎలాంటి స్పష్టత రాలేదు. పొన్నం పర్యటనతో సానుకూలమైన ప్రకటన వస్తుందేమో అన్న ఆశా భావంతో కార్మికులు ఎదురుచూస్తున్నారు. మన వైపు కాటన్ రంగం పైన ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు కాటన్ మరమగ్గాల, అద్దకం, సైజింగ్ పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ పై స్పష్టత వస్తుందన్న ఎదురుచూపుతో ఉన్నాయి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ పర్యటనలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వరాలు కురిపిస్తారా.. లేదో వేచి చూడాలి.



## కవిత బెయిల్ మంజూరుపై బిఆర్ఎస్ నేతల సంబరాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనంసాక్షి).** ఎమ్మెల్సీ కవితకు మంగళవారం బెయిల్ రావడంతో పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బాణసంచ పేల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరిపారు. టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఈడి ఎమ్మెల్సీ కవితపై పెట్టిన కేసులు ఆరోపణ లుగా మాత్రమే మిగిలి పోయాయన్నారు. ఇప్పటికైనా కవిత పై పెట్టిన కేసుల్లో న్యాయమే గెలుస్తుందన్నారు. కౌన్సిలర్లు విజయ్, రాంచందర్, మహేష్, పట్టణ బిఆర్ఎస్ నాయకులు సలీం శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం, పాషా తో పాటు పలువురు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశానికి సభ్యత్వ నమోదు ఇంచార్జీగా కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులకు దగ్గరయ్యేందుకు ప్రయ త్నాలు మొదలుపెట్టింది .75 లక్షల మంది దళితులను మెంబ ర్షిప్ చేయించాలని నిర్ణ యం తీసుకోంది.బీజేపీ ఎస్సీ మోర్చా నేతృత్వంలో దేశవ్యా ప్తంగా పార్టీ కార్యాచరణ చేస్తోంది.ఢిల్లీలో నిర్వహించిన జాతీయ మోర్చా మెంబెర్‌షిప్ కార్యశాలలో వివిధ రాష్ట్రాలకు ఇంచార్జీల నియామకం జరిగింది. తెలం గాణకు చెందిన ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్‌కు 5 రాష్ట్రాలకు ఇంచార్జ్‌గా నియమిం చారు.తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు మోర్చా సభ్యత్వ ఇంచార్జీగా జాతీయ స్థాయిలోనూ సహ సమన్వయ బాధ్యత అప్పగించింది. గత10 ఏళ్లలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎస్సీ సామాజిక వర్గాలకు అభ్యున్నతికి చేపట్టిన కార్యక్రమాలను మారుమూల ప్రాంతాల్లో ప్రచారం చేయాలని బీజేపీ అధిష్టానం జారీ చేసింది.అదే విదంగా బీజేపీ పార్టీ దేశంలో సిద్ధాంత నిబద్ధతతో పనిచేస్తున్న విషయాన్ని మేధావులు, దళితులు, యువతీయువకులతో చర్చించాలని పార్టీ ఆదేశించిందని ఎస్.కుమార్ తెలిపారు.

## బీజేపీలో చేరుతున్నా

బీజేపీలో చేరుతారా..? అనే సందిగ్దానికి తెరపడింది. తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 30న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. చంపాయ్ సోరెన్ ఇప్పుడు స్వయంగా ధ్రువీకరించారు. ఈ నెల 18న నేను ఢిల్లీకి వచ్చినప్పుడే నా స్థానం ఏమిటో స్పష్టం చేశాను. వాస్తవానికి ముందుగా నేను రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావించాను. కానీ ప్రజలలో నాకున్న మద్దతు చూసి నిర్ణయం మార్చుకున్నా. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నా' అని చంపాయ్ సోరెన్ చెప్పారు. ఈ నెల 30న మీరు బీజేపీలో చేరతారని వార్తలు వినిపిస్తున్నాయి, వాస్తవమేనా అన్న మీడియా ప్రశ్నకు చంపాయ్ సోరెన్ అవునని సమాధానం ఇచ్చారు. కాగా, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భూకుంభకోణం కేసులో అరెస్ట్ కావడంతో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్‌ను సీఎంగా నియమించారు. అయితే గత నెలలో ఆ కేసులో హేమంత్ సోరెన్‌కు బెయిల్ లభించడంతో జైలు నుంచి విడుద లయ్యారు. అనంతరం చంపాయ్ సోరెన్‌తో రాజీనామా చేయించి సీఎం పదవి చేపట్టారు. దాంతో తన నుంచి అవమానకరంగా సీఎం పదవి లాక్కున్నారని చంపాయ్ సోరెన్ మనస్తాపం చెందారు. ఈ నేపథ్యంలో తదనంతర పరిణామాలు చోటుచేసుకున్నాయి.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి :సీపీ ఎం.శ్రీనివాస్**




**గోదావరిఖని, జనంసాక్షి :** మతసామరస్యం..సోదర భా వంతో పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రామ గుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్‌లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబీ పండుగల దృష్ట్యా శాంతి సం క్షేమ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా సిపి మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రశాంత వాతావ రణంలో శాంతియుతంగా జరుపుకోవాలనిఅన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నా రు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4253లో మంచిర్యాల జోన్ పరిధిలో-1981, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2272 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్‌లైన్ చేయడం విగ్రహాలకు జి యో ట్యాగింగ్ చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాం టి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిరంతర నిఘా ఉంటుం దని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. 24/7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పని సరిగా ఉండాలన్నారు.పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తామని,బ్లూ క్లోట్స్, పెట్రోకార్ వారు చెక్ చేయడం జరుగుతుంది పేర్కొన్నారు.తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు చేస్తే చర్యలు తీసుకుంటాం పెద్దపల్లి డిసిపి చేతన,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, అడిషనల్ డీసీపీ రాజు, ఏసిపిలు రాఘవేంద్రరావు, రమేష్, కృష్ణ, ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, మల్లారెడ్డి, నరసింహులు, వెంకటస్వామి,ప్రతాప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిఐలు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.



# ఒక్క "దోమ" జీవితాన్నే మార్చేస్తుంది..!

## విష జ్వరాలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు

**బోనకల్, ఆగస్టు 27 (జనంసాక్షి):** మారిన వాతావరణం, భారీ వర్షాలు, పారిశుధ్య లోపం వెరసి బోనకల్ మండల వ్యాప్తంగా విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా దోమలు కుడుతుండడంతో చిన్నారులు, వృద్ధులకు విషజ్వరాలు వస్తున్నాయి. ఇంతకు ముందు జ్వరమంటే తేలికగా తీసిపారేసే ప్రజలు డెంగ్యూ కారణంగా బెంబలెత్తిపోతున్నారు. దోమ సాధారణంగా ఎక్కడపడితే అక్కడ కనిపించే కీటకం. అది మనుషుల రక్తం తాగి బతుకుతుంది. అయితే అలా అది రక్తం పీల్చేప్పుడు మన శరీరంలోకి కొన్ని క్రిములను కూడా విడుదల చేస్తుంది. ఆ క్రిముల వల్ల ఎన్నో వ్యాధులు వస్తాయి. ప్రతి సంవత్సరం దాదాపు కొన్ని మిలియన్ల మంది ప్రజలు దోమల వల్ల కలిగే అనారోగ్యాలకు గురవుతున్నారు, దీని ఫలితంగా ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో డెంగ్యూ కారక దోమల నుండి డెంగ్యూ వ్యాధి విపరీతంగా వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ ఏయిడిస్ ఈజిప్టి జాతి దోమద్వారా రోగగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు సంక్రమించును. ఈ దోమను టైగర్ దోమ అనికూడా అంటారు. ఈ దోమలు సాధారణంగా పగటి పూటనే కుట్టును. ఈ దోమలు కుట్టిన తర్వాత 5 నుండి 8 రోజులలో వ్యాధి లక్షణాలు కన్పించును. వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి భయపడాల్సిన పనిలేదని వైద్యులు సూచిస్తున్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా వైరల్ ఫీవర్స్ దాడి చేస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో జలుబు, జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తుంటాయని సరైన జాగ్రత్తలు పాటిస్తే వైరల్ ఫీవర్ రాకుండా ఉండగలమని చెబుతున్నారు. జలుబు, దగ్గు జ్వరంతో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతందని వైద్యులు చెబుతున్నారు. ఇటు పిల్లల తల్లిదండ్రులు సైతం పిల్లలకు వస్తున్న జ్వరాలతో ఆందోళన చెందుతున్నారు. బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది ,అంగన్వాడీలు, ఆశా లు , ఐకెపి సిబ్బంది తదితరులు టీమ్ గా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. నీటి నిల్వలు లేకుండా చూడడం, ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత గా గుర్తెరిగి ఎవరికివారు స్వయంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు కోరుతున్నారు. నీరు నిల్వను, పనికిరాని కూలర్లను, టైర్లు, పాత్రలు, డ్రమ్ములు, పూలకుండీలు ఇతరత్రా కనీస అవసరాలకు ఉంచుకొని పనికిరాని వాటిని తీసివేయవలెను, ఇండ్లలోని, వెలుపల నీటి నిల్వలను పాలపారబోయవలెను. నీటి ట్యాంకునకు మూతలుంచవలెను. నీటి నిల్వలు గల వాటిని వారానికి ఒకసారి ఖాళీ చేయించుచూ వారంలో ఒక రోజు డ్రైడే విధానము తప్పక పాటించాలని అధికారులు కోరుతున్నారు.

# సమీకృత గురుకుల విద్యాలయానికి స్థల పరిశీలన

## స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

**బోనకల్ , ఆగస్టు 27 (జనంసాక్షి):** బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో 401 సర్వే నెంబర్లో గల 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం స్థానిక తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ,అధికారులతో కలిసి పరిశీలించారు. సమీకృత గురుకుల విద్యాలయాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలన్నీ ఒకే చోట నిర్మించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో సుమారు 20 ఎకరాల్లో ఎడ్యుకేషనల్ హబ్‌లు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. దీనిలో భాగంగా మధిర నియోజకవర్గం లో స్థలాలను పరిశీలిస్తున్నారు. ప్రతీ నియోజకవర్గం లో సుమారు 20 ఎకరాల్లో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గ కేంద్రంలో 20 ఎకరాలు ఒకే చోట లేనట్లయితే అదే సెగ్మెంట్‌లోని మరో పట్టణం లేదా మండల కేంద్రంలో కట్టాలని భావిస్తోంది. ఇప్పటికే 20 ఎకరాలకు పైగా విస్తీర్ణమున్న గురుకులాల్లో మిగతా భవనాలు కూడా నిర్మించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ యొక్క స్థలాల పరిశీలనతో మధిర ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతోనే శరవేగంగా స్థలాల పరిశీలన జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఆర్ అండ్ బి డీఈ శంకర్రావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి లక్ష్మణ్ , సర్వేయ ర్ కృష్ణ రికార్డ్ అసిస్టెంట్ మైసూర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలందరూ బాగుండాలి అని స్వామిని వేడుకున్నా

## లక్ష్మీ నరసింహుడిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది

## గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

**భువనగిరి, ఆగస్టు 27 (జనంసాక్షి):** ప్రజలందరూ బాగుండాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానంతరం మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని మర్చిపోలేని అనుభూతి పొందానని మళ్ళీ ఒకసారి దర్శనానికి వస్తానని అన్నారు. ఉదయం రాష్ట్ర గవర్నర్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, రాష్ట్ర దేవాదాయశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల కమీషనర్ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు. ఆయన వెంట గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జాయింట్ సెక్రటరీ జె.భవానీ శంకర్, ఉన్నతాధికారులు ఉన్నారు. తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారాధన చేసి మొక్కు టెంకాయ సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా గవర్నర్ ఆలయంలోనికి ప్రవేశించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం గవర్నర్ కు మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖ కమిషనర్ గవర్నర్ ను శాలువాతో సత్కరించారు. కార్యనిర్వహణ అధికారి స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహ్మామూర్తి స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు. అనంతరం దేవాలయం బయట ఉన్న మీడియాతో రాష్ట్ర గవర్నర్ మాట్లాడారు. తాను యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ్మాస్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మర్చిపోలేని అనుభూతి పొందానని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మళ్లీ ఒకసారి స్వామి వారి దర్శనానికి వస్తానని అన్నారు.



# ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

## మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలు,గంజాయి నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

**నల్గొండటౌన్, ఆగష్టు 27(జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయ మూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలి అన్నారు. కమ్మునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేషనల్, స్టేట్ హైవే లో ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను పరిశీలించి ప్రమాదాల గల కారణాలను తెలుకొని వాటి నియంత్రణకు కావలసిన ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రతి గ్రామాలలో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమావళి పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రమా దాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి రాములు నాయక్,యస్.బి డియస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డియస్పి గిరిబాబు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ ,సి.ఐ లు, యస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు

## ఆగస్టు 29 న జాబ్ లకు ఇంటర్వ్యూలు

**యాదాద్రి భువనగి ,ఆగస్టు 27 (జనంసాక్షి)** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పి సాహితి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 29, 2024 గురువారం ఉదయం 11:00 గంటలకు, జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, రూమ్ నెంబర్ ఎఫ్ 8, మొదటి అంతస్థు, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము, న్యూ కలక్టరేట్, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో ముత్థూట్ మైక్రోఫిన్ కంపెనీ వారు పాల్గొనగా 35 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిలేషన్ ఆఫీసర్ ఉద్యోగానికి గాను 30 ఖాళీలు ఉండగా ఇంటర్/డిగ్రీ అర్హతతో రూ 16,000/- నుంచి రూ 22,000/- వేతనం ఉంటుందన్నారు.
బ్రాంచ్ రిలేషన్ మేనేజర్ ఖాళీలు రెండు ఉండగా డిగ్రీ ఉత్తీర్ణతతో మరియు సంబంధిత అనుభవం కలిగి ఉండాలని వేతనం రూ 22,000/- నుంచిరూ 30,000/- ఉంటుందని తెలిపారు.
స్త్రీ పురుషులు ఎవరైనా అర్హులని తెలిపారు.
భువనగిరి, జనగామా, గజ్వేల్, సిద్ధిపేట్, రామాయంపేట, హుజూరాబాద్, భూపాల్ పల్లి, పరకాల్ బ్రాంచీలలో ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హత, ఆసక్తి గల యాదాద్రి-భువనగిరి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా లేదా రెస్యూమ్ తో పాటు, విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, హాజరు కావాలన్నారు. జిల్లాలో తేది ఆగస్టు 29న 2024 ఉదయం 11:00 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె అట్టి ప్రకటనలో కోరారు.

# సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి డాక్టర్ లక్ష్మణ్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనంసాక్షి):** జిల్లాలో సభ్యత్వ నమోదు కార్య క్రమానికి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు పాశం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట భవన్ లో పాశం భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యుల డాక్టర్ లక్ష్మణ్ దశా దిశా నిర్దేశించి మాట్లాడారు. విశిష్ఠ అతిధిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం రీజియన్ లోని ఖమ్మం డిపో, మధిర డిపో, సత్తుపల్లి డిపో, ఇల్లందు డిపో, కొత్తగూడెం డిపో, భద్రాచలం డిపో, మణుగూరు డిపో ల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం తెల్లవారుజాము నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నాయకులు పాటి. అప్పారావు, తిమ్మినేని రామారావు, కందుల భాస్కర్‌రావు, పిల్లి రమేష్, నాగరాజు, బాలశౌర్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2013 ఆర్పీఎస్ బాండ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2017 వేతన సవరణకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని, అలవెన్సులను తక్షణమే సవరించాలని, 2021 వేతన సవరణ అమలు చేయాలని, డి ఏ ల బకాయిలు చెల్లించాలని, ఆర్టీసీ లో వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను అనుమతించాలని కోరారు. మహాలక్ష్మి స్కీం వల్ల జరిగే అనర్థాలకు కండక్టర్ ను బాధ్యున్ని చేయడం మానుకొని సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, చనిపోయిన మరియు మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, కొత్త నియమాకాలు చేపట్టాలని, గత పది సంవత్సరాల నుండి పెరి గుపోయిన వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో నందు జేఏసీ నాయకులు పిల్లి రమేష్ ఏల్ఆర్కే రావు, బేతం పూడి బుచ్చిబాబు, దేశ బోయిన జగన్నాథం, సత్తుపల్లి డిపో జేఏసీ నాయకులు రాం బాబు, బాలరావు,బాలశౌరి, నాగరాజు మధిర డిపో జేఏసీ నాయకులు అరుణకుమారి, ఎం.రామచంద్రరావు, నాగుల్ మీరా, ఇల్లందు డిపో జేఏసీ నాయకులు ఎన్. ఠాగూర్,అక్కమ్మ,ఆర్.పి.రెడ్డి కొత్తగూడెం డిపో జెఏసి నాయకులు ఆర్.ఎస్.సింగ్,కే నాగభూషణరావు,జి.రమేష్ బాబు ప్రసాద్, భద్రాచలం డిపో జేఏసీ నాయకులు సుందరం, తిరుమలయ్య, మణుగూరు డిపో జేఏసీ నాయకులు పవన్ కుమార్, కే.ఎస్. కుమార్ పాల్గొన్నారు.



- నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం..
- రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు..
- జర్నలిస్టుల సమస్యలు త్వరలో పరిష్కారం..
- గతంలో కొందరు అక్రిడేషన్ కార్డులు అమ్ముకున్నారు..
- అక్రిడేషన్ కార్డుకు హెల్త్ కార్డులకు సంబంధం లేదు..
- జర్నలిస్టులకు, పత్రికలకు స్పష్టమైన విధానం తెస్తాం..
- రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టీకరణ..

# వార్తలు రాసే వాడే జర్నలిస్ట్..



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 27, (జనంసాక్షి) :** వార్తలు రాసే వాడే నిజమైన జర్నలిస్టు అని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. వార్తలు రాయకుండా అక్రిడేషన్ కార్డులు కొనుగోలు చేసిన వారు జర్నలిస్టులు ఎలా అవుతారన్నారు. అక్రిడేషన్ కార్డులు ఉన్నా, లేకున్నా వార్తలు రాసే జర్నలిస్టులంతా సమానమేనని వివరించారు. త్వరలో జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులు ఆయనకు పూలబొకే తో స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ సమస్యలున్న మాట వాస్తవమన్నారు. గతంలో ఏ ప్రభుత్వము జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించారని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులతో కమిటీని ఏర్పాటు చేసి చిన్న పెద్ద పత్రికల మధ్య ఉన్న సమస్యలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయబోతున్నట్లు తెలిపారు. తదుపరి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల వంటి వాటిపైన స్పష్టతను ఇవ్వబోతున్నట్లు వివరించారు. గతంలో కొందరు వార్తలు రాయకుండానే జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని అన్నారు. మరి కొందరు డబ్బులు పెట్టి అక్రిడేషన్ కార్డులను కొనుగోలు చేసిన సంఘటనలు రాష్ట్రంలో చాలా ఉన్నాయని తెలిపారు. అందుకే నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా త్వరలో ఒక కమిటీని నియమించి సమస్యలన్నింటిని కొలిక్కి తెస్తామని స్పష్టం చేశారు. ఇకముందు జర్నలిస్టుల అక్రిడేషన్లు, చిన్న పెద్ద పత్రికల మధ్య తేడాలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పత్రికల సర్కులేషన్ బట్టి అక్రిడేషన్ కార్డుల సంఖ్య పెరుగుతుందే తప్ప అన్ని పత్రికలు, జర్నలిస్టులు అంతా సమాన మేనని వివరించారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు పనిచేస్తున్నట్లు తెలిపారు. అక్రిడేషన్ కార్డులకు, హెల్త్ కార్డులకు, ఇంటి స్థలాలకు సంబంధం లేదని వివరించారు. గత ప్రభుత్వం 700 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకంలో బకాయిలు పెట్టినందున ప్రైవేటు ఆస్పత్రులు జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో వారి బకాయిలు చెల్లిస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగార్థులకు ఆపిల్ ఆఫర్..

- ఏడు నెలల్లో ఆరు లక్షల కొలువులు

**హైదరాబాద్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** కరోనా మహమ్మారి తర్వాత గ్లోబల్ కార్పొరేట్ సంస్థలు.. చైనాలో తమ వస్తువుల తయారీని తగ్గించేస్తున్నాయి. అందులో గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ కూడా చేరింది. చైనాలో ఐ-ఫోన్లు, ఇతర ఆపిల్ ఉత్పత్తి తగ్గించాలని ఆపిల్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో తమ ఆపరేషన్స్ విస్తరించడం ద్వారా వచ్చే మార్చి నెలాఖరు నాటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆరు లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఆపిల్ సంకేతాలిచ్చింది. వాటిలో రెండు లక్షల పత్యక్ష ఉద్యోగాలు ఉంటాయి. అందులోనూ మహిళా ఉద్యోగుల వాటా 70 శాతం ఉంటుంది. ఇప్పటికే భారత్‌లో ఆపిల్ ఐ-ఫోన్ల తయారీ సంస్థలు - ఫాక్స్ కాన్, విస్ట్రన్ (ప్రస్తుతం టాటా ఎలక్ట్రానిక్స్), పెగాట్రాన్ కలిసి 80,872 ఉద్యోగాలు కల్పించాయి. టాటా గ్రూప్, సాల్ కాంప్, మదర్సన్, ఫాక్స్ లింక్ (తమిళనాడు), సన్



ఉడా (ఉత్తరప్రదేశ్), ఏటీఎల్ (హర్యానా), జాబిల్ (మహారాష్ట్ర) సంయుక్తంగా సుమారు 84 వేల ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తాయని ఆపిల్, దాని సప్లయర్లు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో తెలిపాయి. ఇటీవలి కాలంలో భారీగా బ్లూ కాలర్స్ ఉద్యోగాలు కల్పించిన ఏకైక సంస్థగా ఆపిల్ నిలిచింది. ప్రత్యేకించి మహిళలు, టెక్నాలజీ రంగంలో కొత్తగా వచ్చే వారికి ఆపిల్, దాని ఐ-ఫోన్ల తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

2020లో కేంద్రం ప్రకటించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద ఆపిల్, దాని ఐ-ఫోన్ల తయారీ సంస్థలు 1.65 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయని ఓ కేంద్ర ప్రభుత్వ అధికారి తెలిపారు. తమిళనాడులోని హొసూర్ లోని టాటా గ్రూప్ అనుబంధ విస్ట్రన్ సుమారు 50 వేల మంది ఓవర్ టైం ఉద్యోగులను నియమించుకోవాలని ప్లాన్ చేసుకుంది. అక్టోబర్ నుంచి ఐ-ఫోన్ల తయారీ ప్రారంభం అవుతుంది.

# విపణి

## పెరిగిన ముడి చమురు ధర..




- స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

**ముంబై, ఆగస్టు 27 (జనంసాక్షి) :** స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 13 పాయింట్లు పెరిగి 81711 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 7 పాయింట్లు వృద్ధి చెంది 25017 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ 30 ఇండెక్స్ లో బజాజ్ ఫిన్ సర్వ్, మారుతి, ఎల్అండ్ టీ, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, యాక్సిస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతి ఎయిర్ టెల్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా లాభాల్లో ముగిశాయి. ఎస్బీఐఎన్, అదానీ పోర్ట్స్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఎంఅండ్ఎం, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్, పవర్ గ్రిడ్, టెక్ మహీంద్రా, హెచ్ సీఎల్ టెక్, ఐటీసీ, టాటా మోటార్స్, ఎన్టీపీసీ, టైటాన్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ నష్టాల్లో ముగిశాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50లో ఇన్ఫోసిస్, ఎల్అండ్ టీ, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతి, బజాజ్ ఫిన్ సర్వ్ ప్రధానంగా లాభాల్లో ఉండగా.. రిలయన్స్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ నష్టాల్లో ఉన్నాయి.

ముడి చమురు ధరలు పెరగడంతో చేయడంతో భారత రూపాయి ఈ రోజు క్షీణించింది. అయితే, సానుకూల దేశీయ మార్కెట్లు ప్రతికూలతను తగ్గించాయి. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్(సీడీఎస్ఎల్) మార్కెట్ రెగ్యులేటర్ ఆదేశాలను ఉల్లంఘించిన ఆరోపణలను పరిష్కరించేందుకు రూ.1.3 కోట్లు చెల్లించింది. ప్రీమియర్ ఎనర్జీస్ యొక్క రూ. 2,830-కోట్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ఆగస్టు 27 మధ్యాహ్నం నాటికి పూర్తిగా సబ్స్క్రైబ్ అయింది. ఆఫర్ పరిమాణం 4.46 కోట్ల ఈక్విటీ షేర్లకు పెట్టుబడిదారులు 4.57 కోట్ల ఈక్విటీ షేర్లను బిడ్ వేశారు.

టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్ప్ లిమిటెడ్ అధిక వాల్యూమ్‌ల మధ్య 17 శాతానికి పైగా ఎగబాకింది. ఒక షేరు గరిష్టంగా రూ.7,315ను తాకింది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఈ స్టాక్ దాదాపు 69 శాతం పెరిగింది. టాటా ఈఎల్ఎక్స్ఎస్ఐ షేర్లు ఆగస్టు 27న ట్రేడింగ్‌లో 15 శాతం పెరిగాయి. దీంతో స్టాక్ దాని అప్‌వర్డ్ ట్రెండ్‌ను నాల్గవ వరుస సెషన్‌కు విస్తరించడమే కాకుండా, కేవలం రెండు రోజుల్లో 22 శాతానికి పైగా లాభపడింది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 452 | ₹ 54 |
| వరంగల్ | ₹ 452 | ₹54 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

హైదరాబాద్

₹73,030 (24 క్యారెట్లు) | ₹ 66,940 (22 క్యారెట్లు)

చెన్నై

₹66,940 (22 క్యారెట్లు) | ₹ 73,030 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹ 93,500

## భారీగా పెరిగిన జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు

**ముంబై, ఆగస్టు 27 (జనంసాక్షి) :** జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు మంగళవారం 15 శాతం వరకు పెరిగాయి. చివరికి 11 శాతం పెరిగి 150.90 వద్ద స్థిరపడింది.విలీనం రద్దుకు సంబంధించి సోనీతో అన్ని వివాదాలను పరిష్కరించుకోవడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు జీ తెలపడంతో స్టాక్ లో ర్యాలీ కనిపించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో, జీ స్టాక్ రూ.154.9కి ఇంట్రాడే గరిష్ఠ స్థాయికి చేరుకుంది. సెటిల్‌మెంట్‌లో భాగంగా, సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌లో జరుగుతున్న ఆర్బిట్రేషన్‌లో పరస్పరం ఫిర్యాదులను ఉపసంహరించుకోవడానికి అంగీకరించాయి.




ఈ సంవత్సరం జనవరిలో సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా(ఎస్‌పీఎన్ఐ) జీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రతిపాదిత 10 బిలియన్ల డాలర్ల విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకున్న సంగతి తెలిసిందే. జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీన ఒప్పందం నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా సోనీ 90 మిలియన్ డాలర్లు రద్దు రుసుమును కూడా కోరింది.ఆగస్టు 27న విడుదల చేసిన వారి ప్రకటనలో, సెటిల్‌మెంట్ నిబంధనల ప్రకారం, ఏ పక్షాలకూ మరొకరికి ఎటువంటి బకాయి లేదా కొనసాగుతున్న బాధ్యతలు లేదా బాధ్యతలు ఉండవని రెండు కంపెనీలు పేర్కొన్నాయి.

రెండు సంస్థల ప్రకటన ప్రకారం ఈ పరిష్కారం కంపెనీల మధ్య పరస్పర అవగాహనతో జరిగింది. జీ, సోనీల మధ్య మెగా-విలీనం ఈ సంవత్సరం జనవరి 22న రద్దు చేసుకున్నారు. విలీన సంస్థకు ఎవరు నాయకత్వం వహిస్తారనే దానిపై ఏకాభిప్రాయం లేకపోవడంతో 10 బిలియన్ డాలర్ల డీల్ రద్దు అయింది. జీ ఎండీ, సీఈఓ పునీత్ గోయెంకా గతంలో విలీనమైన కంపెనీకి నాయకత్వం వహించడానికి అభ్యర్థిగా అంగీకరించారు. అయితే గోయెంకా సెబీ విచారణ ఎదుర్కొవడంతో సోనీ ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించింది.


సెప్టెంబరు 2021లో జీ డైరెక్టర్ల బోర్డు నుండి విలీన ఒప్పందానికి సూత్రప్రాయ ఆమోదం లభించింది. అయితే జీకి బ్యాంక్ అప్పులపై బ్యాంక్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఆశ్రయించింది. ఆ తర్వాత విలీనానికి సంబంధించి పలు సమస్యలు ఎదురయ్యాయి. దీంతో సోనీ విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. దీనిపై జీ అభ్యంతరం వ్యక్తం చేసింది.

# జాతీయం అంతర్జాతీయం

## అమెరికా ఎన్నికల్లో ఇవే ప్రధానాంశాలు

- ఆ ఏడు రాష్ట్రాలే కీలకం!

**వాషింగ్టన్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** వచ్చే నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సుమారు 24 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే, ఏడు కీలక రాష్ట్రాల్లోని కొద్ది మంది ఓటర్లు దేశాధ్యక్షుడి ఎన్నికల్లో కీలకం కానున్నారని తెలుస్తున్నది. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్నారు. వీరిద్దరిలో తదుపరి అధ్యక్షుడి ఎన్నికల్లో అరిజోవా, జార్జియా, మిషిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాల ఓటర్లు కీలకంగా మారారు. ఇరువురి ఎన్నిక ప్రచారం పతాక స్థాయికి చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఈ ఏడు రాష్ట్రాల్లో ఇంకా తటస్థంగా ఉన్న ఓటర్ల మనస్సులు చూరగొనడంపైనే ఇరువురు నేతలు ఫోకస్ చేశారని తెలుస్తున్నది. 2020 అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన అరిజోవా మరోమారు ప్రధాన భూమిక పోషిస్తుంది. సంప్రదాయంగా రిపబ్లికన్ పార్టీకి పట్టుగొమ్మలుగా ఉన్న అరిజోవా రాష్ట్ర ఓటర్లు గత ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి ఓటేశారు. 1990 నుంచి అరిజోవా ఓటర్లు డెమోక్రటిక్ పార్టీకి మద్దతు తెలుపడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో 2024 అధ్యక్ష ఎన్నికల్లోనూ అరిజోవా కీలకం కానున్నది.



మెక్సికోతో సుదీర్ఘ సరిహద్దు గల అరిజోవాలో ఇమ్మిగ్రేషన్ ప్రధాన అంశంగా ఉంది. తనను గెలిపిస్తే భారీ స్థాయిలో అక్రమ వలసదారులను వారి స్వదేశానికి పంపించడానికి ఆపరేషన్ చేపడతానని ట్రంప్ హామీ ఇస్తున్నారు. జో బైడెన్ హయాంలో సరిహద్దు సంక్షోభం పరిష్కారంలో కీలకంగా పని చేసిన కమలా హారిస్ పై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. అరిజోవాలో మరో వివాదాస్పద సమస్య అబార్షన్లు. రిపబ్లికన్లు తమకు అధికారం ఇస్తే 160 ఏండ్ల నాటి నిషేధం అమల్లోకి తెస్తామని హామీ ఇస్తున్నారు. 2022లో అబార్షన్ కు గల రాజ్యాంగ హక్కును యూఎస్ సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. ఇక జార్జియాలో ఆఫ్రికన్ అమెరికన్ పౌరులు భారీగా ఉన్నారు. 2020 ఎన్నికల్లో జో బైడెన్ విజయంలో కీలకంగా వ్యవహరించారు. గత రెండు ఎన్నికల్లో అధ్యక్షుడి ఎన్నికలో కీలకంగా మారిన మరో రాష్ట్రం మిషిగాన్. ఇజ్రాయెల్ కు బైడెన్ మద్దతు తెలుపడంపై జాతీయ స్థాయిలో విమర్శలు ఎదురవుతున్నాయి. మిషిగాన్ రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు అరబ్ అమెరికన్లే. భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించినా, ఆర్థిక వృద్ధిరేటు నెవడా రాష్ట్ర ఓటర్లను ప్రభావితం చేసే అంశంగా ఉంది. పన్నులు తగ్గిస్తానని, నియంత్రణలు తగ్గిస్తామని ట్రంప్ హామీ ఇస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ పై హత్యాయత్నం నార్త్ కరోలినా ఓటర్లను ఆలోచింప చేస్తున్నది. భారీగా ద్రవ్యోల్బణం పెరగడం పెన్సిల్వేనియా ఓటర్లను ఆలోచింప చేస్తున్నది. 2016,2020 ఎన్నికల్లో కీలకంగా ఉన్న విస్కాన్సిన్ రాష్ట్రం నుంచి గ్రీన్ పార్టీ పోటీలో ఉండటం డెమోక్రటిక్ పార్టీని ఆందోళనకు గురి చేస్తున్నది.

## స్వీడన్‌ను వీడుతున్న భారతీయులు

**స్వీడన్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** ఐరోపాలో స్థిరపడాలనుకునే భారతీయులకు ఆకర్షణీయంగా కనిపించే స్వీడన్ దేశం పట్ల క్రమంగా ఆసక్తి తగ్గిపోతున్నది. వీలైతే స్వీడన్ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రవాస భారతీయులు ప్రయత్నిస్తున్నారు. 'స్టాటిస్టిక్స్ స్వీడన్' లెక్కలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2024 జనవరి నుంచి జూన్ మధ్యకాలంలో స్వీడన్‌కు వచ్చిన భారతీయుల కంటే, ఈ దేశాన్ని వీడిన భారతీయుల సంఖ్యనే ఎక్కువగా ఉంది. ఈ ఆరు నెలల కాలంలో 2,837 మంది భారత్‌లో జన్మించిన వారు స్వీడన్‌ను విడిచిపెట్టి వెళ్లారు. గత ఏడాది ఇదే కాలంలో పోలిస్తే ఇది 171% ఎక్కువ. భారతీయులు స్వీడన్‌ను విడిచి పెట్టడానికి ఖర్చులు రోజురోజుకూ పెరుగుతూ ఉండటం, అందుబాటు ధరల్లో ఇండ్లు లభించక పోవడం వంటివే ప్రధాన కారణాలు. పైగా ఇటీవల స్వీడన్‌కు చెందిన పలు కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించాయి. ఆ తర్వాత కొత్త ఉద్యోగాలు వెతుక్కోవడం కష్టంగా మారడంతో కొందరు స్వీడన్‌ను వీడుతున్నట్టు తెలుస్తున్నది. ఇక, వర్క్ పర్మిట్ల విషయంలో ఇటీవల స్వీడన్ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేయడం, జీవిత భాగస్వాములకు ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారడం కూడా చాలామంది దేశం వీడటానికి కారణాలుగా తెలుస్తున్నాయి.

## చంద్రుడిపై మట్టితో మంచినీరు!

- చైనా శాస్త్రవేత్తల సరికొత్త ప్రయోగం



**బీజింగ్, ఆగస్టు 26 (జనంసాక్షి) :** చంద్రుడిని మానవులకు నివాసయోగ్యంగా మార్చే దిశగా చైనాకు చెందిన శాస్త్రవేత్తలు సరికొత్త ప్రయోగం చేపట్టారు. మానవ మనుగడకు కీలకమైన నీటి వనరులను సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్(సీఏఎస్)లోని నింగ్‌బో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియల్స్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్‌కు చెందిన శాస్త్రవేత్తలు చంద్రుడి ఉపరితలం నుంచి సేకరించిన మట్టి నుంచి నీటిని వెలికితీశారు. చాంగ్ ఈ-5 మిషన్‌లో భాగంగా చంద్రుడి ఉపరితలం నుంచి తెచ్చిన మట్టిని 1,200 కెల్విన్‌కు పైగా వేడి చేసి, ప్రత్యేకమైన ప్రక్రియ ద్వారా నీటిని తీసినట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. ఒక టన్ను మట్టితో దాదాపు 500 లీటర్ల తాగు నీటిని తయారుచేయవచ్చని వీరు పేర్కొన్నారు. చంద్రుడిపై మట్టి నుంచి తయారుచేసిన నీటిని హైడ్రోజెన్, ఆక్సిజన్‌గా కూడా వేరు చేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్పారు.

## బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలిగా మరోసారి మాయావతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 27 (జనంసాక్షి) :** బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలుగా మరోసారి మాయావతి ఎన్నికయ్యారు. బీఎస్పీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, జాతీయ స్థాయి ఆఫీస్ బేరర్‌లు, రాష్ట్ర పార్టీ నేతలు అందరూ కలిసి ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వెల్లడించింది. ప్రత్యక్ష రాజకీయాల నుంచి మాయావతి వైదొలుగుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆమె కొట్టిపారేసిన మరుసటి రోజే అమెను మళ్లీ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం గమనార్హం. మాయావతి క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారంటూ ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రచారాన్ని ఆమె కొట్టిపారేశారు.

## రైతులను అవమానించడం తగదు

- కంగనా రనౌత్ వ్యాఖ్యలపై హిమాచల్ సీఎం ఫైర్

**ఇటానగర్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** రైతుల నిరసనలపై బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు స్పందించారు. కంగనా వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రైతులపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను తూలనాడటం తప్పని, వీరు దేశానికి ఆహారాన్ని సమకూర్చేందుకు ఏడాది పొడవునా శ్రమిస్తారని చెప్పారు. ఈ తరహా వ్యాఖ్యలతో వారిని అవమానించే హక్కు ఏ ఒక్కరికీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కంగనా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. కాగా, రైతుల నిరసనలను కట్టడి చేసేందుకు మోదీ ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టకుంటే ఇవి బంగ్లాదేశ్ తరహా అశాంతి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉందని బీజేపీ నేత, మండి ఎంపీ కంగనా రనౌత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు




చేపట్టిన పోరాటంలో మృతదేహాలు వేలాడుతూ కనిపించాయని, లైంగిక దాడులు చోటుచేసుకున్నాయని ఎక్స్ వేదికగా షేర్ చేసిన వీడియోలో ఆరోపించారు. సాగు చట్టాలను వెనక్కితీసుకున్నా నిరసనలు కొనసాగేలా విదేశీ శక్తులు, స్వప్రయోజనాలు ఆశించే వారు ప్రోత్సహించారని దుయ్యబట్టారు. బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో ఇక్కడ కూడా జరిగే అవకాశం ఉంది, విదేశీ శక్తులు ఇందుకు కుట్ర పన్నారని ఆమె ఆరోపించారు. దేశం కుక్కలపాలైనా వారికేం పట్టదని విమర్శించారు. బాలీవుడ్ క్వీన్ వ్యాఖ్యలు సొంత పార్టీలోనే దుమారం రేపాయి. పంజాబ్ సీనియర్ బీజేపీ నేత హర్జిత్ గరేవాల్ కంగనా రనౌత్ వ్యాఖ్యల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

## భారీ వర్షాలకు గుజరాత్ అస్తవ్యస్తం



**అహ్మదాబాద్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** గుజరాత్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. వరుసగా మూడోరోజైన మంగళవారం కూడా కుండపోత వర్షం కురిసింది. దీంతో రాష్ట్రం మొత్తం అస్తవ్యస్తమైంది. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వర్షపు నీరు చేరడంతో జనజీవనం స్తంభించిపోయింది. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాలకు ప్రధాన డ్యామ్‌లు, నదుల్లో నీటి మట్టాలు పెరిగాయి. చాలా నదులు ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంచమహల్, నవ్‌సారి, వల్సాడ్, వడోదర, భరూచ్, ఖేడా, గాంధీనగర్, బోటాడ్, ఆరావళి జిల్లాల్లో నదులు, డ్యామ్‌ల్లో నీటి మట్టం భారీగా పెరిగి లోతట్టు ప్రాంతాలను వరద ముంచెత్తింది. దీంతో ముందుజాగ్రత్త చర్యగా వందలాది మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటి వరకూ 6 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. పంచమహల్‌లో దాదాపు 2,000 మందిని తరలించగా, వడోదరలో 1,000, నవ్‌సారిలో 1,200 మంది, వల్సాద్‌లో 800 మందిని ఇతర ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. గాంధీనగర్, ఖేడా, వడోదర జిల్లాల్లో గోడ కూలిన ఘటనల్లో నలుగురు మృతి చెందగా.. ఆనంద్ జిల్లాలో చెట్టు కూలి ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరు వరద నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు.

## ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

- 100కుపైగా క్షిపణులు, డ్రోన్లతో దాడి
- పలు నగరాల్లో నిలిచిన విద్యుత్తు సరఫరా

**కీవ్, ఆగస్టు 27 (జనంసాక్షి) :** ఉక్రెయిన్-రష్యా యుద్ధం తీవ్రరూపం దాల్చింది. ఆదివారం రాత్రి నుంచి రాజధాని కీవ్ సహా ఉక్రెయిన్ నగరాలపై రష్యా సైన్యం భారీ ఎత్తున క్షిపణి, డ్రోన్లతో విరుచుకుపడుతున్నది. ఈ దాడుల్లో కనీసం నలుగురు చనిపోయారని, పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ తెలిపింది. రాజధాని కీవ్‌పై రష్యా 100కుపైగా క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. దీంతో పౌరులు ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. ఇక్కడి మెట్రో స్టేషన్లో తలదాచుకుంటున్నారు. రష్యా క్షిపణులు, డ్రోన్లను కూల్చేందుకు యూరప్ దేశాలు ఉక్రెయిన్‌కు సాయం చేయాలని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీ అభ్యర్థించారు. విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు సహా కీలక మౌలిక వసతులను రష్యా టార్గెట్ చేసిందన్నారు. దీంతో వివిధ నగరాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. మరోవైపు, 9/11 దాడులను గుర్తుతెచ్చేలా రష్యాలోని సరటోవ్‌లో 38 అంతస్థుల భవనంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. 2001 సెప్టెంబర్ 11న అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా దాడి చేసిన విషయం తెలిసిందే.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28 ఆగష్టు 2024
తెలంగాణ



# అమృత మహోత్సవం పనులు ప్రారంభించాలి

## మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలి : కామారెడ్డి ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనంసాక్షి)**
అమృత మహోత్సవం లో భాగంగా 90 లక్షల రూపాయల పనులు ప్రారంభించాలని,మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలని,శుభ్రత విషయంలో చర్యలు పాటించాలని,అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ మరియు ప్రజా ఆరోగ్య శాఖ అధికారులతో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ, జాతీయ రహదారి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ అమృత మహోత్సవం లో భాగంగా 90 లక్షల రూపాయల పనులు ప్రారంభించాలనీ అవసరం అయితే ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య మంత్రిని ఆహ్వానిస్తానని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించే లక్ష్యంగా రెండు కోట్ల 50 లక్షల వ్యయంతో కొనసాగుతున్న పనులు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు.శానిటరీ అధికారులు శుభ్రత విషయంలో చర్యలు పాటించాలని అన్నారు. వర్షా కాలం దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని, అన్నారు. ముఖ్యంగా డెంగ్యూ లాంటి వ్యాధి విషయంలో ప్రజలకు అవగాహన చేపట్టాలని అన్నారు.

# రేషన్ ,హెల్త్ కార్డుల కోసం వివరాల సేకరణ

**ముస్తాబాద్ ఆగస్టు 27 జనంసాక్షి:**



కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిచబోతున్నట్లు వెల్లడించారు.మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం. సెప్టెంబర్ లో 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిం చనున్నామని ఇందు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. పూర్తి హెల్త్ ప్రొఫైల్ తో రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి హెల్త్ కార్డులు ఇవ్వ బోతున్నట్లు వివరించారు. కాగా రేషన్ కార్డులు ఆర్యోగ్య శ్రీ కార్డులను వేరు వేరుగా అందిచాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్ కార్డులకు అర్హులను గుర్తించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేషన్ కార్డులకు హెల్త్ కార్డుల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేశారు.

# నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పెద్దపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి) :**



ప్రజలు పలు విష జ్వరాలతో బాధ పడుచున్న దృశ్య ఓదెల (మం) పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ని కలిసి విషయం విన్నవించుకోగా అతను వెంటనే స్పందించి కరీంనగర్ పట్టణానికి చెందినలికెల్విన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో, నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయించిలి శిబిరానికి వచ్చిన ప్రజలకు తగు సూచనలు ఇచ్చి ఉచితంగా మందులు, టానిక్ లు, అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి వారితో పాటు కెల్విన్ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు, స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు గట్టు రాము, మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు, నల్ల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ పరమేశ్వర కళానిలయం కళాకారులకు అంతర్జాతీయ స్థాయి పురస్కారం

**కమ్మర్పల్లి 27 ఆగస్టు (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని శ్రీ పరమేశ్వర కళానిలయంలో నృత్యంలో శిక్షణ పొందుతున్న కళాకారులు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మంగళవారం రోజున తిరుమల తిరుపతి దేవస్థానంలోని మహతి ఆడిటోరియంలో సిటిజన్ వెల్ఫేర్ ఫ్రమ్ ప్రైడ్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బేతు మనస్విని,ఉట్నూరు శివాని,సున్నం అభిజ్ఞ,జొన్నల నమ్రత, రేండ్ల సుదీక్ష,యమ భువనేశ్వరి,కోరే మధుశ్రీ,కోట రిశీత,ఆడిచర్ల లరణ్య,పొన్నబోయిన చైత్ర,జంగం రిషిప్రియ లకు అంతర్జాతీయ స్థాయి పురస్కారం అందుకున్నారు అని నాట్య గురువైన గంట శిరీష రాజశేఖర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా నాట్య గురువు గంట శిరీష రాజశేఖర్ గౌడ్ కు శ్రీకృష్ణా నృత్య కాళీమ అవార్డుతో సత్కరించడం జరిగింది.

# వాన కాలం పంట నుండి రైతులకు 500/- రూ బోనస్ ఇస్తాం

- రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు త్వరలోనే జారీ చేస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు
- రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు త్వరలోనే జారీ చేస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం, తుర్కలమద్దికుంట గ్రామంలో మంగళవారం పెద్దపల్లి నుండి తుర్కలమద్దికుంట అలాగే తుర్కల మద్దికుంట నుండి కాచాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం అలాగే ఆంజనేయ స్వామి ఆలయం నుండి మద్దికుంట పాఠశాల చౌరస్తా వరకు 1200 మీటర్ల సి.సి రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు మరియు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ ఎ.ఈ మరియు గ్రామస్తులతో కలిసి పనులను పర్యవేక్షించడం జరిగింది అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువా లతో ఘనంగా సన్మానించారు.. ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం 33 ఫిట్ల రోడ్డు వెడల్పుతో పాటు రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామస్తుల ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా 4 నుండి 5 ఇండ్లు సంబందించిన సమస్య ఉంటే మా గ్రామ నాయకుల సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి వారందరికీ నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులందరి ముందు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. జరిగింది అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం 33 ఫిట్ల రోడ్డు వెడల్పుతో పాటు రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామస్తుల ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.రోడ్డు వెడల్పులో భాగంగా 4 నుండి 5 ఇండ్లు సంబందించిన సమస్య ఉంటే మా గ్రామ నాయకుల సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి వారందరికీ నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులందరి ముందు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో నిర్లక్షపు వైద్యం..?

- ఇష్టారీతిన వైద్యసేవలు..
- వైద్యం వికటించి ప్రాణపాయ స్థితిలోకి బాలుడు..
- పైరవీలు..డబ్బుతో సద్దుమణుగుతున్న గొడవలు..
- డీఎంహెచ్ఓ చర్యలకు ఉపక్రమించాలి..

**(జనంసాక్షి-గోదావరిఖని)**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో నిర్లక్షపు వైద్యసేవలు అందిస్తున్నారన్న అపవాద మూట గట్టుకుంది. ఇష్టారీతిన వైద్యసేవలు అందిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం వికటించడంతో ఓ బాలుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు.గతంలో కూడా వైద్యం వికటించి పలువురు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారని తెలుస్తోంది.ఇక్కడి ఆసుపత్రుల్లో ఏ చిన్న సంఘటన జరిగిన పైరవీలు చేసుకుని..డబ్బులు బాధిత కుటుంబాలకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణ లు వస్తున్నాయి.గతంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వైద్య సేవల విషయంలో అనేక సంఘటనలు జరిగాయి..జరుగుతున్నాయి. వైద్యం వికటించి ప్రాణాపాయ స్థితిలోకిపోయిన బాలున్ని హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు.అయితే ఇంత నిర్లక్షంగా వైద్యసేవలు అందిస్తున్న వైద్యుల పట్ల డీఎంహెచ్ఓ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.గోదావరిఖనిలో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇంత జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్న ఆరోపణలున్నాయి. వైద్యసేవలను దగ్గరుండి చూసు కోవాల్సిన వైద్యులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు దారుణంగా వ్యవ హరించడం పట్ల పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇక్కడి ప్రైవేటు ఆసుపత్రు ల్లో సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.కొన్ని ఆసుపత్రుల్లో పేషంట్‌ను తీసుకపోవడానికి స్ట్రచ్చర్ కూడా ఆసుపత్రిలోకి వచ్చే అవకాశం లేదు.గోదావరిఖనిలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చాలా వరకు అరకొర సదుపాయాలున్నాయి.ఒక్కొ ఆసుపత్రికి రావాలంటే కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది.ఇరుకుగా ఉన్నాయి ఇక్కడి ప్రైవేటు ఆసుపత్రులు.చిన్న ఇరుక్కుగదుల్లోనే పేషంట్లు, ల్యాబ్ టెక్నిషీయన్స్, వైద్యున్ని క్యాబిన్, మెడికల్ షాపు, ఆసుపత్రి సిబ్బంది ఉంటున్నారు.ఇంత ఇరుక్కు గదుల్లోనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు.ఏది ఏమైనా ప్రైవేటు ఆసుపత్రులల్లో కనీస సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పట్టణంలో అవసరమైన చోట వీధిదీపాలు ఏర్పాటు..

గోదావరిఖని, జనంసాక్షి:
నగరంలో అవసరమైన చోట్ల వీధిదీపాలు ఏర్పాటు చేయడానికి వీలుగా ఆర్ఎఫ్‌సిఎల్ సంస్థ ద్వారా 90 వాట్ల సామర్థ్యం కలిగిన 150 విద్యుత్ దీపాలను ఇప్పించిన రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్‌కు నగర మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు.రూ.5లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వీధి దీపాల మెటీరీయల్‌ను మంగళ వారం మేయర్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా, బాల రాజ్‌కుమార్ సమక్షంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఇంజనీరింగ్ ఎలెక్ట్రికల్ అధికారులకు ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వీధిదీపాల నిర్వహణ భాద్యతలు చూస్తున్న ఇఇఎస్ఎల్ సంస్థ కొత్త వీధిదీపాలను సరఫరా చేసే విషయంలో తాత్సారం చేస్తుండడంతో ఎంఎల్ఎ చొరవ తీసుకొని ప్రజల ఇబ్బంది తీర్చడానికి వీధి దీపాలు ఏర్పాటు చేయడానికై ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్‌టిపిసి సంస్థల ద్వారా మెటీరీయల్ ఇప్పించడం హర్షణీయమని అన్నారు.ఎంఎల్ఎ కోరిన వెంటనే స్పందించి వీధిదీపాలను అందించిన ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్‌టిపిసి సంస్థల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త వీధి దీపాలు కొనుగోలు చేయడానికి నగర పాలక సంస్థ వద్ద అవసరమైన ఆదాయ వనరులు లేనందున మరిన్ని వీధి దీపాలను అందించి సహకరించాలని వారు కోరారు. ఈ సంధర్భంగా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, ఆర్ఎఫ్‌సిఎల్ సీనియర్ మేనేజర్ (ఎలెక్ట్రికల్) అమోల్ సోనోరె, అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ఆర్) అజయ్, నగర పాలక సంస్థ అధికారులు మునీందర్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతీ చెరువుపై హైడ్రా బుల్డోజర్ నడిపించాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి



**పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :**
రాష్ట్ర రాజధాని పరిధిలోని చెరువులు, కుంటల స్థలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమాన్ని రాష్ట్రమంతా విస్తరింపజేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రభుత్వానికి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణాలోని అన్ని జిల్లాలోని చెరువులు, కుంటల స్థలాలను రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు, రియల్ సంస్థలు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనితో వేల ఎకరాల్లో ప్రభుత్వ చెరువు, కుంటల భూములు అన్యాక్రాంతమయ్యాయని పేర్కొన్నారు. జిల్లాల్లో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటల స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునే బాద్యతను తెలంగాణా ప్రభుత్వం చేపట్టాలను కోరారు. హైదరాబాద్ డిజార్టర్ మేనేజ్మెంట్ కమిటీ (హైడ్రా) పరిధిని విస్తరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా బుల్డోజర్ చర్యలు కొనసాగేలా చూడాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో సైతం పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు కలిసి చెరువులు, కుంటలను కబ్జా చేస్తున్నారని సురేష్ రెడ్డి ఆరోపించారు. చెరువులు, కుంటలు ఫుల్ ట్యాంట్ లెవల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు చేస్తు అక్రమిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు కబ్జా కాకుండ చూడాలని, ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఇప్పటికే అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. చెరువులు, కుంటలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారిలో ఎవ్వరు వున్నా వదిలిపెట్టవద్దని, అధికార, ప్రతిపక్ష పక్షపాతం చూపకుండా తొలగింపులు కొనసాగాలని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలను ఆక్రమించుకున్న వారి చిట్టా రూపొందిస్తామని సురేష్ రెడ్డి ప్రకటించారు.

# ఏఎల్‌పీ గని సందర్శించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ..

**రామగిరి, జనంసాక్షి :**
కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ దర్శన్‌కుమార్ సోలంకి మంగళవారం అడ్రియాల లాంగ్‌వాల్ గని సందర్శించారు.ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు వారికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. తదుపరి అడ్రియాల లాంగ్ వాల్ గని యొక్క బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను తెలియజేసి, గనిలో వినియోగిస్తున్న యంత్రాలు, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం గని లోనికి వెళ్లి లాంగ్ వాల్ పని ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు.వారితోపాటు ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వరరావు, ఎస్వోటు జి ఎం ఆర్.జి-1 రామ్మోహన్, అధికారులు టి.రఘురాం, ప్రసాద్ తదితరులు ఉన్నారు.




# రైతులందరికీ రుణమాఫీ చేయాలి..



- పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి..
- నేటి ధర్నాకు తరలి రండి..
- సిపిఐ నియోజకవర్గం ఇన్చార్జి కడారి రాములు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనంసాక్షి):**
రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ నేడు కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాకు రైతులు తరలి రావాలని సిపిఐ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి కడారి రాములు అన్నారు. మంగళవారం ఆయన అమరవీరుల స్తూపం వద్ద విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఎన్నికల సమయంలో హన్మకొండలో వారు ప్రకటించిన విధంగా రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు దఫాలుగా రుణమాఫీలు చేసినప్పటికీ చాలామంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులకు అండగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నా మన్నారు. అర్హులైన పోడు రైతులకు వెంటనే పట్టాలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఐ నాయకులు కోరేపు క్రాంతి, పెంట శీను, పెంట మల్లయ్య, కుమ్మరి లక్ష్మణ్,పెంట గణేష్, రూరల్ మండలం కార్యదర్శి శీలం నర్సయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రాకు ఎన్ హెచ్ ఆర్ సి,మద్దతు

- జిల్లాలో హైడ్రా కొనసాగాలని కలెక్టర్‌కు వినతిపత్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని కొనసాగాలని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాలో కూడా కొనసాగించాలని కామారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ హైడ్రాకు మద్దతు తెలుపుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం హైదరాబాద్ తో పాటు జిల్లా లో కూడా నిర్వహించాలని అక్రమ కట్టడాల కూల్చివేత పై జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ గతంలో జిల్లాలో అక్రమ కబ్జాలు అక్రమ కట్టడాలు ఎన్నో ఉన్నాయని వాటిపైన కూడా జిల్లాలో హైడ్రా కార్యక్రమం నిర్వహించి అక్రమాలను కట్టడాల పై చర్యలు తీసుకోవాలని పేద ప్రజలకు మేలు చేసే విధంగా చేయాలని కోరారు. యధావిధిగా ప్రతి జిల్లాలో కూడా హైడ్రా కార్యక్రమం నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు మైపాల్, జనరల్ సెక్రటరీ విజయభాస్కర్ రావు, నర్సింలు, జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి, బిక్నూర్ మండల అధ్యక్షులు రవీందర్, శ్రీకాంత్,సందీప్, భరత్, రాజా గౌడ్, సాయికుమార్, బాల నర్సు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పెంపుకు పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 27(జనంసాక్షి) :**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంపుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం,హిందీ వంటి భాషలు, గణితం లోని ప్రాథమిక సామర్థ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా భాషలలో రాయడం చదవడం లెక్కలు చేయడం ఇలాంటి కనీస సామర్థ్యాలు వారి తరగతి అనుకూలంగా చేకూరాలని, వీటి కోసం ప్రతి మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్ గా ఎంపిక చేసి నేడు శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి పాఠశాలలో బహుళ తరగతి బహుళ స్థాయి విద్య బోధనను ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని, పాఠశాలల్లోనే పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం విద్య బోధన చేస్తూ విద్యార్థులలో చదువుపై ఆసక్తి కలిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 30, 31 వ తేదీలలో నిర్వహించే కాంప్లెక్స్ శిక్షణ సమావేశాల్లో ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాల పెంపు కోసం పాటించాల్సిన విధివిధానాలపై అవసరమైన శిక్షణ అందించాలని, ప్రతి నెల కాంప్లెక్స్ వారీగా పురోగతిని సమీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు.పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## థాంక్యూ బీసీసీఐ.. మీ సహకారాన్ని మరువలేం



ప్రపంచంలోనే సంపన్నమైన భారత క్రికెట్ నియంత్రణ మండలికి నేపాల్ క్రికెట్ ధన్యవాదాలు తెలిపింది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో తమ జట్టు శిక్షణ క్యాంప్ ముగిసిన సందర్భంగా నేపాల్ బోర్డు ఎక్స్‌లో ప్రత్యేక పోస్ట్ పెట్టింది. అన్ని వసతులతో కూడిన ఎన్‌సీఏలో శిక్షణ శిబిరానికి అనుమతి ఇచ్చినందుకు బీసీసీఐకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. తమ జట్టు క్యాంప్ నిర్వహణలో సహకరించిన సెక్రటరీ జై షా, భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.శివశంకర్‌కు నేపాల్ క్రికెట్ కృతజ్ఞతలు చెప్పింది. 'బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ క్యాంపు విజయవంతంగా ముగిసింది. త్వరలో జరుగబోయే ఐసీసీ సీడబ్ల్యూసీ లీగ్ 2 సైకిల్ సిరీస్ కోసం మేము సన్నద్ధమయ్యాం. ఈ క్యాంప్ నిర్వహణను సాధ్యం చేసిన గౌరవనీయులు ఎస్.జై శంకర్, బీసీసీఐ సెక్రటరీ జై షాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం' అని నేపాల్ క్రికెట్ తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. క్రికెట్ క్యాంప్ కోసం నేపాల్ జట్టు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ఈ ఏడాది ఆరంభంలో టీ20 వరల్డ్ కప్ సన్నద్ధతలో భాగంగా నేపాల్ టీమ్ ఇండియాలో అడుగుపెట్టింది. గుజరాత్, బరోడా జట్లతో కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ లీగ్ 2 కోసం మళ్లీ పసికూన జట్టు భారత్‌ను ఆశ్రయించింది. ఎన్‌సీఏలో నేపాల్ క్రికెటర్లకు అనుభవజ్ఞులైన రాహుల్ ద్రవిడ్, పేసర్ మహ్మద్ షమీలు విలువైన సలహాలు ఇచ్చారు. సీడబ్ల్యూసీ లీగ్ 2లో అనుసరించాల్సిన వ్యూహాలను నేపాల్ కుర్రాళ్లకు మాజీ కోచ్ ద్రవిడ్ వివరించాడు.

# బీసీసీఐ సెక్రటరీగా నేనా..?



ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ భారత క్రికెట్ నియంత్రణ మండలి నూతన సెక్రటరీ రేసులో ఉన్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండడంతో జై షా వారసుడిగా అతడి నియామకం ఖాయమైనట్టే అని మీడియా కోడై కూస్తోంది. అయితే.. తనపై వస్తున్న కథనాలపై రోహన్ మంగళవారం స్పందిస్తూ పెద్ద ట్విస్ట్ ఇచ్చాడు. బీసీసీఐ సెక్రటరీ రేసులో తాను లేనని, అవన్నీ గాలి వార్తలని ఆయన కొట్టిపారేశాడు. దాంతో, ఇదేంటీ..? ఇలా షాకిచ్చాడు అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. బీసీసీఐ సెక్రటరీ పదవి చేపట్టాలనే ఉద్దేశం తనకు లేదని, ఢిల్లీ క్రికెట్ సంఘం అభివృద్ధిపైనే తన ఫోకస్ ఉందని రోహన్ చెప్పినట్టు సమాచారం. మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కుమారుడైన రోహన్ బీసీసీఐ తదుపరి సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడం లాంఛనమే అని వార్తలు వినిపించాయి. కానీ, రోహన్ మాత్రం తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అంటున్నాడు. దాంతో, కార్యదర్శి రేసులో ఉండేది ఎవరు? అని ఫ్యాన్స్ చర్చించుకున్నారు. ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన అధ్యక్షుడు అవిషేక్ దాల్మియాలు పోటీలో నిలిచే అవకాశముంది. ఇక రోహన్ విషయానికొస్తే.. 2021లో డీసీఏకు జరిగిన ఎన్నికల్లో అతడు 1,658 ఓట్లు సాధించి సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్‌పై గెలుపొందాడు.

### షా ఏకగ్రీవమేనా..?

అంతర్జాతీయ క్రికెట్ మండలి అధ్యక్ష ఎన్నికలకు వేళైంది. త్వరలోనే ఐసీసీ సభ్య దేశాలు కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నాయి. ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్న గ్రెగ్ బార్‌క్లే పదవీ కాలం నవంబర్‌లో ముగియనుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు ఈ పదవిలో ఉన్న గ్రెగ్ ఇక వైదొలగాలని భావిస్తున్నాడు. అందువల్ల కొత్త బాస్ ఎంపిక అనివార్యమైంది. ఐసీసీ పీఠంపై జై షా కన్నేశాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అతడు పోటీలో నిలిస్తే కొత్త చీఫ్ ఎన్నిక ఏకగ్రీవం కావడం పక్కా అంటున్నారు విశ్లేషకులు. ఐసీసీ అధ్యక్షపదవి కోసం నామినేషన్ వేసేందుకు ఆగస్టు 27వ తేదీ ఆఖరు.

## రెండో కప్ వేటలో ఇంగ్లండ్

### ఆ ఇద్దరికీ నిరాశే..!

మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ వచ్చేసింది. మరో నెల రోజుల్లో యూఏఈ వేదికగా మెగా టోర్నీ మొదలవ్వనుంద. దాంతో, పలు దేశాల బోర్డులు ప్రపంచ కప్ స్క్వాడ్‌ను ప్రకటిస్తున్నాయి. తాజాగా ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు సైతం వరల్డ్ కప్ లక్ష్యంగా మంగళవారం 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. రెండోసారి టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ వేటలో ఉన్న ఇంగ్లండ్‌కు హీథర్ నైట్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. వరల్డ్ కప్ బెర్తుపై ఆశలు పెట్టుకున్న సీనియర్లు కేట్ క్రాస్, టమ్మీ బ్యూమంట్‌లను మాత్రం సెలెక్టర్లు పక్కన పెట్టేశారు. ఇక.. వికెట్ కీపర్ బెస్ హీథ్, ఆల్‌రౌండర్ ఫ్రెయా కెంప్‌లు తొలిసారి వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నారు.

**ఇంగ్లండ్ స్క్వాడ్ :** హీథర్ నైట్(కెప్టెన్), లారెన్ బెల్, మైయ బౌచియర్, అలిసే క్యాప్సే, చార్లీ డీన్, సోఫీయ డంక్లే, సోఫీ ఎకిల్‌స్టోన్, డానియెల్లె గిబ్సన్, సరాహ్ గ్లెన్, బెస్ హీథ్, అమీ జోన్స్, ఫ్రెయా కెంప్, నాట్ సీవర్ బ్రంట్, లిన్సే స్మిత్, డానియల్ వ్యాట్. ప్రపంచ కప్ ఆరంభ పోరులో ఇంగ్లండ్ జట్టు బంగ్లాదేశ్‌ను ఢీ కొట్టనుంది. గ్రూప్ దశలో భాగంగా ఆ తర్వాత దక్షిణాఫ్రికా, స్కాట్లాండ్, వెస్టిండీస్‌లో హీథర్ నైట్ బృందం తలపడనుంది. మహిళల పొట్టి ప్రపంచ కప్ తొలి సీజన్(2009)లో చాంపియన్‌గా అవతరించిన ఇంగ్లండ్ ఆ తర్వాత మళ్లీ టైటిల్ గెలవలేదు. అంతేకాదు కనీసం ఫైనల్ కూడా వెళ్లలేదు. దాంతో, ఈసారి ఎలాగైనా సరే కప్పు కొట్టాలనే కసితో ఇంగ్లీష్ జట్టు ఉంది.

# పంత్‌కు ఆ 90 వేలు ఇచ్చేస్తున్నా


### ఇంజనీరింగ్ స్టూడెంట్



భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఆటే కాదు మనసు కూడా బంగారమే. కష్టాల్లో ఎవరున్నా సరే చలించిపోయే పంత్ వెంటనే తనకు తోచిన సాయం చేస్తుంటాడు. అలా ఈ డాషింగ్ బ్యాటర్ ఓ ఇంజనీరింగ్ విద్యార్థికి రూ.90 వేలు ఇచ్చాడు. అంతేకాదు 'నీ లక్ష్యాలను మర్చిపోకు. నీ కోసం దేవుడు ఎల్లప్పుడు మంచి ప్రణాళికలే వేస్తాడు' అని ధైర్యం చెప్పాడు. అయితే.. సదరు విద్యార్థి ఆ డబ్బులను మళ్లీ భారత స్టార్‌కు తిరిగి ఇచ్చేయనున్నాడు. ఎందుకో తెలుసా..? సదరు ఇంజనీరింగ్ విద్యార్థి ఐపీఎల్ బెట్టింగ్ ఆడి రూ.90 వేలు కోల్పోయాడు. ఈ విషయాన్ని స్వయంగా అతడే తన సోషల్‌మీడియా పోస్ట్‌లో వెల్లడించాడు. దాంతో, ఆన్‌లైన్‌లో అతడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. 'పంత్‌ను నువ్వు మోసం చేశావు' అంటూ అందరూ అతడిని తిట్టిపోశారు. దాంతో, బుద్ధి వచ్చిన ఆ ఇంజనీరింగ్ స్టూడెంట్ పంత్‌కు ఆ రూ.90 వేలు ఇచ్చేయాలని డిసైడ్ అయ్యాడని టాక్.

### కెరీర్ ప్రశ్నార్థకం

రెండేండ్ల క్రితం జరిగిన కారు ప్రమాదం పంత్ కెరీర్‌ను ప్రశ్నార్థకం చేసింది. అయితే.. ఆ యాక్సిడెంట్ నుంచి మృత్యుంజయుడిలా బయటపడిన పంత్ మోకాలి సర్జరీ తర్వాత బెంగళూరులోని ఎన్‌సీఏలో కోలుకున్నాడు. కఠోర వ్యాయమాలు, నెట్స్‌లో గంటలకొద్దీ చెమటోడ్చిన అతడు ఎట్టకేలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సాధించాడు. అలా ఏడాదిన్నర తర్వాత ఐపీఎల్ 16వ సీజన్‌తో క్రికెట్‌లో పంత్ పునరాగమనం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు పొట్టి వరల్డ్ కప్ స్క్వాడ్‌కి ఎంపికయ్యాడు. జూన్‌లో అమెరికా, కరీబియన్ గడ్డపై జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో తనదైన మెరుపు ఇన్నింగ్స్‌లతో ఈ డాషింగ్ బ్యాటర్ ఆకట్టుకున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో పంత్ ఫ్రాంచైజీ మారనున్నాడని సమాచారం. రెండు సీజన్లలో ఢిల్లీని నడిపించిన ఈ లెఫ్ట్ హ్యాండర్ టైటిల్ కలను నిజం చేయలేకపోయాడు. అందుకని ఢిల్లీ యాజమాన్యం అతడిని వదిలేసేందుకు సిద్ధమైందని విశ్వసనీయ వర్గాల భోగట్టా. అదే జరిగితే మెగా వేలానికి ముందే పంత్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరే అవకాశముంది అనే వార్తలు వినిపిస్తున్నాయి.





## హైదరాబాద్‌ను మిస్ అవుతున్నా..!

### వార్నర్ ఇన్‌స్టా స్టోరీ వైరల్

ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు భారత దేశంతో విడదీయలేని అనుబంధం ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో కోట్లాది మందికి చేరువైన డేవిడ్ భాయ్‌కు తెలుగు నేల అంటే ఎనలేనిన ప్రేమ. ముఖ్యంగా హైదరాబాద్ అంటే చెప్పలేనంత ఇష్టం. ఆ ఇష్టాన్ని వార్నర్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా బయటపెట్టాడు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో చారిత్రక కట్టడమైన చార్మినార్ ఫొటో పెట్టిన అతడు 'నా ఫేవరెట్ ప్రదేశాన్నిమిస్ అవుతున్నా' అంటూ క్యాప్షన్ రాశాడు. దాంతో, ఆ పోస్ట్ చూసిన వాళ్లంతా నిజమే.. డేవిడ్ భాయ్‌కు హైదరాబాద్‌తో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఐపీఎల్‌లో ఓపెనర్‌గా, కెప్టెన్‌గా వార్నర్ హిట్ కొట్టాడు. అంతేకాదు సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 2016లో డేవిడ్ భాయ్ చాంపియన్‌గా నిలిపాడు. ఆ తర్వాత ఫ్రాంచైజీతో పొసగక అతడు వేలానికి వెళ్లాడు. ప్రస్తుతం వార్నర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. మైదానంలో వార్నర్ ఆడుతుంటే ఎంత మజా ఉంటుందో.. అతడి ఇన్‌స్టాగ్రామ్, టిక్ టాక్ వీడియోలు కూడా అంతే మజాగా ఉంటాయి. కరోనా, లాక్‌డౌన్ సమయంలో వార్నర్ కుటుంబంతో కలిసి టిక్‌టాక్ వీడియోలతో ఎంతగా అలరించాడో తెలిసిందే. బాలీవుడ్, టాలీవుడ్ పాటలకు లిప్ సింక్ ఇస్తూ.. పాపులర్ సినిమాల్లోని పాటలకు డాన్స్ చేస్తూ ఈ ఆసీస్ బ్యాటర్ చేసిన హంగామాను ఎవరూ మర్చిపోలేరు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరిగిన సిడ్నీ టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు.. వరల్డ్ కప్ ట్రోఫీతో వన్డేలకు వీడ్కోలు పలికేసిన డేవిడ్ భాయ్.. టీ20 వరల్డ్ కప్‌తో అన్ని ఫార్మట్ల నుంచి వైదొలిగాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో వార్నర్ పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. ప్రస్తుతానికి వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. మరో విషయం ఏంటంటే.. వార్నర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

# పదహారేండ్లకే గ్రాండ్‌స్లామ్‌లో బోణీ..!



ప్రపంచ టెన్నిస్‌లో అమెరికాది ప్రత్యేక స్థానం. ఆ దేశం నుంచి ఎందరో మహిళా టెన్నిస్ స్టార్లు పుట్టుకొచ్చారు. విలియమ్స్ సిస్టర్స్ తర్వాత టీనేజర్ కొకో గాఫ్ గ్రాండ్‌స్లామ్ ఈవెంట్లలో అమెరికా పేరును గట్టిగా వినిపించేలా చేశారు. ఇప్పుడు వీళ్ల అడుగు జాడల్లోనే ఓ టీనేజర్ దూసుకొస్తోంది. ప్రతిష్ఠాత్మక యూఎస్ ఓపెన్‌లో అమెరికా యువకెరటం ఇవా జోవిక్ బోణీ కొట్టింది. పదహారేండ్ల వయసులోనే తొలి విజయాన్ని రుచి చూసింది. తద్వారా 24 ఏండ్ల తర్వాత ఈ టోర్నీ మెయిన్ డ్రాలో గెలుపొందిన తొలి అమెరికన్‌గా జోవిక్ చరిత్ర సృష్టించింది. అరంగేట్రం గ్రాండ్‌స్లామ్ టోర్నీ తొలి రౌండ్‌లో విజేతగా నిలిచిని ఈ యంగ్‌స్టర్ అమెరికా భావి టెన్నిస్ తారగా ప్రశంసలు అందుకుంటోంది. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లో జోవిక్ అదరగొట్టింది. పోలాండ్‌కు చెందిన మగ్ద లినెట్టెను 6-4, 6-3తో చిత్తుగా ఓడించింది. గంట 28 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన జోవిక్ ప్రత్యర్థిని అలవోకగా మట్టికరిపించింది. ఈ విజయంతో రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన ఆమె టెన్నిస్ ప్రస్థానం ఆద్యంతం ఆసక్తికరం.

### చిన్నప్పటి నుంచే..

క్యాలిఫోర్నియాకు చెందిన జోవిక్ తల్లిదండ్రులు బొజన్, జెలెనా ఇద్దరూ డాక్టర్లే. చిన్నప్పటి నుంచే జోవిక్‌కు ఆటలంటే ఇష్టం. టైమ్ దొరికితే చాలు జిమ్నాస్టిక్స్, సాకర్ ఆడేది. తరచూ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కూడా కొట్టేది. చివరకు ఆమె టెన్నిస్‌ను కెరీర్‌గా ఎంచుకుంది. తమ ఇంటి పైకప్పు మీదున్న కోర్టులో అక్కయ్యతో కలిసి జోవిక్ నిత్యం టెన్నిస్ ప్రాక్టీస్ చేసేది. ఆ తర్వాత జాక్ క్రామెర్ క్లబ్ తరపున ఆమె సత్తా చాటింది. అక్కడితో ఆమె జూనియర్ స్థాయిలో జోరు చూపిస్తూ వస్తోంద. ఈ మధ్యే యూఎస్ టెన్నిస్ అమ్మాయిల 18 దేశాల చాంపియన్‌షిప్‌లో జోవిక్ విజేతగా అవతరించింది. దాంతో, యూఎస్ ఓపెన్‌లో ఈ యంగ్‌స్టర్ వైల్డ్ కార్డ్ ఎంట్రీ సాధించింది.

### ఆరాధ్య ఆటగాడు ఎవరంటే..?

టెన్నిస్‌లో వడివడిగా అడుగులేస్తున్న జోవిక్ ఆరాధ్య ఆటగాడు ఎవరో తెలుసా?.. వరల్డ్ నంబర్ 1 నొవాక్ జకోవిచ్. 'అవును జకోవిచ్ నా ఆరాధ్య టెన్నిస్ ప్లేయర్. అతడు ఎంత గొప్ప ఆటగాడో మనందరికీ తెలుసు. ఇక మహిళల విభాగంలో బెలిండా బెన్‌సిక్ నా ఫేవరెట్. ఆమె ఫుట్‌వర్క్, బంతిని అంచనా వేసే తీరు, నెట్ మీద నుంచి పంచే విధానం.. ఇవన్నీ చాలా బాగుంటాయి. బెలిండా మాదిరిగానే నేను కూడా ఆడాలనుకుంటున్నా' అని జోవిక్ తన భవిష్యత్ గురించి చెప్పింది. జోవిక్ తర్వాతి రౌండ్‌లో 29వ సీడ్ ఎకటెరినా అలెగ్జాండ్రోవాతో తలపడనుంది.

## హైడ్రా వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయండి

### సీఎంకు ప్రభుత్వ విప్ బీర్ల లేఖ



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 27 (జనం సాక్షి)**

హైడ్రా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని వెంటనే మా జిల్లాలో ఏర్పాటు చేయాలంటూ ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లేఖ అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ,దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న సానుకూల స్పందన సీఎం తీసుకుపోయి ప్రాంతంలో అన్యాక్రాంతమైన భూముల రక్షించేందుకు అక్రమార్కుల చెరలో ఉన్న భూములను కాపాడాలనే ప్రభుత్వ నిర్ణయం ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. హైడ్రాపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని. చెరువులు, కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో కూడ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్‌ను లేఖ ద్వారా బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.



## కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు అండ

### ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**నిజాంపేట్ ఆగస్టు 27 (జనం సాక్షి)**

ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి అండగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. నిజాంపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని హామీలను నీరవేరుస్తున్నారు. బాచేపల్లికి చెందిన మహమ్మద్ అన్సారీ బేగం, కర్రె మీనా, కుర్మా శ్రీరామ్, సుమలత బల్కం, చేలుకతాండకు చెందిన చిన్ని బాయ్ లకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, రాధా కిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు



**ఖమ్మం, ఆగస్టు 27, (జనం సాక్షి) :**

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో రెవెన్యూ, హౌజింగ్‌పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు, పరిశ్రమలు, అభివృద్ధికి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాధపాలెం మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేయాలన్నారు. ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్‌పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ జీవో 58, 59 లపై న్యాయబద్ధంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ ఏర్పాటు, రక్షణ చర్యలు చేయాలన్నారు. రోడ్డు ఆక్రమణలు, అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. రోడ్ల విస్తరణ పై దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఎస్పీ భూములకు సంబంధించి చట్టబద్ధంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి, పొడిచెత్త వేరుచేయడం, డిస్పోజ్ చేయడం జరగాలన్నారు. రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు, విస్తరణ, కరంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి, నిర్మాణ పనుల పరిస్థితి ని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది, లెంటల్, స్లాబు వరకు, తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్థితి వారిగా సమగ్ర నివేదిక సమర్పించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి, లబ్దిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్అండ్‌బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, హౌజింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై పోలీసుల మెరుపు దాడి..!

### 8 గురిపై కేసు, రూ:60 వేల నగదు, 7 సెల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం..!

**జహీరాబాద్, ఆగస్టు 27, (జనంసాక్షి) :**

విశ్వసనీయ సమాచారం మేరకు జహీరాబాద్ పట్టణ పోలీసులు బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 8 గురుని అదుపులో తీసుకొని అరెస్టు చేశారు. పట్టణ ఎస్సై ఎం. కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ తనయుడు, బిఆర్ఎస్ నాయకుడు పడకంటి వెంకటేష్ జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. కాలనీలోని వారి సొంత ఇంటి పైకప్పు పై గత కొంతకాలంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసుల సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు చేశారు. పేకాట ఆడుతున్న ఎనిమిది గురిని అదుపులో తీసుకొని అరెస్టు చేయగా.. వారి వద్ద నుండి రూ:60 వేల నగదు, 7 సెల్ ఫోన్లు, 2 కార్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో ఎవరైనా.. ఎక్కడైనా మట్కా, జూదం, ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారమిచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.



# కాకతీయ కళా వైభవం ఉట్టి పడుతోంది





- అద్భుతం కోటగుళ్ల గణపేశ్వరాలయం..
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): కాకతీయ కళా వైభవం ఉట్టి పడుతుందని, – కోటగుళ్ల గణపేశ్వరాలయం అద్భుతమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ల గణపేశ్వరాలయాన్ని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం సందర్శించారు. జిల్లాకు విచ్చేసిన గవర్నర్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ కు వేదపండితులు పూర్ణ కుంభం, మేళా తాళాలతో స్వాగతం పలికారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావులతో కలిసి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గణపేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. గణపేశ్వరాలయం ఆవరణలో తవ్వకాలలో బయటపడ్డ శిల్పాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కాకతీయుల వైభవాన్ని చాటిచెప్పే గొప్ప కట్టడం ఘనపేశ్వరాలయం అని, సుమారు 12వ శతాబ్దంలో కాకతీయులు ఓరుగల్లు ప్రాంతాన్ని పాలించిన సమయంలో ప్రజల సౌకర్యార్థం అద్భుతమైన కట్టడాలను నిర్మించారని అన్నారు. కాకతీయులు ఇతర రాజ్యాలపై దండయాత్ర చేసి సాధించిన విజయానికి గుర్తుగా ఒక్కొక్క గుడిని నిర్మించారని తెలిపారు. కాకతీయుల కళా సంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జి మేయర్‌గా డిప్యూటీ మేయర్ పనికిరాదా?

- బీసీలంటే ఆయనకు చులకన
- మేయర్ వ్యవహార శైలిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాం
- డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి




కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27 (జనం సాక్షి) : కరీంనగర్ మేయర్ సునీల్‌రావు 23వ తేదీన అమెరికాకు వెళ్లారని, కనీసం మాటవరసకైనా తనకు చెప్పలేదని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి తెలిపారు. మేయర్ పీఏ మున్సిపల్ గ్రూప్‌లో పోస్టు చేసిన విషయంతోనే తనకు అమెరికా వెళ్లినట్టు తెలిసిందన్నారు. తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మేయర్ రెండు వారాలకు అమెరికా వెళ్లినట్టు గ్రూపులో పోస్టు చేశారని, కానీ ఆయన 33 రోజులపాటు అమెరికా పర్యటన ఉండనుందని తెలిపారు. మున్సిపల్ యాక్ట్ ప్రకారం 15 రోజులుగానీ, అంతకన్న ఎక్కువ రోజులు మేయర్ అందుబాటులో లేకుంటే డిప్యూటీ మేయర్‌కు చార్జీ ఇవ్వాలని ఉందని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన కమిషనర్‌కు ఇన్‌చార్జి ఇవ్వాలని రెకమండ్ చేశారని తెలిపారు. కలెక్టర్ అమెరికా వెళ్లిన మేయర్‌కు నోటీసు పంపారని, ఆ నోటీసుకు జవాబుగా మేయర్ సునీల్‌రావు తాను సెప్టెంబర్ 6న ఇండియాకు వస్తున్నానని కలెక్టర్‌కు తెలిపినట్టు తెలిసిందన్నారు. ఇన్‌చార్జి అప్పగించాలని సూచించాల్సింది పోయి హుటాహుటిన టికెట్ రద్దు చేసుకుని తిరిగి రావడం ఆయన పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. నాలుగున్నరేండ్లలో ఎన్ని తప్పులు జరిగాయో బయటపడుతాయనే భయంతోనే తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. తాను బీసీ మహిళను కావడం వల్ల తనకు ఇన్‌చార్జి ఇవ్వడం ఇష్టం లేకనే ఆయన తిరిగి టికెట్ క్యాన్సెల్ చేసుకుని వస్తున్నారని తెలిపారు. మేయర్, డిప్యూటీ మేయర్ లం ఇద్దరం ఒకే పార్టీకి చెందిన వారమే అయినా 15 రోజుల కంటే తక్కువ రోజులు విదేశాలకు వెళ్ళినా ఒక్కటే పార్టీ కి చెందిన మాకు బాధ్యత ఇవ్వరాదా ? ఇది నాకు జరిగిన అవమానం కాదా అని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి అన్నారు.

బీఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని, ఓవైపు వర్షాకాలం ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని వినాయక చవితికి ఎలాంటి ఏర్పాట్లు కూడా చేపట్టదని ఇలాంటి పరిస్థితుల్లో డిప్యూటీ మేయర్ కు ఇన్చార్జి ఇవ్వకుండా యూఎస్ ఎలా వెళ్లారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కార్పొరేటర్ లను గ్రూపులుగా విభజించిన ఘనత సునీల్ రావుదని మిగిలిన 11 రోజుల్లో మీరు మాకు ఇన్చార్జి ఇవ్వకున్నా డిప్యూటీ మేయర్ గా సమస్యలపరిష్కారానికి బాధ్యత తీసుకుంటామని మేయర్ సునీల్ రావు అమెరికా పర్యటనపై మా అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాతే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు.

# నర్సింగ్ విద్యార్థినిపై ఆటోడ్రైవర్ లైంగికదాడి

ముంబయి, ఆగస్ట్ 27 (జనంసాక్షి) : కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. లైంగిక దాడులను ఆపేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ మహిళలపై అరాచకాలు ఆగట్లేదు. తాజాగా మహారాష్ట్రలో మరో ఘటన చోటుచేసుకుంది. నర్సింగ్ విద్యార్థినిపై ఓ ఆటోడ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్రలోని రత్నగిరిలో నర్సింగ్ విద్యార్థిని(20) తరగతులకు హాజరైన అనంతరం ఇంటికి వెళ్లడానికి ఆటో ఎక్కింది. ఆమెతో మాటలు కలిపిన డ్రైవర్ తాగడానికి నీళ్లు ఇచ్చాడు. అప్పటికే అందులో అతడు మత్తుమందు కలపడంతో యువతి స్పృహ కోల్పోయింది. అనంతరం ఆమెను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లిన డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో, అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని గమనించిన స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. కొంత సేపటికి స్పృహ రావడంతో తనపై లైంగిక దాడి జరిగినట్లుగా గుర్తించిన బాధితురాలు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. వారు పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడిని త్వరగా అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధితురాలి బంధువులు, స్థానికులు, డాక్టర్లు, నర్సులు అర్ధరాత్రి రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగుతున్నాయి. పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని వైద్యులు, నర్సులు ఆందోళన చేపడుతున్నారు. ఈ తరుణంలో మరో విద్యార్థినిపై లైంగిక దాడి జరగడం ఆందోళన కలిగిస్తోంది.

## వక్ఫ్ స్థలాల సమస్యపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలి

- మహబూబ్‌నగర్ ఎంపీ,జేపీసీ సభ్యురాలు డీకే అరుణను కలిసిన బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ బృందం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27 (జనంసాక్షి) : మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్వే నవంబర్లలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములకు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ మంగళవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణను కలసి బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపేందుకు గాను జేపీసీ దృష్టికి తీసుకెళ్ళాలని బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ కోరారు. పట్ట భూములను లే అవుట్ చేసి అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటి స్థలాలు కూడా అర్ధంతరంగా వక్ఫ్ బోర్డు భుమి అంటూ క్రయవిక్రయాలు నిలిపిన విషయాన్ని అమే దృష్టికి పోవడంతో పాటు, వక్ఫ్ స్థలం కాదనే రుజువులను అందజేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్లు నిలిపివేసిన విషయం ఎంపీ దృష్టికి తీసుకుపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, జేఏసీ నేతలు శ్రీధర్ రెడ్డి, ధనుంజయ్,కులకర్ణి, పవన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంశాన్ని పార్లమెంటరి జాయింట్ కమిటీ దృష్టికి తీసుకెళ్ళి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

# గిరిజనుల కష్టాలను తీర్చేది కమిషన్

- తండాల్లో విద్య వైద్యం నీటి మౌలిక సదుపాయలకు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- కలెక్టర్ డిసిపి ఇతర జిల్లా అధికారులకు ఆదేశాలు
- జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్



భువనగిరి, ఆగస్టు 27 (జనం సాక్షి) : గిరిజన సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జటోత్ హుస్సేన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆయన నిర్వహించిన సమీక్షలో వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజన హక్కులను రక్షిస్తూ, వారి సమస్యలను పరిష్కరించా లని, గిరిజనుల కష్టాలు తీర్చేదే కమిషన్ అని అన్నారు. మారుమూల తండాలలో, గ్రామాలలో గిరిజన సమస్యల పట్ల అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలని సూచించారు. పనిచేయని అధికారులను ప్రశ్నించడం, శిక్షించే అధికారం కమిషన్ కు ఉందని అన్నారు. గిరిజనుల సమస్యలపై ఆన్ లైన్ లో ఫిర్యాదులు అందించవచ్చునని సూచించారు. సింగన్నగూడెం బాలిక హాస్టల్, ఎల్లమ్మ గుడి బాలుర హాస్టళ్లలో డ్రైనేజీ సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే విద్యా అవకాశాలు కోసం జిల్లాలోని గిరిజన హాస్టళ్లలో వసతులు మెరుగు పరచాలని తెలిపారు. 2005 సంవత్సరానికి ముందు నుండి సేద్యం చేస్తున్న గిరిజనులకు భూమి హక్కు కల్పిస్తూ పట్టాలు జారీ చేయాలని సూచించారు. ధరణిలో లోపాలు ఉన్నాయని, భూమి ఉన్న వారికి పట్టాలేదని, పట్టా లేని వారికి భూమి ఉందని, ధరణిలో నిజమైన వారికి న్యాయం జరగాలని, గిరిజనులకు సంబంధించి ధరణి వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. అట్రాసిటీ సంబంధించిన కేసులు చార్జిషీట్ దాఖలు కాగానే వంద శాతం నష్టపరిహారం బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవాలని డీసీపీకి సూచించారు.

## భారత్ బయోటెక్ ఓరల్ కలరా వ్యాక్సిన్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 27 (జనంసాక్షి) : ఓరల్ కలరా వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ మార్కెట్‌లోకి విడుదల చేసింది. 'హిల్ కాల్' పేరుతో ఈ వ్యాక్సిన్‌ను తీసుకొచ్చినట్లు వెల్లడించింది. 2023 మార్చి నుంచి ప్రపంచవ్యాప్తంగా 8,24,479 మందికి కలరా సోకగా.. 5,900 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 31 దేశాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో వ్యాక్సిన్ కొరతను దృష్టిలో ఉంచుకొని ఓరల్ వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది.

## బిజెపిలోకి చంపై సోరెన్ రాక

- కమలం గూటికి లాగేయత్నంలో హిమంత్ బిశ్వశర్మ

న్యూఢిల్లీ, ఆగస్ట్27 (జనంసాక్షి) : జార్ఖండ్ మాజీ సీఎం, జేఎంఎం నేత చంపాయి సోరెన్ బీజేపీలో చేరనున్నారు. శుక్రవారం ఆయన ఆ పార్టీలో చేరనున్నట్లు సంకేతాలు అందాయి. దీనిపై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ తన ఎక్స్ అకౌంట్‌లో కామెంట్ చేశారు. దేశంలోని ఓ విశిష్టమైన ఆదివాసీ నేత చంపాయి సోరెన్ అని ఆయన కొనియాడారు. జైలు నుంచి హేమంగ్ సోరెన్ రిలీజైన తర్వాత.. 67 ఏళ్ల చంపాయి సోరెన్ తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అయితే త్వరలోనే కొత్త రాజకీయ జర్నీ ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. తన వద్ద మరింత సమయం ఉంటే, రాష్ట్రాన్ని మరింత డెవలప్ చేసేవాడినని చంపాయి పేర్కొన్నారు. 1990లో జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోమం చేపట్టిన ఆయన్ను.. జార్ఖండ్ టైగర్‌గా పిలుస్తారు. ఈ ఏడాది చివరలో జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఆ రాష్ట్రానికి బీజేపీ ఇంచార్జ్‌గా ఉన్న హిమంత బిశ్వ శర్మ .. చంపాయి సోరెన్‌ను కమలం పార్టీలోకి లాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర మంత్రి అమిత్ షాను చంపాయి కలిశారు. శుక్రవారం రాంచీలో జరిగే కార్యక్రమంలో చంపాయి సోరెన్ బీజేపీలో చేరనున్నారు.

# పరిహారానికి ఏండ్లుగా మిడ్ మానేరు నిర్వాసితుల పడిగాపులు

- పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలు
- విప్,కలెక్టర్ సమీక్షలోనైనా పరిష్కారమయ్యేనా?



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27 (జనంసాక్షి) : మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివి. ఇతర జిల్లాలోని రైతుల ప్రయోజనాల కోసం పుట్టి పెరిగిన ఊరును, భూములను సర్వం కోల్పోయారు. కానీ వారికి రావలసిన పరిహారం మాత్రం దశాబ్దకాలం దాటిన వారికి అందడం లేదు. వారికి రావాల్సిన న్యాయమైన పరిహారం కోసం ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు,అధికారులకు దరఖాస్తు చేసుకున్న వాటికి మోక్షం కలగలేదు. పలుమార్లు వారు కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేదంటూ నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు. ఈ క్రమంలో త్వరలోనే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమారు ఝ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రెండు,మూడు రోజులలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలోనైనా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మిడ్ మానేరు నిర్వాసితులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

### ప్రాజెక్టు నిర్మాణం...

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలం మానవాడ వద్ద మిడ్ మానేరు ప్రాజెక్టును 27.5 టీఎంసీల సామర్థ్యంతో 2006 లో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో వేములవాడ మండలంలోని సంకేపల్లి,రుద్రవరం అనుపురం, కొదుముంజ, తంగళ్ళపల్లి మండలంలోని చీర్లవంచ చింతల్టాన,బోయినపల్లి మండలంలోని నీలోజిపల్లి వరదవెల్లి, శభాష్ పల్లి కొదురుపాక గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల్లో 10683 కుటుంబాలు ముంపునకు గురైనట్లు ఆనాడు అధికారులు గుర్తించారు. 2008 లో ఆనాటి ప్రభుత్వం ద్వారా గెజిట్ పబ్లికేషన్ చేసిన అధికారులు ఒక్కో నిర్వాసిత కుటుంబానికి 242 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, నిర్వాసితుల వృత్తి ఆధారంగా పరిహారాన్ని చెల్లింపులు చేపట్టారు. నిర్వాసితుల కోసం ఆర్ అండ్ ఆర్ కాలనీలను ఏర్పాటుచేసి వారికి అన్నిరకాల మౌలిక వసతులను కల్పించారు.

### తప్పుల తడకగా గెజిట్ జాబితా


మిడ్ మానేరు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ద్వారా పరిహారం అందించడంలో భాగంగా అధికారులు రూపొందించిన గెజిట్ జాబితా తప్పులు తడకగా మారింది. నిర్వాసితుల వృత్తి తప్పుగా నమోదు చేశారు. గ్రామంలో నివాసం ఉంటున్న అనేకమంది నిర్వాసితుల పేర్లు తప్పిపోయాయి. వీటిని సరి చేయాలంటూ దశాబ్ద కాలంగా నిర్వాసి దరఖాస్తు చేసుకున్నప్పటికీ అనేకమందికి నేటికీ ఇంకా పరిహారం అందలేదు. యువతి, యువకులకు రూ 2 లక్షల పరిహారం చెల్లింపులు చేపట్టారు. ఇందులోనూ నేటికీ సుమారు 400 మంది యువతులకు పరిహారం అందాల్సి ఉంది. పలు గ్రామాల్లో నిర్వాసితులకు ఇండ్ల పరిహారంతో పాటు మరికొంత మందికి ఇంటి అడుగు స్థలం పరిహారం రావాల్సి ఉంది.

### గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరణ..

నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా గ్రామాల్లో అధికారులు పలుమార్లు గ్రామసభలు నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డిఓ నిర్వాసితుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. దరఖాస్తులను స్వీకరించి సుమారు రెండేళ్లు కావస్తున్న వాటికి నేటి వరకు పరిష్కారం లభించలేదు. గతంలోను నిర్వాసితులు తమకు రావాల్సిన పరిహారం ఇతర సమస్యలు పరిష్కరించాలని గ్రామసభలలో, తాసిల్దార్ కార్యాలయాలు, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో దరఖాస్తులు చేశారు. అయినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదు అంటూ ఆవేదన చెందుతున్నారు.

### రూ.5.04 లక్షలపై ఆశలు...

మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో భాగంగా త్వరలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. నిర్వాసితుల పెండింగ్ సమస్యలు, పరిహారం చెల్లింపులు దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షల ద్వారా చర్చించనున్నట్లు సమాచారం. ఈ సమీక్ష సమావేశంలో నైనా సమస్యల పరిష్కారంతో పాటు వారికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రూ.5.04 లక్షల పరిహారం చెల్లింపులపై స్పష్టత వస్తుందేమోనని నిర్వాస్తులు ఎదురుచూస్తున్నారు.



## బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 27 (జనంసాక్షి) : బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బెయిల్ ఊహించిందేని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పై విమర్శలు చేసి తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియాలో వీడియోను మహేష్ కూమార్ గౌడ్ పోస్టు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు. మొన్నటి వరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని రెండు పార్టీలు చూశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బిఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇచ్చిందని, బిజెపికి బిఆర్ఎస్ దాసోహంగా మారిందని మహేశ్ కుమార్ ఆరోపణలు చేశారు. హరీష్, కెటిఆర్ లు ఢిల్లీలో బిజెపి నేతల చుట్టూ ఆపద మొక్కులు మొక్కారని ఎద్దేవా చేశారు. బిజెపి నేతల ఇళ్ల చుట్టూ తిరిగి వాళ్ల కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని విమర్శలు గుప్పించారు. ఇదే విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని, బిజెపి, బిఆర్ఎస్ లు కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని మహేశ్ కుమార్ ధ్వజమెత్తారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీన పక్రియ మొదలు అవుతుందని, ఇంకా విలీనం ఒక్కటే మిగిలిందని చురకలంటించారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370